# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 101 | గురువారం 10-04 -2025 | పేజీలు : 12 | వెల-6




## బ్రిటీష్ వారి కంటే
# బీజేపీ నేతలు ప్రమాదకారులు

**వారిని తరిమికొట్టినట్లుగా దేశంలో బీజేపీని ఓడిద్దాం**
**తెలంగాణలో ఆ పార్టీని అడుగు పెట్టనివ్వం**
**గాడ్సే ఆలోచనల వ్యాప్తికి ప్రయత్నిస్తున్న మోదీ**
**ఆయనపై వ్యతిరేకంగా రాహుల్ ఆధ్వర్యంలో పోరాడదాం**
**పటేల్‌తో తెలంగాణకు స్వాతంత్ర్యం..**
**సోనియాతో రాష్ట్రం**
**తెలంగాణలో కులగణన చేసి చూపించాం**
**25 లక్షల మందికి 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం**
**ఏఐసీసీ విస్తృత సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్**



బీజేపీ నేతలు.. బ్రిటిష్ వారికంటే ప్రమాదకారులని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆనాడు అందరూ ఒక్కటై బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమికొట్టినట్లుగానే.. ఇప్పుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో అందరం ఒక్కటై దేశవ్యాప్తంగా బీజేపీని ఓడగొడదామని పిలుపునిచ్చారు. మోదీ పరివారంపై పోరాటానికి అందరమూ సిద్ధంగా ఉందామన్నారు. బీజేపీని ఓడించే బాధ్యతను దేశ వ్యాప్తంగా ఉన్న గాంధేయవాదులు, కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. తాము తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అడుగు పెట్టనివ్వబోమని ప్రకటించారు. బుధవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ విస్తృత సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మించిన ఈ గుజరాత్ గడ్డపై నుంచి చెబుతున్నా. తెలంగాణ గడ్డపై బీజేపీని అడుగు పెట్టనివ్వం. వారిని అడ్డుకుంటాం. అందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకెళ్లాలి. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా.. తెలంగాణకు రాలేదు. జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ మాకు నిజాం పాలన నుంచి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించారన్నారు. గుజరాత్ ప్రజలకు పటేల్‌తో వారసత్వ బంధం ఉండొచ్చు. కానీ, తెలంగాణ ప్రజలకు ఆయనతో హృదయ బంధం ఉంది.



# రాష్ట్రానికి కేంద్రం వరాలు

ఆంధ్రప్రదేశ్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. పలు పెండింగ్ అంశాలతోపాటు.. విభజన చట్టంలోని అపరిష్కృత సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించాలని నిర?యించింది. దీనిలో భాగంగా ఏపీ రాజధాని అమరావతి-తెలంగాణ రాజధాని హైదరాబాద్ మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి కేంద్ర హోం శాఖ పచ్చ జెండా ఊపింది. అలాగే, తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ డబ్లింగ్ పనులకు రూ.1,332 కోట్లను వెచ్చించనున్నట్టు తెలిపింది. మొత్తం 104 కిలో మీటర్ల మేర డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. ఇక, 'అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే'ను వేగంగా పూర్తి చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. ఈ హైవే నిర్మాణానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను రూపొందించేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని కేంద్ర రహదారులు, ఉపరితల రవాణా శాఖకు కేంద్ర హోం శాఖ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు, హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులకు అనుమతులు జారీ చేసి పనులు ప్రారంభించాలని నిర?యించింది. అలాగే, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించింది.

-మిగతా 2లో

**అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు పచ్చజెండా**
**తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం**
**వెనుకబడిన జిల్లాలకు త్వరలో 350 కోట్లు**
**మరో పెట్రోలియం రిఫైనరీకి సన్నాహాలు**
**విభజన చట్టంలోని అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఏజ్ సూచన పాటింపు**
**కీలక ప్రాజెక్టుల సత్వర పూర్తికి నిర్ణయం**

## పంచాయతీరాజ్ ప్రక్షాళనలో
# తొలి అడుగు

పంచాయతీరాజ్‌శాఖ ప్రక్షాళన కోసం ఆ శాఖ చేసిన మొదటి ప్రతిపాదనపై రాజముద్ర పడింది. పంచాయతీరాజ్ చట్టంలో పలు సవరణలు చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రక్షాళన కార్యక్రమాల్లో మొదటగా ఉద్యోగుల కేడర్ విషయంలో తారతమ్యాలు లేకుండా చేయాలని నిర?యించారు. అతిముఖ్యమైన సర్వీసు విషయాలపై ముందు దృష్టిసారించారు. మండల పరిషత్ డెవల్‌పమెంట్ ఆఫీసర్(ఎంపీడీఓ), డివిజనల్ పంచాయతీ అధికారులు(డీఎల్‌పీఓ)లను ఒకే కేడర్‌గా నిర్ధారించారు. పదోన్నతితో వారు డివిజనల్ అభివృద్ధి అధికారులు (డీఎల్‌డీఓ)లు అవుతారు. అసిస్టెంట్ డైరెక్టర్ కేడర్‌లో ఉన్న జిల్లా పంచాయతీ అధికారులు(డీపీఓ)లకు

**ఉద్యోగుల సర్వీసు విషయాల్లో పలు మార్పులు**
**ఒకే కేడర్‌గా ఎంపీడీఓ, డీఎల్‌పీఓలు**
**ఎంపీడీఓల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు చెక్**
**కేడర్‌లు నిర్ధారిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల**

2లో



## రాజధానిలో
# సొంత ఇంటికి శ్రీకారం

### శంకుస్థాపన చేసిన చంద్రబాబు దంపతులు

ఏపీ రాజధాని అమరావతిలో సొంత ఇంటి నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. బుధవారం ఉదయం 8.51 గంటలకు సతీమణి భువనేశ్వరి, తనయుడు నారా లోకేశ్ దంపతులు, మనవడు దేవాన్ష్‌తో కలిసి చంద్రబాబు భూమి పూజ నిర్వహించి, ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెలగపూడి సచివాలయం వెనుక ఈ9 రహదారి చెంతనే సుమారు 5 ఎకరాల స్థలంలో సీఎం సొంత ఇంటిని నిర్మించుకుంటున్నారు. వేదపండితుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని కొద్దిమంది కుటుంబసభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. భూమిపూజ సందరర్భంగా చంద్రబాబుకు భూమిని విక్రయించిన వెలగపూడి మాజీ సర్పంచ్ కంచర్ల శాంతకుమారి, ఆమె కుమార్తె గీత కలిసి లోకేశ్ దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాజధాని రైతులు పాల్గొని చంద్రబాబు, లోకేశ్ దంపతులకు ఘనస్వాగతం పలికారు. మంగళవారం రాత్రే భూమి పూజ జరిగే ప్రదేశాన్ని రాజధాని మహిళా రైతులు రంగవల్లులతో తీర్చిదిద్దారు.

# రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్ రెడ్డి తన ఎన్నికల హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు.

**ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శ**
**చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం మోదీని గాడ్సేతో పోల్చారని వ్యాఖ్య**
**తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం**



## మద్యం స్కాంలో
# సిట్ విచారణకు కసిరెడ్డి డుమ్మా

**సహకరించాలని హైకోర్టు ఆదేశించినా గైర్హాజరు**
**మొత్తం కక్కేస్తారని వైసీపీ పెద్దలే దాచారని అనుమానం**
**మూడో నోటీసుకూ స్పందించని జగన్ బంధువు**

2లో

వైసీపీ హయాంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం సూత్రధారి కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

## పౌరసరఫరాల శాఖ దుకాణంలో
# మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీ

**బియ్యం నాణ్యతను పరిశీలించిన మంత్రి నాదెండ్ల**
**బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై ఆగ్రహం**
**ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న దుకాణం సీజ్**

2లో



# రాష్ట్రానికి కేంద్రం వరాలు

మొత్తంగా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అంశాలను వేగంగా పరిష్కరించాలని కేంద్రం భావిస్తోంది.

**ఏపీకి ప్రత్యేకం!** ఏపీలో ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ పెట్రోలియం రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. అయితే, రాష్ట్రంలో మరో పెట్రోలియం రిఫైనరీ ఏర్పాటు చేయాలని ఏపీ చేసిన ప్రతిపాదనను పరిశీలించాలని పెట్రోలియం మంత్రిత్వ శాఖకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. విశాఖపట్టణం-విజయవాడ-హైదరాబాద్-కర్నూలు రైలు కారిడార్ ఏర్పాటు అంశాన్ని త్వరగా పరిశీలించాలని రైల్వే శాఖను హోంశాఖ కోరింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా సాగించాలని, రెండేళ్లలో అక్కడ నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అదేవిధంగా.. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్(ఎసఎఫసీ) విభజన, విభజన చట్టంలోని షెడ్యూలు 9లో పేర్కొన్న కార్పొరేషన్లు, కంపెనీలు, షెడ్యూలు 10లోని సంస్థల విభజన, విదేశీ రుణ సాయంతో చేపట్టే ప్రాజెక్టులపైనా కేంద్ర హోం శాఖ ద ృష్టి పెట్టింది. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అప్పుల పంపిణీపై కూడా కేంద్ర హోంశాఖ చర్చించింది. అయితే, వీటిపై అటార్నీ జనరల్(ఏజీ) అభిప్రాయం తీసుకుని ముందుకు వెళ్లాలని నిర?యించింది. ఇక, ఏపీలో వెనుకబడిన జిల్లాలకు మరో రూ.350 కోట్లను గ్రాంట్ రూపంలో త్వరలో విడుదల చేసేందుకు సిద్ధమైనట్టు తెలిసింది.

తెలంగాణకు..హైదరాబాద్-మన్నెగూడ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన అపరిష్క ృత అంశాలు పరిష్కారం అయ్యాయని అధికారులు గత సమావేశంలో వివరించారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఈ ఏడాది డిసెంబర్ నుంచే ప్రారంభించాలని నిర?యించారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల విస్తరణకు కూడా పెద్ద ఎత్తున చర్యలు ప్రారంభించామని ఆ శాఖ అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు సంబంధించిన నిధులపై నీతి ఆయోగ్‌తో చర్చించాలని హోంశాఖ అధికారులకు సూచించింది. ఖమ్మంలో స్టీల్ ప్లాంట్ సాధ్యం కాదని తేలినందున ప్రైవేట్ సంస్థలతో కలిసి స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేసే విషయం పరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ పూర్తయిందని, సమగ్ర ప్రాజెక్టు నివేదిక తుదిదశలో ఉందని తెలిపింది. మరో 4 నెలల్లో డీపీఆర్ పూర్తవుతుందని, ఇప్పటికే టెండర్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపింది.

**రాష్ట్రంలో వ్యవసాయ పరిశోధన సంస్థ!** ఏపీలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం కేంద్రం ఇప్పటికే రూ.135 కోట్లు విడుదల చేసింది. అదేవిధంగా పూసాలో ఉన్న వ్యవసాయ పరిశోధనా సంస్థ దక్షిణాది క్యాంప్‌సను రాష్ట్రంలో నెలకొల్పాలని ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను పరిశీలించాలని తాజాగా నిర?యించింది. అలాగే, రెండేళ్లలో విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, అప్పటి వరకు తాత్కాలిక కార్యకలాపాలను నిర్వహించాలని రైల్వే బోర్డుకు హోం శాఖ సూచించింది.

**ఉమ్మడి సమస్యలపై..** రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఉమ్మడి సమస్యల పరిష్కారం, ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర హోం శాఖ ద ృష్టి పెట్టింది. దీనిలో భాగంగా వివిధ మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ప్రాజక్టుల పురోగతిపై సమీక్షించింది. ప్రతి రెండు నెలలకోసారి సమావేశమై విభజనకు సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరించాలని నిర?యించింది. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన నిధుల పంపిణీ విషయంలో పరిష్కారం కనుగొనేందుకు 'కాగ్'కు లేఖ రాయాలని నిర?యించారు. ఉమ్మడి సంస్థల నిర్వహణపై తెలంగాణ చేసిన ఖర్చు తిరిగి చెల్లించే విషయం కూడా కాగ్‌కు నివేదించనున్నారు. కాగా, తదుపరి సమావేశంలో పోలవరం ప్రాజెక్టు, విద్యాసంస్థల ఏర్పాటు, ఏపీలో గ్రేహౌండ్స్ సెంటర్ ఏర్పాటుపై చర్చించాలని నిర?యించారు

# పంచాయతీరాజ్ ప్రక్షాళనలో తొలి అడుగు

డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(డిప్యూటీ డైరెక్టర్ హోదా) కల్పించారు. ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్(ఈటీసీ) ప్రిన్సిపాళ్లకు డిప్యూటీ కమిషనర్ (అడిషనల్ డైరెక్టర్) హోదా కల్పించారు. డీడీఓలు, డిప్యూటీ సీఈఓలు, డీపీఓలను ఒకే కేడర్ కిందకు చేర్చారు. వారు పదోన్నతి పొంది జెడ్పీ సీఈఓలు అవుతారు. డీడీఓ/డీపీఓ/డిప్యూటీ సీఈఓలు మూడోవంతు మందిని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో తీసుకోనున్నారు. 50 శాతం జెడ్పీ సీఈఓ పోస్టులను ఐఏఎస్ అధికారులతో భర్తీ చేయాలని నిర?యించారు. ఆయా పోస్టులకు సంబంధించి ఐఏఎస్ అధికారులు లేకపోతే ఆ ఖాళీలను పంచాయతీరాజ్‌శాఖలో ఫీడర్ కేటగిరినుంచి భర్తీ చేయాలని నిర?యించారు. లేకపోతే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై నియమించుకునే వెసులుబాటు కల్పించారు. అంతర్గత కేడర్ బదిలీ సమయంలో కచ్చితంగా శిక్షణ అందివ్వాలని నిర?యించారు. డీఎల్‌డీఓలను ఇకపై గ్రూప్-1లో మూడోవంతు పోస్టులకు డైరెక్ట్ నియామకం ద్వారా చేపడతారు. అలాగే డీపీఓ పోస్టులకు ఇకపై నేరుగా నియామకం చేపట్టరు. ప్రస్తుతమున్న డీఎల్‌పీఓలు, డీపీఓలకు జాబితా పూర్తయ్యే వరకు ఒక నిర్దిష' నిష్పత్తిలో పదోన్నతి కల్పిస్తారు.

**శిక్షణ పొందిన వారికే పదోన్నతులు** తాజా సంస్కరణల్లో భాగంగా ఎంపీడీఓలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా కాకుండా పదోన్నతులతో భర్తీ చేయనున్నారు. ఈఓ పీఆర్ అండ్ ఆర్డీ, సూపరింటెండెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు వేల మంది ఉన్నందున వారికి పదోన్నతుల అవకాశాలు దక్కేందుకు ఈ నిర?యం తీసుకున్నారు. ఈఓ పీఆర్ అండ్ ఆర్డీ కేడర్‌ను డిప్యూటీ ఎంపీడీఓలుగా పరిగణిస్తారు. ఎంపీడీఓ, డీడీఓ, డీపీఓ, సీఈఓ తదితర పోస్టులకు కచ్చితంగా శిక్షణ అందించి నియమిస్తారు. శిక్షణ పొందిన వారికే పదోన్నతులు లభిస్తాయి. నేరుగా నియామకం పొందిన అధికారులు పదోన్నతి పొందిన తర్వాత కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి చేశారు. పదోన్నతి పొందిన ప్రతి అధికారి నెల రోజులు శిక్షణ తీసుకోవాలి. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన డీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు ఏడాది పాటు పంచాయతీరాజ్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణపొందాల్సి ఉంటుంది. ఇంటర్ కేడర్ బదిలీల్లో భాగంగా ఒక ఏడాది పాటు ఆన్‌జాబ్ ట్రైనింగ్ తప్పనిసరి చేశారు.

# రాజధానిలో సొంత ఇంటికి శ్రీకారం

శంఖుచక్రాలు తిరునామాలతో వేసిన ముగ్గు చంద్రబాబు దంపతులను విశేషంగా ఆకట్టుకుంది. శంకుస్థాపన అనంతరం రాజధాని రైతులను చంద్రబాబు, లోకేశ్ ఆప్యాయంగా పలకరించి క ృతజ్ఞతలు తెలిపారు. కాగా, చంద్రబాబు రాజధానిలో ఇల్లు కట్టుకుని తమలో ఒకడు కాబోతుండడం తమకెంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రాజధాని రైతులు, మహిళలు హర్షం వ్యక్తంచేశారు.

# బ్రిటిష్ వారి కంటే బీజేపీ నేతలు ప్రమాదకారులు

తెలంగాణ ప్రజలకు పటేల్ స్వాతంత్ర్యం ప్రసాదిస్తే.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్నే ఇచ్చారు" అని రేవంత్ అన్నారు. సోనియాగాంధీని 'తెలంగాణ మాత' అని సంబోధించారు.

**గాడ్సే ఆలోచనల వ్యాప్తికి మోదీ ప్రయత్నం...** దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ 30 ఏళ్లపాటు అనేక పోరాటాలు నిర్వహించినా.. వారు ఏనాడూ ఆయనపై లాఠీ ప్రయోగం చేయలేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆరు నెలలు తిరగకుండానే గాడ్సే, అతని వారసులు గాంధీజీపై తూటాను ప్రయోగించి హత్య చేశారన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో విభజన రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు. రాహుల్‌గాంధీ నేత ృత్వంలో గాంధీ ఆలోచనా విధానానికి అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంటే.. మోదీ మాత్రం గాడ్సే ఆలోచనా విధానాన్ని దేశంలో వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలు, మణిపూర్ అల్లర్లు మోదీ గ్యారెంటీలు అని, నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు 15 నెలలపాటు ఆందోళనలు చేసినా.. మోదీ కనికరించలేదని విమర్శించారు. మణిపూర్‌లో మంటలు రాజేసి.. దేశ మూలవాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చి 11 ఏళ్లు గడిచిందని, ఆ లెక్కన ఈ పాటికే 20 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించి ఉండాలని అన్నారు. కానీ, మోదీ, అమిత్‌షాలకు ఉద్యోగాలు వచ్చాయే తప్ప.. యువతకు 2 కోట్ల ఉద్యోగాలు మాత్రం రాలేదన్నారు.

**తెలంగాణలో రాహుల్ హామీలను నెరవేర్చాం..** కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ.. జాతీయ జనగణన, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళా సంక్షేమంపై వాగ్దానాలు చేశారని రేవంత్ అన్నారు. తెలంగాణలో పాదయాత్ర సందర్భగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల మేరకు రుణాలను మాఫీ చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ వాగ్దానం మేరకు రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణాలను మాఫీ చేశామని తెలిపారు. కులగణన కూడా చేసి చూపించామన్నారు. తెలంగాణలో నిర్వహించిన కులగణనను రాహుల్‌గాంధీ పార్లమెంటులో లేవనెత్తుతారన్న భయంతోనే ఆయనకు మోదీ మైక్ ఇవ్వలేదని ఆరోపించారు. కాగా, దేశ వ్యాప్తంగా ఇటీవలి కాలంలో మరణించిన కాంగ్రెస్ నేతలకు ఏఐసీసీ విస్త ృత సమావేశం నివాళులర్పించింది. ఇందులో భాగంగా తెలంగాణ నుంచి పీసీసీ మాజీ అధ్యక్షులు డి.శ్రీనివాస్, నర్సారెడ్డి, ఏఐసీసీ సభ్యులుగా పని చేసిన ఇంద్రసేనారెడ్డి, టి.నాగయ్య మ ృతికి సంతాపం ప్రకటించి.. నివాళులర్పించింది. రెండు రోజులపాటు జరిగిన సీడబ్ల్యూసీ, ఏఐసీసీ విస్త ృత సమావేశంలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీడబ్ల్యూసీ ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఏఐసీసీ సభ్యులు తదితరులు మొత్తం కలిసి 41 మంది పాల్గొన్నారు.

**తమిళిసై తండ్రి మ ృతికి సీఎం రేవంత్ సంతాపం** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై తండ్రి.. తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సాహితీవేత్త కుమారి అనంతన్(హరిక ృష?న్ నాడార్ అనంతక ృష?న్) మరణం పట్ల సీఎం రేవంత్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పుణికి పుచ్చుకున్న దేశ భక్తుడు, అయిన అనంతన్ మరణం బాధాకరమన్నారు. తమిళసై, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీ

ఢిల్లీలోని ఏపీ భవన్ లో ఉన్న పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉంచిన బియ్యం నాణ్యతను పరిశీలించారు. బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ పేరుతో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఆ దుకాణాన్ని సీజ్ చేశారు. ఏపీ భవన్ లో నెల రోజుల్లో ప్రభుత్వ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి అక్కడిక్కడే ప్రకటించారు. ఇకపై ఏపీ భవన్ లోని దుకాణం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోనే నడుస్తుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మంత్రి నాదెండ్లతో పాటు పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

# మద్యం స్కాంలో సిట్ విచారణకు కసిరెడ్డి డుమ్మా

అలియాస్ రాజ్ కసిరెడ్డి.. ప్రత్యేక దర్యాప్తు బ ృందం (సిట్) విచారణకు డుమ్మా కొట్టారు. విజయవాడ పోలీసు కమిషనరేట్ ప్రాంగణంలో ఉన్న సిట్ కార్యాలయంలో బుధవారం విచారణకు రావాలని సిట్ నోటీసివ్వగా.. ఆయన రాలేదు. మాజీ సీఎం జగన్‌కు బంధువు, అత్యంత సన్నిహితుడైన ఈయన.. ఆయన హయాంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. మద్యం తయారీదారుల నుంచి ప్రతి నెలా రూ.60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి.. సుమారు రూ.3 వేల కోట్లను తాడేపల్లి ప్యాలెసకు ఆయన చేర్చినట్లు ఆరోపణలున్నాయి. అంతేగాక లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించి.. వైసీపీ ప్రభుత్వంలో పెద్దరెడ్డిగా పేరున్న నాయకుడితో కలిసి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటు చేసుకుని దందా నిర్వహించినట్లు ఆధారాలు లభించాయి. ఏ మద్యం కంపెనీ నుంచి ఎంత మద్యం కొనుగోలు చేయాలి.. ఏ రోజు ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో కసిరెడ్డే ఖరారుచేసేవారని సమాచారం. లిక్కర్ స్కాంను వెలికితీసేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్.. కీలక సమాచారాన్ని సేకరించింది. మరుసటి రోజు (26న) హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉంటున్న ఆయన తల్లికి నోటీసు అందజేశారు. మార్చి 29న విజయవాడలోని సిట్ కార్యాలయానికి కసిరెడ్డి రావాలని సూచించారు. దీంతో మెయిల్ ద్వారా స్పందించిన ఆయన కారణం చెబితేనే వస్తానని మెలిక పెట్టారు. సాక్ష్యం చెప్పేందుకు రావాలని సిట్ బదులివ్వడంతో తనకు స్కాంతో ఎలాంటి సంబంధం లేదంటూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 4న విచారణ జరిపిన కోర్టు.. సిట్ నోటీసులకు చట్టబద్ధత ఉందని, విచారణకు సహకరించాలని స్పష్టం చేయడంతో గత శనివారం సిట్ అధికారులు మూడో నోటీసు పంపారు. బుధవారం విచారణకు రావాలన్నారు. అయినా ఆయన హాజరుకాలేదు.

# రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలి: ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస రావు



**కేసముద్రం, ఏప్రిల్ 09 పల్లె వెలుగు:** కేసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా స్థానిక ఎంపీడీఓ జె క్రాంతి అధ్యక్షతన జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కే శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. రాజీవ్ యువ వికాస్ స్కీమ్ లో భాగంగా కేసముద్రం మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఆశావహులు ఆన్ లైన్ చేసిన దరఖాస్తులను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ లో అందజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శికి అందించిన దరఖాస్తులనే పరిగణలోకి తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 14 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను అందించాలన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, ఆదాయ ధ్రువీకరణ పత్రము, కుల ధ ృవీకరణ పత్రము, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఒక పాస్ ఫోటో అతికించి పంచాయతీ కార్యదర్శులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె క్రాంతి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే శ్రీనివాసరావు, ఐకెపి ఎపిఎం ఏ రాజీర్, జిల్లా అధికారులు ఏం గణేష్, జి శ్రీనివాస్, కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కే పవన్, టైపిస్ట్ క ృష? కుమార్, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తలతో, వడదెబ్బ మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 9 పల్లె వెలుగు )** ములుగు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలతో, వడదెబ్బ మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద జూమ్‌బి మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పథక ప్రాంతాలను గుర్తించడము మరియు అక్కడ పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం, పంపిణీ చేయడం మీద రోజువారి నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలని, లేనియెడల అలసత్వం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రాంతాలే కాకుండా మిర్చి తోటలలో, వ్యవసాయ పనులలో, ఇసుక క్వారీలలో పనిచేసే కూలీలకు, ఓఆర్ఎస్ పాకెట్లను పంచడంతోపాటు ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని వివరించారు. దానితోపాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షను నిర్వహించి, తక్కువ పని సామర్థ్యం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లను మరియు ఆరోగ్య కార్యకర్తలను హెచ్చరించారు. పనితీరును మెరుగుపరుచుకోవాలని లక్ష్యాలను సాధించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ డాక్టర్. చంద్రకాంత్ డాక్టర్ .రణధీర్, డెమో .సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు, ఎస్ ఓ స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు డిడిఎం ప్రవీణ్ మొదలవారు పాల్గొన్నారు.



# మహాదేవ్ దర్శంచుకున్న యువనేత సాగర్ షేట్కార్



**నాగల్ గిద్ద ఏప్రిల్/9/పల్లె వెలుగు)** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలం ఈరక్ పల్లి గ్రామంలో గాల మహాదేవ్ ఆలయంలో గ్రామానికి చెందిన గౌతమ్ సిద్దు భారశి ఏకాదశి సందర్భంగా మహాలింగ పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం యువనేత సాగర్ షేట్కార్ పాల్గొని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు ఈ కార్యక్రమంలో నాగల్ గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, సంజీవ్ పటేల్, సోపాన్ రావు పటేల్,సతీష్ పటేల్ తదితరులు కలరు

# వినికిడి యంత్రం అందజేత



వెల్దండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అల్లడి రంగయ్యకు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ 25 వేల రూపాయలు వెచ్చించి వినికిడి యంత్రాన్ని బహుకరించారు... గత కొంతకాలంగా వినికిడి సమస్యతో బాధపడుతున్న ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి వినికిడి యంత్రాన్ని కొనుగోలు చేసి అందజేశారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండడం జరుగుతుందని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో %జుఇ% సర్పంచ్ భూపతి రెడ్డి, చిమ్ముల తిరుపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, క ృపానందం, ఎండి అమీద్, మారేపల్లి శ్రీను, దాసరి మహేష్, గంటల రామక ృష?, మనముని రామక ృష?, జంగిలి కొండలు, మట్ట నాగార్జున, గోరేటి భరత్, రమేష్, శివరాజ్, భరత్ గౌడ్ పాల్గొనడం జరిగింది

# మహాదేవుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే...

**నాగల్ గిద్ద మండలం ఏప్రిల్/9/ పల్లె వెలుగు:**నాగల్ గిద్ద మండలం ఇరాక్పల్లిలో మహాదేవుని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఇతర నాయకులు..


నాగల్గిద్ద ఏప్రిల్ 9 ఆంధ్రజ్యోతి.. మండల పరిధిలోని ఇరక్ పల్లి గ్రామంలో గల మహాదేవుని మందిరాన్ని బుధవారం నారాయణఖేడ్ మాజీఎమ్మెల్యే ఏం భూపాల్ రెడ్డి. జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్. యూత్ కాంగ్రెస్ నాయకులు సాగర్ సెట్ కర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పండరి తాజా మాజీ సర్పంచ్ విట్టల్ రావు ఎంపీడీవో మహేశ్వర రావు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోదీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల ద ృష్టిని మరల్చడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీని అడ్డుకోవడం నెహ్రూ-ఇందిరా-రాజీవ్-సోనియా-రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్లు తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

# ఉద్యానవన అధికారులచే పట్టు పరిశ్రమ, మల్బరీ సాగుపై అవగాహన




**కేసముద్రం, ఏప్రిల్ 09 పల్లె వెలుగు:** మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులు మొగ్గు చూపాలని పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అన్నారు. కేసముద్రంలో బుధవారం మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు - అవగాహనలో భాగంగా మల్బరీ సాగుపై రైతులకు అవగాహన సదస్సును జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి మరియన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులను కోరారు. మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్ తదితర మండలాల్లో మల్బరీ సాగు చేస్తున్న రైతులు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మల్బరీ సాగు మొక్కలపై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణంకు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి రూ.4లక్షల వరకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళు, మార్కెటింగ్ వరకు రైతులు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. రైతులు బోర్లు, బావుల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా, పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషధ పంటలు తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి మంచి లాభాలు పొందాలన్నారు. మహబూబాబాద్ జిల్లా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య, అభ్యుదయ రైతులు ఆగే వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మన చుట్టూ ఉన్న కొన్ని ప్రదేశాల గురించి మనకు ఖచ్చితమైన సమాచారం లేదు.



**మంత్రాలయం ఏప్రిల్09 పల్లె వెలుగు (ప్రతినిధి)** కేరళలోని నీర్పుతూర్ మహాదేవాలయంలోని ఈమర్మమైన శివలింగం ఇప్పటికీ పరిశోధకులకు మరియు శాస్త్రవేత్తలకు ఒక రహస్యంగానే ఉంది. ఈనీర్పుతూర్ ఆలయం యొక్క శివలింగం ఇది ఏమానవ ప్రయత్నం ద్వారా స ృష్టించబడలేదు. దానంతట అదే ఉదవించిన ఈ శివలింగం నీటితో చుట్టు ముట్టడించబడి ఉంది. ఏదైనా వస్తువు యొక్క మూలాన్ని, రూపాన్ని శాస్త్రం విశ్లేషణాత్మక ద ృష్టితో చూస్తుంది. కానీ ఈ శివలింగం నేటికీశాస్త్రవేత్తలను ఆశ్చర్యపరుస్తూనే ఉంది. స్థానిక ప్రజల నమ్మకాల ప్రకారం, ఈశివలింగానికి స్పష్టమైన నిర్మాణ కాలం లేదు. దీనికి ఎటువంటి నిర్మాణ ప్రక్రియ లేదు. ఇది విశ్వాసానికి సంబంధించిన రహస్యంగానే మిగిలిపోయింది.

ఈఆలయంలోని నీటి మూలం కూడా ఒక రహస్యం. ఈ శివలింగం ఏడాది పొడవునా నీటితో నిండి ఉంటుంది, వర్షాకాలంలోనే కాదు, వేసవిలో కూడా. ఈనిరంతర నీటి ఉనికి భూగర్ాశాస్త్రవేత్తలను అయోమయంలో పడేసింది. ఈనీరు ఎక్కడి నుండి వస్తుందో శాస్త్రీయ ఆధారాలు లేవు. వ్యాధులను నయంచేసే శక్తి, ఈనీటికి వ్యాధులను నయంచేసే శక్తి ఉందని భక్తులు నమ్ముతారు కాబట్టి దీనిని 'అదుతేం' అని కూడా పిలుస్తారు. ఇది ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని ఖనిజ అంశాలను కలిగి ఉంటుంది. కానీ దానిని 'ఔషధ నీరు' అని పిలిచే స్థాయి సైన్స్ పరిమితులను దాటింది. నీర్పుతూర్ ఆలయ నిర్మాణం ఒక రహస్యం. దీని నిర్మాణం వాస్తుశిల్పం మరియు ఖగోళ శాస్త్ర నియమాలపై ఆధారపడి ఉంటుంది. నేటి ఆధునిక పరికరాలతో కూడా దీనిని పూర్తిగా కొలవలేము. దాని గరగేుడి స్థితి, దాని ఉషో?గ్రత మరియు దానిలో ప్రబలంగా ఉన్న మర్మమైన శక్తిని అర్థం చేసుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. కానీ నిర్దిష్టమైన నిర?యానికి రాలేకపోయారు. స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం, చాలా మంది శాస్త్రవేత్తలు గరగేుడి లోపలికి వెళ్ళినప్పుడు, వారు అసాధారణ శక్తి ఉనికిని అనుభవించారు.

**ఎలా వెళ్ళాలి?:** కేరళలోని ప్రశాంతమైన పుట్టూరు గ్రామంలో ఉన్న నీర్పుత్తూరు మహాదేవ ఆలయం 3,000 సంవత్సరాలకు పైగా పురాతనమైన అదుతేమైన ఆలయం.



నీర్పుత్తూరు మహాదేవ్ ఆలయానికి చేరుకోవడం చాలా సులభం. విమాన ప్రయాణానికి సమీప విమానాశ్రయం కాలికట్ అంతర్జాతీయ విమానాశ్రయం. ఇది ఈఆలయం నుండి 60 కి.మీ దూరంలో ఉంది. మీరు రైలులో ప్రయాణించాలను కుంటే, తిరూర్ రైల్వే స్టేషన్ ఆలయం నుండి 60.7 కి.మీ దూరంలో ఉన్నందున మీరు రైలులో ప్రయాణించవచ్చు. మీరు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తుంటే, పెరింతల్మన్నలోని బస్ డిపో ఆలయం నుండి 25.9 కి.మీ దూరంలో ఉంది.

## దేహం దేవాలయంగా
## హృదయం గర్భగుడిగా ఎప్పుడౌతాయి...?
### దేవుడిచ్చిన దానిని ప్రసాదంగా స్వీకరించినపుడే నిజమైన పూజ.
### దేహం, హృదయం మారినప్పుడే జీవుడు దేవుడౌతాడు.



**మంత్రాలయం ఏప్రిల్09 పల్లె వెలుగు (ప్రతినిధి)** దేహం దేవాలంగా, హ ృదయం గరగేుడిగా ఎప్పుడౌతాయి..? దేవుడిచ్చిన దానినే ప్రసాదంగా స్వీకరించినపుడే అది నిజమైన పూజ అవుతుందని శాస్త్రోక్తం. దేవుడు మనకిచ్చిన బంధాలపట్ల, చేస్తున్న వ ృత్తి పట్ల, ప్రక ృతిపట్ల, ప్రవ ృత్తి పట్ల, మన చుట్టూ ఉన్న ప్రతిదానిపట్ల క ృతజ్ఞతా పూర్వకంగా నిజమైన పూజ అని పండితోత్తములు వక్కాణిస్తున్నారు. అహం, మనస్సు, రాగద్వేషాలు నాశనమైనపుడే అది నిజమైన సాధన అంటున్నారు వేదవేత్తలు. అంతఃకరణ శుద్ధిచేసుకోవటమే సాధన లక్ష్యం. భూమిమీద కొన్ని అనుభవాలు పొందటానికే ఈ శరీరం వచ్చింది. ఆ అనుభవాలను పొందింపజేయటం ద్వారా భగవంతుడు మనల్ని వివేకవంతులను చేస్తాడు. చెకుగడ గడలాగే ఉంటే రసం రాదు. అది యంత్రంలో పెట్టి తిప్పినపుడే రసం వస్తుంది. అదే విధంగా మానవదేహం అనేక కష్టాలకు గురైనపుడే అమ ృతత్వం సిద్ధిస్తుంది. కష్టాలు వచ్చినపుడు కంగారు పడకూడదు. మన ప్రారబ్ధం పోగొట్టడానికి, మనలో ఆత్మవిశ్వాసం పెంచడానికి కొన్ని కష్టాలను భగవంతుడు స ృష్టిస్తాడు. అలా కాకుండా మనకు ఇష్టమైనది చేశాడనుకో అప్పుడు మనలో గర్వం పెరిగి పాడైపోయే ప్రమాదం ఉంది. మనకు ఏది మంచిదో మనకంటే భగవంతునికే బాగా తెలుసు. నీకు ఇష్టం లేని సంఘటనలు కల్పించినా భగవంతుడు ఎందుకిలా చేస్తున్నాడని అనుకోకూడదు. మన లోపల ఉన్న సౌందర్యం పెంచడానికి, మనలను మహెూన్నతులను చేయటానికి, మనకు శిక్షణ ఇవ్వడానికి, మనలో జ్ఞానం పెంచడానికిభగవంతుడిలా చేస్తుంటాడని ఉపనిషత్తులు పేర్కొంటున్నాయని పండితులు వక్కాణించడం గమనార్హం. ఇది అర్థం చేసుకోగలిగితే మనలో ఆవేధన, ఆందోళన అణగిపోతాయని పురాణాలు సైతం విశదీకరిస్తున్నాయి. అంతేగాని భగవంతునిపై నమ్మకాన్ని విడిచిపెట్టకూడదు. చాకలి మాసిన బట్టలను బండపై బాదటం వాటిపై కసికాదు. కేవలం వాటి మురికి వదిలించి శుభ్రం చేయటానికే మరి. ధైర్యం, ధర్మం, దయ, మనోనిగ్రహం, శుచిత్వం, సహనం, సత్యభాషణం, శాంతం ఇత్యాది సద్గుణాలతో నిరాడంబరంగా, కోరికలు లేకుండా, క్రోధం కలిగినా కటువుగా మాట్లాడకుండా, లోభిత్వం లేకుండా విషయ వాంఛలయందు ఆకర్షణ లేకుండా గర్వం, అసూయా భావనలు లేకుండా సర్వ స్థితులయందు సమాన బుద్ధి కల్గియుండి, మనోమాలిన్య మేఘాలను ఎప్పుడైతే తొలగించుకుంటామో అప్పుడే సహజ వైభవ సంపన్నుడగు భగవంతుని సాక్షాత్కారం చూడగలం. అప్పుడే దేహం దేవాలయంగా మారి హ ృదయం గరగేుడిలా రూపాంతరం చెంది జీవుడే దేవుడౌతాడని పురాణాలు పేర్కొంటున్నాయి.

## ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా
## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 52% రిజర్వేషన్లు కల్పించాలి

**బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు బందెల గౌతం కుమార్ గారి ఆదేశాల మేరకు %దీృశా% బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్ గారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున బద్వేల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కాంస్య విగ్రహం నందు ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందరరేగా కడప కలెక్టరేట్ కార్యాలయం వద్ద బీసీ సమరభేరి బీసీలకు 52% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జరుగు నిరసన కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ సందరరేగా బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్, రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ బీసీ రమణ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అందుకు కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోకపోతే భారత రాజ్యాంగంలో బీసీల కోసం ఆర్టికల్ 338 ను పొందుపరిచారు. ఆ తరువాత మండల కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని మన్యశ్రీ కాన్సిరాం మరియు మాయావతి గార్లు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 1984వ సంవత్సరంలో ఆగస్టు నెలలో 14 రోజులు పార్లమెంట్ ముందు వేలాదిమంది %దీృశా% కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది బీసీలకు జాతీయస్థాయిలో 27% విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల సాధనకై మండల నివేదికను అమలు చేయాలని కాన్షిరాం గారు మాయవతి గారు పోరాడారు 1984 సంవత్సరం నుండి దాదాపు 6 సంవత్సరాలు అవిశ్రాంతముగా ఉద్యమించి 1990వ సంవత్సరంలో మండల్ నివేదిక అమలు చెయ్యి లేదా కుర్చీ ఖాళీ చేయని నినాదముతో వి పి సింగ్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టించి 1990 ఆగస్టు 7 వ తేదిన మాన్యశ్రీ కాన్సిరాం గారు రిజర్వేషన్ లపై విజయం సాధించారు ఆ తర్వాత దాదాపుగా 35 సంవత్సరాలు బీసీల కులగననే జరగలేదు బీసీల రిజర్వేషన్ శాతాన్ని పెంచలేదు అందుకే ఒక సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బేహెన్ కుమారి మాయావతి గారు బీసీలకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో బీసీ జనాభా 52%గా తేల్చిన బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన లెక్కల ప్రకారం బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించాలని %దీృశా% ఆంధ్ర ప్రదేశ్ తరపున డిమాండ్ చేస్తున్నాము దేశంలో కులగనన చేపట్టిన మొదటి రాష్ట్రం బీహార్ అయితే తరువాత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెడతానని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులగణన చేపట్టిన లెక్కలను బయట పెట్టలేదు మరియు బీసీలకు జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వలేదు ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు ఈ కులగణన లెక్కలను బయట పెట్టలేదు సామాజిక సమీకరణల వ్యూహంతో గెలుస్తామనుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పరంగా నిర్వహించిన కులగణన లెక్కలను ఎన్నికలలో వాడుకున్నాడు కూటమి ప్రభుత్వం కూడా ఈ కులగణన లెక్కలను తమ రాజకీయ అవసరాలకు ఉపయోగించుకుంటున్నది ఈ క్రమంలో ప్రభుత్వం వద్ద నుండి కులగణన లెక్కలు బయటకు వచ్చాయి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న కులగణన లెక్కల ప్రకారం బీసీలు 51.69% ఓసీలు 23.54% ఎస్సీలు 18.80% ఎస్టీలు 5.86% ఉన్నట్లు బహిర్గతం అయ్యింది బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర బీసీ సంఘాలను కలుపుకొని కులగణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏమి వినపడనట్లు నటిస్తూ స్కిల్ సెన్సెస్ ( నైపుణ్య గణన) చేస్తానని బీసీల సమస్యను పక్కదారి పట్టిస్తున్నది తెలుగుదేశం అంటే బీసీల పార్టీ అని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వద్ద ఉన్న బీసీల జనాభా లెక్కలను వెంటనే వెల్లడించాలి బీసీల రక్షణ కోసం చట్టాన్ని తెస్తానని ఎన్నికల్లో చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు కనీసం కులాల వారి జనాభా ఎంతో తెలియాలి అన్న బీసీల డిమాండ్ ను



పట్టించుకోవడం లేదు అన్నారు పూలే ఆశయ సాధన కమిటీ ముండ్లపాటి పిచ్చయ్య మైనారిటీ సంఘం నాయకులు సత్తార్ బీసీ నాయకులు కత్తి బ్రహ్మయ్య దళిత నాయకులు చిన్నయ్య గార్లు మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద ఉన్న కులాల వారి లెక్కలను కుల రాజకీయాలు చేయడానికి కరదీపిక లాగా ఉపయోగించకుండా ఆయా కులాల సామాజిక ఆర్థిక అభివ ృద్ధికి కావాల్సిన ప్రభుత్వ విధానాల రూపకల్పనకు దోహదపడే విధంగా ఉపయోగిస్తే వెనుకబడిన కులాలకు మేలు జరుగుతుంది బీసీల జనాభా ప్రాతిపదికన 52% రిజర్వేషన్లు ఇవ్వాలి విద్యాసంస్థలలో ప్రభుత్వ ఉద్యోగాలలో ఉపాధి రాజకీయాలలో బీసీల రిజర్వేషన్లు 52 శాతానికి పెంచాలి ఇది ప్రభుత్వానికి ఎలాంటి ఖర్చుతో కూడిన కార్యక్రమము కాదు అయినప్పటికీ గత ప్రభుత్వం గానీ ఇప్పటికూటమి ప్రభుత్వం గానీ బీసీల జనాభాను బట్టి రిజర్వేషన్లు పెంచడానికి ఎందుకు ఇష్టపడడం లేదు ప్రభుత్వ లెక్కల ప్రకారం 4.82 శాతం ఉన్న రెడ్డి కులస్తుల ఆదిపత్యంలో గత వైసిపి ప్రభుత్వ నడిచింది అదేవిధంగా 3.31% ఉన్న కమ్మ కులం ఆదిపత్యంలో ఈనాటి తెలుగుదేశం నాయకత్వంలో ఇప్పటి ప్రభుత్వం నడుస్తుంది జనాభా ప్రాతిపదికన అని రంగాల్లో వాటా పొందే హక్కు బీసీలకు ఉన్నది కనుక వెంటనే 52% బీసీలు రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు బీసీ ప్రజలు పాల్గొన్నారు

## లాల్ బహదూర్ శాస్త్రిగారి పాలనలో పాకిస్తానుతో జరిగిన యుద్ధం అందరికీ విదితమే.

**-ఆవిజయంతో ఆయన జాతికి ప్రేరణ అయ్యారు.**

**-ఆయన చేసిన "జై జవాన్, జై కిసాన్" నినాదం దేశ నలుమూలలా మార్మోగింది.**

ప్రధానిగా కేవలం పంతొమ్మిది నెలలే ఉన్నా హరిత విప్లవం, ఆపరేషన్ ఫ్లడ్ (శ్వేత విప్లవం), మంత్రాలయం ఏప్రిల్ 09(నందిదినపత్రిక ప్రతినిధి) భారతదేశం పాకిస్తాన్‌పై యుద్ధ విజయాలతో ఎంతో సంఘటనాత్మకంగా సాగింది శాస్త్రిగారి పాలన. పాకిస్తాన్‌తో యుద్ధం పర్యవసానంగా ఏర్పాటైన తాస్కెంటు సదస్సులో (ఒకింత సందేహాస్పదంగా ఒకటి రెండుసార్లు గుండెపోటుతో శాస్త్రిగారు స్వర్గస్తులైనారు. శాస్త్రిగారి గురించి మరికొన్ని విషయాలు.సైన్యానికి నిధుల కొరత ఏర్పడగా శాస్త్రిగారు హైదరాబాదు నవాబుచే 5000 కిలోల బంగారం సైన్యానికి చందాగా ఇప్పించారు. ఆయన జైల్లో ఉన్నప్పుడు స్వచ్ఛందంగా తన పెన్షన్ 50 రూపాయలనుండి 10 రూపాయలకు తగ్గించు కున్నారు.తన తనయుడికి వచ్చిన పదోన్నతి అయుక్తమని దానిని రద్దు చేయించారు. ఆయన ఉత్తర్‌ప్రదేశ్ రవాణామంత్రిగా ఉండగా దేశంలో మొట్టమొదటిసారి మహిళా కండక్టర్లను నియమించారు.

## ఆంధ్రప్రదేశ్‌లోని గంభీరమైన తిరుమల కొండలలో ఉన్న తిరుపతి బాలాజీ ఆలయం



**మంత్రాలయం ఏప్రిల్09పల్లె వెలుగు (ప్రతినిధి)** ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన తీర్థయాత్ర ప్రదేశాలలో ఒకటి. విష?వు అవతారమైన వెంకటేశ్వరుడికి అంకితం చేయబడిన ఈ ఆలయం ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులను ఆకర్షిస్తుంది. అయినప్పటికీ, యాత్రికుల సమూహానికి మించి, ఇన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాని అనేక రహస్యాలు ఉన్నాయి. ఈఐకానిక్ ఆలయం యొక్క కొన్ని తక్కువ తెలిసిన అంశాలను అన్వేషిద్దాం. వివరించలేని జుట్టు రహస్యం:-తిరుమల ఆలయం గురించిన అత్యంత ఆసక్తికరమైన కథలలో ఒకటి శ్రీవెంకటేశ్వర స్వామి వారి నిత్యం పెరుగుతున్న జుట్టు గురించిన కథ. నిజమైన మానవ వెంట్రుకలతో తయారు చేయబడిన విగ్రహం వెంట్రుకలు రహస్యంగా పెరుగుతున్నాయి. ఈ ద ృగ్విషయానికి శాస్త్రీయ వివరణ లేదు. నిజానికి, ఇది ఆలయ రహస్యాన్ని మరింత పెంచుతుంది. జుట్టు పొడవును నిర్వహించడానికి 'టాన్సరింగ్' ఆచారం అని పిలువబడే ఒక ప్రత్యేక ఆచారం క్రమానుగతంగా నిర్వహిస్తారు. సేకరించిన వెంట్రుకలను వేలం వేస్తారు. రహస్య గ్రామం నుండి బహుమతులు.ఆలయంలో పూజించే పూలు, వెన్న, పాలు, పవిత్ర పత్రాలు తిరుపతి నుండి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక రహస్య గ్రామం నుండి తీసుకు రాబడతాయి. ఈప్రదేశాలు ప్రజలకు అందుబాటులో ఉండవు మరియు కొంతమంది నివాసితులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది.

**విగ్రహం వెనుక సముద్రపు అలలు గర్జిస్తున్నాయి.** బాలాజీ విగ్రహం వెనుక భాగంలో చెవులు పెట్టుకునే వ్యక్తులు సముద్రపు అలల శబ్దాన్ని వింటారని అంటారు. ఇప్పటివరకు ఎవరూ ఛేదించలేని అతిపెద్ద రహస్యాలలో ఒకటి.

**విగ్రహం వెనుక భాగం:-** విగ్రహం వెనుక భాగం ఎప్పుడూ తడిగా కనిపిస్తుంది. దానిని ఆరబెట్టడానికి అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ఒక మర్మమైన పొగమంచు ఏర్పడుతూనే ఉంది. ఈ వివరించలేని ద ృగ్విషయం చాలా మందిని కలవరపెట్టింది.

# ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయం

### ఏ ఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదు
### రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి
### కేవలం 24 గంటల్లో ఏ సమస్యనైనా పరిష్కరించడం మంత్రి కొలుసు పార్థసారధికే చెల్లింది

**ఏలూరు/చాట్రాయి చీఫ్ బ్యూరో ,ఏప్రిల్,9 పల్లె వెలుగు** ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. చాట్రాయి మండలం కోటపాడు గ్రామానికి చెందిన ఎమ్, వెంకటధర్మ విజయవాడ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం కోరగా కేవలం 24 గంటలో గడవకముందే రూ.70వేల ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఎల్ఓసి ను అందించారు. ఈ సందరరేగా మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు తమ క ృతజ్ఞతలను తెలుపుకున్నారు. నాణ్యమైన మందులు, ,మెరుగైన వైద్యం అందిస్తానని, భరోసా ఇచ్చిన మంత్రి పార్థసారధి మేలును ఎప్పటికీ మరువలేనీదన్నారు. వెంకటధర్మ కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని మాట ఇచ్చిన 24 గంటల్లో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించడం ఆనందంగా ఉందని వెంకటధర్మ కుటుంబ సభ్యులు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిది పేదవాడికి ఒక వరం లాంటిదని దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందరరేగా మంత్రి పార్థసారథి అన్నారు,వెంకటధర్మ గత 20 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసారని, గొప్ప క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అని, తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొని ఎనలేని సేవ చేసారని మంత్రి అన్నారు,ధర్మ తెలుగుదేశం పార్టీలో తన వంతు సేవ చేస్తున్నారని అలాంటి కుటుంబానికి అన్ని విధాలుగా అండ దండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు.వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమం,ఆర్థిక అభివ ృద్ధికి,పలు వ్యక్తిగత పథకాలు అందేలా తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని మంత్రి అన్నారు. ఒక పేద కుటుంబం గోడు ఆలకించి ఇంత త్వరగా ఒక్కరోజులోనే ఆర్థిక సహాయం అందించి,ధర్మ కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు తెలుసుకున్న మంత్రికి మరొకమారు వెంకట ధర్మ కుటుంబ సభ్యులు, వారి బంధు మిత్రులు తమ యొక్క క ృతజ్ఞతలను తెలుపుకున్నారు. మానవతా ద ృక్పథం కలిగిన శాసనసభ్యులు తమ నియోజకవర్గానికి ఉండడం పేదలకు ఎంతో ధైర్యం కలిగిస్తుంది అన్నారు.ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజలు సమస్యల నుండి విముక్తి కోసమే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే సత్యానందరావు
### ప్రజాదర్బార్ వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

**విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 9 పల్లె వెలుగు** సమస్యల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు నుంచి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 62 వినతులు వచ్చాయని ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రతి వారం నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వినతులను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు,ముత్యాల బాబ్జి, కాస సాగర్, పెచ్చేటి చిన్నారావు,సాధనల శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## తనకేమీ గుర్తులేదన్న డాక్టర్ ప్రభావతి వ్యాఖ్యలపై రఘురామకృష్ణరాజు స్పందన

కస్టోడియల్ టార్చర్ కేసులో తనకేమీ గుర్తులేదని వైద్యురాలు ప్రభావతి పోలీసు విచారణలో చెప్పడంపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు స్పందించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైద్యులు ఇచ్చిన నివేదికపై సంతకం చేశానని, గాయాల గురించి తనకు అవగాహన లేదని డాక్టర్ ప్రభావతి చెప్పడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. ఎంబీబీఎస్ చేసిన ఎవరికైనా కనీస అవగాహన ఉంటుందన్న విషయం ఆమె ఎలా మరిచిపోయారో తెలియదన్నారు.

ఆమెకు గతం గుర్తుకు వచ్చే ఏర్పాట్లు జరుగుతాయని తాను భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. కోర్టులు మన చేతుల్లో ఉండవు కాబట్టి, ఏ తీర్పు వచ్చినా శిరసావహించాలని తెలిపారు. డాక్టర్ ప్రభావతి గారికి మళ్లీ జ్ఞాపకశక్తి రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. కొన్ని సినిమాల్లో గతం మర్చిపోయిన వాళ్లకు ఏదైనా దెబ్బ తగిలిన వెంటనే గతం గుర్తుకు వస్తుందని రఘురామ పేర్కొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని




## సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్.

**డోన్,పల్లె వెలుగు ఏప్రిల్** 11బిజెపి మూడోసారి అధికారం లోకి వచ్చిన కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ధరల మీద ధరలు పెంచుతూ పేద ప్రజల నడ్డి విరిగే విధంగా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,పట్టణ,మండల కమిటీ సభ్యులు అక్బర్ బాషా,నక్కీ హరి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు మీద ధరలు పెంచుతూ ప్రజల మీద మోయలేని భారాలు వేస్తున్నారు. వంట చేసుకుని తినే పరిస్థితి లేదు ప్రజలకు ఒక పూట తినే పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ ధరలు పెరగడంతో మళ్ళీ కట్టెలు పోయితెచ్చుకునే వండుకోవాల్సిన పరిస్థితి వస్తుంది . కేంద్ర ప్రభుత్వం ఎక్స్చేంజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండడంతో సామాన్యులపై భారం పడుతూనే ఉంది ప్రస్తుతం గ్యాస్ ధర 858 రూపాయలు ఉంటే ఒకేసారి 50 రూపాయలు పెంచడంతో 908 రూపాయలు చేరింది. పేద ప్రజలకు సామాన్య మధ్యతరగతి ప్రజలకు గ్యాస్ ధర పెను భారం అయినది. 2014 బిజెపి అధికారం రాకముందు ఒక గ్యాస్ సిలిండర్ ధర 450 ఉన్నది బీజేపీ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత 450 ఉన్న గ్యాస్ ధరను బ్యాంక్ అకౌంట్ లో సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పి 850 రూపాయలకు పెంచడం జరిగింది. కొన్ని సంవత్సరాలు సబ్సిడీతో కూడిన డబ్బులు బ్యాంకు ఖాతాలో కేంద్ర ప్రభుత్వం కలపడం జరిగింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ డబ్బులను బ్యాంకు ఖాతాల్లో జమ చేయలేదు . ప్రజలు గ్యాస్ డబ్బులు 850 రూపాయలు కట్టడంతో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అలవాటు చేసింది ఆ తర్వాత సబ్సిడీ డబ్బులు ఎత్తివేయడం జరిగింది ఎన్నికల ముందు గ్యాస్ సిలిండర్ ధర 1158 రూపాయలు చేరింది ఎన్నికల రావడం వల్ల గ్యాస్ ధరలు తగ్గించడం జరిగింది. అంతర్జాతీయ ఎక్స్చేంజ్ సుంకము ధరలు తగ్గించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం రాకముందు 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని వాగ్దానం చేయడం జరిగింది ధరలు తగ్గించ పోగా ప్రజల మీద గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి ప్రజల మీద మోయలేకున్న భారం వేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం రాకముందు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల తగ్గిస్తామని చెప్పి ఈరోజు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నాడు అదే విధంగా జనసేన పవన్ కళ్యాణ్ కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలకు ప్రజల మీద భారం పడితే నేను ప్రశ్నించే అధికారం నాకుంది ప్రజల వైపు అండగా నిలబడి మాట్లాడుతానని వాగ్దానం చేయడం జరిగింది. పవన్



కళ్యాణ్ ఈరోజు గ్యాస్ పెట్రోల్ డీజిల్ పెరుగుతుంటే ప్రజల వైపు మాట్లాడక మోడీ ప్రభుత్వానికి భజన చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల్లో గ్యాస్ దీపం పథకం అని సంవత్సరానికి మూడు సిలిండర్ ఉచితంగానే మాట ఇవ్వడం జరిగింది. 2024 వ సంవత్సరంలో దీపావళి నుండి సబ్సిడీ అమలు చేస్తామని చెప్పినారు నూటికి పదిమందికి సబ్సిడీ రుణాల పడిన తప్ప మిగతా 90 శాతం ప్రజలకు దీపం పథకం మీద సబ్సిడీ రుణాల పడలేదు ఒకవైపు సూపర్ సిక్స్ లో దీపం పథకం అమలు చేసిన అనే వాగ్దానాలు .పేపర్ కు టీవీలకు ప్రచారం చేయడం జరుగుతుంది. కానీ ప్రజలు దగ్గరకు వస్తే బ్యాంక్ అకౌంట్ లో దీపం పథకం కింద సబ్సిడీ రుణాల పడలేదని ప్రజలు త్రీవంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండ ధర వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.అశోక్, శ్రీనివాసులు,హుస్సేన్ బాషా, రమేష్,మస్తాన్ వలి,సుధాకర్, మహేందర్ నాయుడు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ను ఉపసంహరించు కోవాలి- సిఐటియు.




**బేతంచెర్ల ఏప్రిల్ 9( పల్లె వెలుగు )** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణం పాత బస్టాండ్ లో,ఖాళీ సిలిండర్లతో,కట్టెల పొయ్యి వెలిగించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు సిఐటియు మండల అధ్యక్షులు ఎన్. వెంకటరమణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వైబి వెంకటేశ్వర్లు, సిఐటియు పట్టణ నాయకులు ఖాజా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్ లు మాట్లాడుతూ,గృహ అవసరాలకు వినియోగించే ఉజ్వల పథకం లబ్ధిదారులకు ఇచ్చే సిలిండర్లపై రూ.50 పెంచడం అన్యాయం అని అన్నారు. కార్పొరేట్ కంపెనీల రక్షణకు, లాభార్జనకు,ప్రజలపై ధరల భారాన్ని మోపడం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక స్వభావానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజలగొనుగోలు శక్తి పడిపోతుందని, ఈ దశలో నిత్యవసర వస్తువుల పైన,గ్యాస్ సిలిండర్ ధర పెంచడం ప్రజల నెత్తిన బండ వేయడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత గ్యాస్ పథకం పైన భారం పడుతుందని వారన్నారు. ఈ పెంపు పేద, మధ్య తరగతి మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ తో పాటు ఇతర అన్ని రకాల పై ధరలను పెంచి,ప్రజల నెత్తిన భారాలు మోపటమే సీఎం చంద్రబాబునైజమని,తక్షణమే కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని, కేంద్రంపై ఒత్తిడి పెంచి,ధరల పెరుగు ధరలకు అడ్డు కట్ట వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సంజీవుడు, నరసింహ, రాజబాబు, హుస్సేన్ భాష, రాముడు, తిరుమలేష్, ప్రసాద్, హరినాథ్, అంకాలు, శీను, జలంధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# యువత బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండండి.జీవితాలు నాశనం చేసుకోకండి..




## గడివేముల ఎస్సై సిసి నాగార్జున రెడ్డి

**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి బెట్టింగ్ యాప్స్ ల గురించి యువతకు తన సందేశాన్ని తెలియజేస్తూ, రూపాయి.. రూపాయి నువ్ ఏం చేస్తావని అడిగితే.హరిశ్చంద్రుని చేత అబద్ధం ఆడిస్తాను. భార్యభర్తల మధ్య చిచ్చు పెడతాను. తండ్రీ బిడ్డల్ని విడదీస్తాను. అన్నదమ్ముల మధ్య చిచ్చు పెడతాను. ఆఖరికి ప్రాణ స్నేహితులను కూడా విడదీస్తాను అందట..!" ఇది ఓ సినిమాలోని డైలాగ్ అయినా.. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతోంది. కష్టపడి పనిచేయకుండా ఈజీ మనీకి అలవాటుపడిన నేటి యువత.. బెట్టింగ్స్ మాయలో పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్స్ యాప్స్ కు బలై ఎంతోమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం ఈ బెట్టింగ్ వ్యవహారం తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తోంది. వేలాది మంది కాలేజ్ యువకులు పిల్లలు బెట్టింగ్?కు బానిసలై లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. పదుల సంఖ్యలో అమాయకులు ఈ యాప్స్ కు మోసపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

తెలిసీతెలియని వయసులోనే చేతికి సెల్ ఫోన్. అందులో ఫుల్ నెట్ బ్యాలెన్స్. ఇంకేముంది.. పిల్లలు చదువులు పక్కన పెట్టి ఈ మాయాలోకంలోకి ఆకర్షితులు అవుతున్నారు. ఇప్పుడు ఈ బెట్టింగ్ భూతం చేతిలో ఎవరి పిల్లలు ఉన్నారో తమ తల్లిదండ్రులకే తెలియదు. ఇది వింటానికే భయంగా అనిపిస్తోంది. పైకి చదువుకుంటూన్నట్లే కనిపించినా. ఓ పిల్లాడు ఏ బెట్టింగ్, లోన్ యాప్స్ కు మోసపోతున్నాడో తల్లిదండ్రులకు తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి




పరిస్థితుల్లో పిల్లలపై పెద్దలు ఓ కన్నేయకపోతే వారి భవిష్యత్తును మనమే చేజేతులా నాశనం చేసినవాళ్లం అవుతాం. ఇప్పటికైనా తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ ఇచ్చే ముందు తగిన ఆలోచన చేసి వారికి ఎంతవరకు సమయం కేటాయిస్తే బాగుంటుందన్న విషయాన్ని తల్లిదండ్రులు కచ్చితంగా గమనించలని గడివేముల ఎస్సై సిసి నాగార్జున రెడ్డి తెలిపారు.

# చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్







**బద్వేలు ఏప్రిల్ 09 పల్లె వెలుగు :** బద్వేలు పట్టణం లోని సి.ఆర్. నగర్ లో స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు దిగ్గజం చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ ధనికుడు జమీందారు కుటుంబానికి చెందిన ఈయన తన యొక్క వ్యక్తిగత జీవితాన్ని ఫణంగా పెట్టి పేద. బడుగు. బలహీన. వర్గాల ప్రయోజనాల కోసం తన యొక్క సొంత ఆస్తులను సైతం ప్రజలకు పంచిపెట్టి నికార్సైన కమ్యూనిస్టు జీవితం గడపారని ఆయన కొనియాడారు. పెత్తందారి విధానం కు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు అందరినీ ఏకం చేసి ఇల్లు.భూమి. లేని పేదలను ఐక్యపరిచి భూ పోరాటాలు నిర్వహించి ఆద్యుడు అయ్యారని తెలిపారు తెలిపారు తెలిపారు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దలపల్లి బాలు. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. నల్లిపోగు నాగేశం. రామసుబ్బారెడ్డి. చేజర్ల రవి. నరసయ్య. భాష. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు,

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల ప్రతినిధి ఏప్రిల్ 09 (నంది పత్రిక)** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఏప్రిల్ 10 తేదీ స్థానిక బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎం.ఇ. గుర్రప్ప , కోఆర్డినేటర్ బాల వీరభద్రారెడ్డి తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 14 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 600 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. .నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.లి

# భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి



**మద్రిపాడు ఏప్రిల్ 09 పల్లె వెలుగు :** మద్రిపాడు మండలంలోని భీమవరం మరియు డి. సి.పల్లి గ్రామాలలో బుధవారం నాడు రైతులతో సమావేశం నిర్వహించి భూమి ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని మండల వ్యవసాయ అధికారి ఎస్ . రామ మోహన్ తెలియజేశారు. దీనికోసం రైతులు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి మీ యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకము, ఆధారు కు అనుసంధానమైనటువంటి అయినటువంటి ఫోన్ నెంబరు తీసుకొని వెళ్లి విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని కోరారు.వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఈ విశిష్ట సంఖ్య చాలా ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు బి. ప్రవీణ్ సాయి, కే . సుష్మ రైతులు పాల్గొన్నారు.

# ఆయన ముంబైకి చెందిన డాక్టర్ ఉదయ్ మోడీ.

**మంత్రాలయం ఏప్రిల్09 పల్లె వెలుగు (ప్రతినిధి)** 11సంవత్సరాల క్రితం, ఒక వృద్ధుడు చికిత్స కోసం అతని వద్దకు వచ్చాడు. అతన్ని చూసిన తర్వాత అతను పేదవాడని గ్రహించాడు. ఆవృద్ధుడు ఏడవడం ప్రారంభించి, తనకు ముగ్గురు కుమారులు ఉన్నారని, కానీ వారు తన కోసం డబ్బు ఖర్చు చేయరని, తిండి కూడా పెట్టారని చెప్పాడు. అతని భార్యకు పక్షవాతం వచ్చింది, ఆమె లేచి నడవలేదు. అతని వయస్సు 84 సంవత్సరాలు అయినప్పటికీ ఆ వృద్ధుడు ఆమెను చూసుకోవాల్సి వచ్చింది. కాబట్టి ఉదయ్ మోడీ వారికి ఏదైనాచేయాలని భావించి, మరుసటి రోజు నుండి తన ఇంటి నుండి టిఫిన్ పంపుతానని వృద్ధుడికి చెప్పాడు. ఎవరైనా సీనియర్ సిటిజన్ సమస్యలో ఉంటే లేదా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటే, తెలియజేయమని కూడా అతను వృద్ధుడికి చెప్పాడు. ఆసమయంలో అతను మహా ఐతే మూడు నుంచి ఐదు మంది మాత్రమే ఉంటారని మరియు అతను తన ఇంటి నుండి వారికి ఆహారం పంపగలడని అనుకున్నాడు. కానీ , అతనికి పేర్లు రావడం ప్రారంభించిన అప్పుడు అది చాలా కొద్ది నెలల్లోనే 100 దాటింది. కాబట్టి అతను పెద్ద పని చేయాలని భావించి "శ్రావణ టిఫిన్ సర్వీస్"ను ప్రారంభించాడు. వృద్ధుల పరిస్థితి ఎంతగా అంటే వారు స్వయంగా వంట చేసుకోలేరు, ఏదైనా కొనుక్కోవడానికి మరియు తినడానికి డబ్బు లేదు, కాబట్టి వారి ఏకైక ఆశ టిఫిన్. వారు నివసించే ప్రదేశం శుభ్రంగా ఉండదు కాబట్టి ఎల్లప్పుడూ ఇనొక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి అతను 'వృద్ధాశ్రమం' అనే పదాన్ని వారికి ఉపయోగించ కూడదు అనుకుంటున్నందున అతను సన్స్ హౌమ్‌ను కూడా ప్రారంభించాలని ఆయన అనుకుంటున్నాడు. అయితే, దీనికి చాలా డబ్బు కూడా అవసరం.ఈసన్స్ హౌమ్‌లో, వారికి అవసరమైన అన్ని వైద్య చికిత్సలు అందించ బడతాయి. మరియు వారి జీవితంలోని చివరి కొన్ని సంవత్సరాలు, వారు సంతోషంగా గడపవచ్చు. ఈవ్యక్తి, డాక్టర్ ఉదయ్ మోడీ లాంటి వారు చేస్తున్న సేవ అమూల్యమైనది అని చెప్పవచ్చు. నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లిదండ్రులకే కాదు పిల్లికి బిచ్చం పెట్టని కొడుకులు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. వ



ృద్ధాప్యంలో ఉన్న జన్మనిచ్చిన తల్లిదండ్రులను భారంగా భావించే కొడుకులు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. రెక్కలు రాగానే జన్మనిచ్చిన తల్లిదండ్రులను కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తల్లిదండ్రులను అనాథలుగా భావించి ఎగిరిపోయే కొడుకులు ఉన్నా లేకున్నా ఒక్కటే.

# దొంగ వస్తువులు కొనినట్లయితే చట్టపరంగా చర్యలు



**ఆత్మకూరు. ఏప్రిల్ 09 . పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు సబ్ డివిజన్ డిఎస్పి రామంజి నాయక్ సూచనల మేరకు ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణం నందలి ఉన్నటువంటి గుజిరి షాపు(పాత సామాన్లు కొనే ) వారందరినీ పిలిపించి ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తి మీ వద్దకు వచ్చి పాత సామాన్లు అమ్ముతుంటే ముందుగా విచారణ చేయాలని అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు.దొంగ వస్తువులు కొనకూడదని అలా కొనినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ముందుస్తూ చర్యగా బైండోవర్ కేసు నమోదు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది .అలాగే ఆత్మకూరు పట్టణం నందు ఎవరైతే పాత సామాన్లు ఏరుకుంటూ దొంగ వస్తువులు మరియు రైతులు పొలాల వద్ద మోటర్లు దొంగతనం చేసి పగలగొట్టి వాటిని గుజిరి షాప్ కి అమ్ముతున్నటువంటి వారిని గుర్తించి వారికి కూడా కౌన్సిలింగ్ చేసి ముందస్తు చర్య నిమిత్తం బైండోవర్ కేసు నమోదు చేసి ఆత్మకూరు ఎమ్మార్వో వద్ద హాజరు పరచడం జరుగుతుంది.

# దౌర్జన్యం చేసే వ్యక్తులం మేము కాదు

## అభ్యుదయ దళిత సేవా సంఘం నాయకులు

**ఆదోని ప్రతినిధి, ఏప్రిల్ 09:పల్లె వెలుగు** పట్టణంలోని కేకేబీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న అభ్యుదయ సేవా సంఘం కు కేటాయించిన 50 సెంట్ల స్థలాన్ని ఇది మాది అని చెప్పడం సరైనది కాదు అని అభ్యుదయ దళిత సేవా సంఘం నాయకులు రంగన్న, , చంద్రమోహన్, కుంకునూరు వీరేష్,నరసన్న, గంగాధర్ అన్నారు.అభ్యుదయ దళిత సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 559 ఏ నందు 50 సెంట్లు స్థలాన్ని అప్పటి మున్సిపల్ కౌన్సిల్లో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం పెట్టిన అర్జీ లో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదించి స్థలం కేటాయించడం జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ,దామోదర్ సంజీవయ్య బాబు జగ్జీవన్ రామ్ లకు సంబంధించిన పుస్తకాలను జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను అందరికీ అందుబాటులో ఉంచేలా చిన్న లైబ్రరీ ఏర్పాటు చేసి అందరికీ ఉపయోగపడేలా అదే కాకుండా కరాటే మరికొన్ని పిల్లలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు కొన్ని ఏళ్లగా చేస్తూ వస్తున్నాము అని వారు తెలియజేశారు అయితే కొంతమంది దుష్ప్రచారం చేస్తూ వాక్ బోర్డ్ సంబంధించిన స్థలంలో దేవాలయాలు నిర్మిస్తున్నారని ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని అయితే ఈ స్థలం పై గతంలో కొంతమంది కేసు వేసినప్పటినుండి ఆ కేసు గురించే పోరాడుతూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు అని అయితే కావాలనే రెచ్చగొట్టే విధంగా ఏవో చేస్తున్నారని దుష్ప్రచారాలు చేస్తున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అభ్యుదయ దళిత సేవ సంఘం నాయకులు కోదండ, గంగప్ప,అశోక్, చరణ్,రామకృష్? తదితరులు పాల్గొన్నారు



# పేదోళ్ళ సొంతింటి పై చిత్తశుద్ధి లేని కూటమి ప్రభుత్వం..

**అర్హులైన వారందరికీ ఇల్లు ,**
**ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలి..**
**లబ్ధిదారులకు టిడ్కో ఇండ్లు ఎప్పుడు ఇస్తారో !**
**సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర..**

ఎర్రగుంట్ల పల్లె వెలుగు ) ప్రతినిధి ఏప్రిల్ 9 ఎర్రగుంట్ల మండల కార్యాలయం వద్ద నిరసన ఉద్దేశించి మాట్లాడు తూ

పేదవాడి ఇళ్ల గురించి గొప్పగా చెప్పే పాలకులు చేతల్లో విఫలమవుతున్నారని, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇళ్ల సమస్యలను నిర్దిష్ట కాలపరిమితి తో పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఎర్రగుంట్ల మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నేత ృత్వంలో అర్హులైన వారందరికీ రెండు సెంట్ల ఇళ్ళ స్థలాలు, టిడ్కో ఇల్లు ఇవ్వాలని మాట్లాడుతూ ఇళ్ళు లేని పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, పెండింగ్ పనులను పరిపూర్తి చేసి లబ్ధిదారులందరికీ టిడ్కో ఇండ్లు వెంటనే స్వాధీనం చేయాలని సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం టిడ్కో సంస్థ ద్వారా ఇండ్లు నిర్మాణం చేపట్టినా గత జగన్ ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అందజేయలేదని ఇప్పటికైనా టీడ్కో ఇండ్లు లబ్ధిదారులకు అందజేసి న్యాయం చేయాలన్నారు. టిడ్కో లబ్ధి దారులందరూ వేలు, లక్షలు డిపాజిట్లు చెల్లించి బ్యాంకు లోన్లు చెల్లించుకుంటూ బాడుగ ఇళ్లల్లో ఏళ్ళ తరబడి నివసిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇండ్లు ,ఇంటి స్థలాలు లేక చాలామంది పేదలు బాడుగ ఇండ్లలో ఉంటున్నారని అర్హులను గుర్తించి ఇండ్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని వారు కోరారు . ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు నిర?యించిందని అయితే కొన్ని షరతులు ఉన్నాయని అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా



ఇంటి స్థలం ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ విషయంపై గత నెలలో అన్ని మండల రెవెన్యూ , జిల్లా కలెక్టర్ కు అర్జీలు సిపిఐ ఆధ్వర్యంలో అందజేశామని అర్జీలు అన్నింటినీ పరిశీలించి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం, ఇళ్లు మంజూరు చేయాలన్నారు. సచివాలయం పరిధిలో, తాసిల్దార్ కార్యాలయాల్లో, అధికారులు పేద ప్రజల నుంచి ఇళ్ల స్థలాలు అర్జీలు స్వీకరించే కార్యక్రమం చేపట్టాలన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల మూడు సెంట్లు అర్హులైన వారందరికీ ఇవ్వడానికి ఇప్పటి నుండే స్థల సేకరణ చేపట్టాలన్నారు. గత ప్రభుత్వ లేఅవుట్ కాలనీలల్లో సెంటు స్థలాల్లో ఇళ్లులు నిర్మించుకున్న వారి సమస్యలు వర?నాతీతంగా ఉన్నాయని, వాటి పట్ల కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పేదోళ్ల ఇళ్ల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు వెంటనే పూర్తి చేయాలని మౌలిక వసతులు కల్పించాలని, టి డ్ కో ఇళ్లకు మరమ్మత్తులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు నూతనంగా ఇంటి స్థలం లేని వారు, రేషన్ కార్డు లేని వారికి, అలాగే పెన్షన్లు కొత్త వాటికి అప్లికేషన్లు తీసుకొని అర్హులైన వారికి అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి శరత్, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు ఎన్ వెంకట్ రాముడు, సిపిఐ మండల సమితి సభ్యులు బియమ్ షరీఫ్, బి ప్రతాప్, ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు గంగమ్మ, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు లీలక ృషా?, ఎన్టీఆర్ నగర కాలనీ వాసులు బ్రహ్మం రెడ్డి, గురువయ్య, శివారెడ్డి, మహేష్, ఈశ్వరయ్య, చిలమాకూరు మహిళా సమాఖ్య నాయకురాలు అనురాధ జగనన్న కాలనీ వాసులు పెద్దఎత్తునపాల్గొన్నారు.అభివందనములతో ఎం వి సుబ్బారెడ్డి కార్యదర్శి సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ సమితి.

# యస్సి,ఎస్టీ మరియు చేనేతలకు 200 యునిట్లు విద్యుత్ రాయితి అమలుచెయాలి ఏపి ట్రాన్సకో డిఈ గారికి వినతి

## యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు డిమాండ్



జమ్మలమడుగు పల్లె వెలుగు) ప్రతినిధి ఏప్రిల్ 9 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన యస్సి,ఎస్టీ,బిసి మరియు చేనేతలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న 200 యూనిట్లు రాయితీ విద్యుత్ అమలుచేయాలని ఏపి ట్రాన్సకో డిఈ రమణ రెడ్డి గారికి జమ్మలమడుగులోని ఏపీ ట్రాన్స్ కో కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు అనంతరం యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ నిరుపేద యస్సి,ఎస్టీ కులాల వారికి బిజెపి ప్రభుత్వం 2014 సం నుండి విడతల వారిగా 100 నుండి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు.అయితే కొంతమంది విద్యుత్ అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు కారణాలతో అర్హులైన నిరుపేద యస్సి,ఎస్టీ కులాల వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దాయది రవి, సుబ్బారాయుడు పాల్గొన్నారు

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి మంత్రి ఫరూక్




నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 09 . పల్లె వెలుగు ):గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఏప్రిల్ 10 తేదీ స్థానిక బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ సందరరేగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎంఇ గుర్రప్ప , కోఆర్డినేటర్ బాల వీరభద్రారెడ్డి తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్లను రిలీజ్ చేశారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 14 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 600 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందరరేగా తెలియజేశారు.

# పెట్రోలింగ్, గస్తీ ని పటిష్టం -జిల్లాఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా







నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 09 .పల్లె వెలుగు): నంద్యాల పట్టణ శివారు ప్రాంతాలకు విజిబుల్ పోలిసింగ్ మరియు గస్తీ నిర్వహణకు ఆదేశాలు జారీ నంద్యాల జిల్లాఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా చేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేక ద ృష్టి నేర నివారణే లక్ష్యంగా అందరు పనిచెయ్యలి అన్నారు.సబ్ డివిజన్ లలో సంబంధిత పోలీసు అధికారులతో పాటు జిల్లా మొత్తానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారులు రాత్రి గస్తీ ని పర్యవేక్షిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నైట్ బీట్ లలో తిరిగే పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ద ృష్టి ఉంచాలని,బీట్ లలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు.అనుమానితుల వేలిముద్రలు తీసుకోవాలని, ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు క ృషి చెయ్యాలి.రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీ చెయ్యాలని, పోలీసు అధికారులు స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని తెలయజేశారు.అర్ధరాత్రి తర్వాత జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు తరచూ 'స్టాప్ అండ్ వాష్ ' కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తున్నారు. ( వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునేలా చేస్తారు).తగిన విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని రద్దీ , ప్రధాన మైన , ముఖ్యమైన, సమస్యాత్మక మైన ప్రాంతాలలో పోలీసు అధికారులు నేర నివారణే లక్ష్యంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘా ను ఏర్పాటు చేస్తున్నారు.

# సచివాలయాలను పరిశీలించిన డిఎల్డివో ఎంపిడివో.



బేతంచెర్ల ఏప్రిల్ 9పల్లె వెలుగు ). బేతంచెర్ల నగర పంచాయితి పరిధిలోగల సచివాలయాలను డిఎల్డివో నరసింహా రెడ్డి, బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధికారి ఫజుల్ రహమాన్, బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ బుధవారం నాడు పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధప్రభుత్వ సర్వే గురించి మరియు ప్రజలకు సచివాలయాల సిబ్బందిని సమీక్షించడం జరిగింది.వారు సచివాలయాల సిబ్బందికి పలు సూచనలు చేసి సర్వే పనులు త్వరిత గతిన పూర్తి చేయుట కొరకై దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 09 . పల్లె వెలుగు ):అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులు, వెలగమను డ్యాం కాలువ నిర్మాణాలతో కేసీ కెనాల్ ఆయకట్టు పరిరక్షణ తక్షణమే చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏడేళ్ళుగా మరమ్మత్తులు నోచుకోక నిరుపయోగంగా వున్న అలగనూరు రిజర్వాయర్ కు తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరుతూ అలగనూరు రిజర్వాయర్ పోరాట సమితి నాయకులు రామ్మోహన్నరెడ్డి, ఈశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో బుధవారం నంద్యాల జిల్లా గడివేముల మండల తహశీల్దారు కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సాగునీటి సంపదగా గుర్తింపబడిన కేసీ కెనాల్ స్థిరీకరణ కోసం ఏర్పాటుచేసిన ఏకైక నిర్మాణం అలగనూరు రిజర్వాయర్.. ఈ రిజర్వాయర్ ద్వారా అలగనూరు నుండి కడప వరకు ఉన్న అనేక గ్రామాలకు త్రాగునీటికి, కేసీ కెనాల్ ఆయకట్టు స్థిరీకరణకు ఉపయోగపడేలాగా ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. అయితే అలగనూరు రిజర్వాయర్ కట్టలు తెగిపోవడం వల్ల ఈ ప్రాజెక్టు దాదాపుగా ఏడు సంవత్సరాలుగా నిర్వీర్యంగా ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు లభించకపోవడం వల్ల ప్రతి సంవత్సరము సుమారుగా 1000 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన నష్టం జరుగుతోంది. అదేవిధంగా పశువులకు, మనుషులకు తాగడానికి కూడా నీటి లభించని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును మరమ్మత్తులు చేపట్టాలని సమితి అనేక కార్యక్రమాలు గత ఏడు సంవత్సరాలుగా చేపట్టినప్పటికీ పాలకులు కార్యాచరణ చేపట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు కేసి కెనాల్ ఆయకట్టు పరిరక్షణపై ద ృష్టి పెట్టి, అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేసారు.కె సి కెనాల్ ఆయకట్టు పరిరక్షణలో భాగంగా వెలగమాను డ్యాం రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడానికి 10 సంవత్సరాలుగా ప్రతిపాదనలు చేసినప్పటికీ, కొంత కార్యచరణ జరిగి.. అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఈ విషయంపై పాలకులు తక్షణమే స్పందించి వెలగమాను డ్యామ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం




గడివేముల మండల ఉప తహశీల్దారు గారికి వినతిపత్రం అందజేస్తూ ఈ విషయాలను ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం ద ృష్టికి తీసుకుపోయి తక్షణమే అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు, వెలగమాను డ్యాం నిర్మాణం ద్వారా కేసీ కెనాల్ ఆయకట్టు స్థిరీకరణకు కార్యాచరణ చేపట్టాల్సిందిగా ప్రభుత్వానికి నివేదించమని కోరారు.ఈ ధర్నా కార్యక్రమానికి మండలంలోని అనేక గ్రామాల నుండి రైతులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


# అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్బీ. సాగర్ నియామకం



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9 అంబేద్కర్ సేన ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్బీ.సాగర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఈ సందరరేగా ఎన్బీ సాగర్ మాట్లాడుతూ, అంబేద్కర్ సేనను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు తాను క ృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ గొప్ప బాధ్యతను అప్పగించినందుకు ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్ కి, రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసుకి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ సేన అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ప్రతి స్థాయిలో పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# చైత్రశుక్ల దశమికే ధర్మరాజ దశమి అని పేరు.

మంత్రాలయం ఏప్రిల్09 పల్లె వెలుగు ప్రతినిధి) సాధారణంగా ధర్మరాజనగానే పాండవ జ్యేష'డైన ధర్మరాజే అని అందరికీ గుర్తొస్తాడు. కానీ ఇక్కడ ధర్మరాజంటే యమ ధర్మరాజు. ఈదశమి రోజున యముడిని పూజిస్తే మరణ భయం తొలగి పోతుందని పెద్దలు చెబుతారు. ముఖ్యంగా నచికేతుడి కథ వినడం ఈధర్మరాజ దశమి రోజు చాలా మంచిది. ఇక నచికేతుడి కథలోకి వెళితే. పూర్వం వాజశ్రవసుడనే బ్రాహ్మణుడు ఉన్నాడు. అతను ఒకసారి విశ్వజిత్ యాగాన్ని సంకల్పించాడు. యాగం అదుతేంగా సాగి, నిరాటంకంగా ముగిసింది. వాజశ్రవసుడు తన వద్ద ఉన్న వాటన్నింటినీ అడిగిన వారికల్లా లేదనకుండా దానాలు చేయసాగాడు. బాల్యచాపల్యంతో నచికేతుడు తండ్రి దగ్గరకు వెళ్లి నాన్నా నన్నెవరికి దానం చేస్తారు? అని అడిగాడు. పిల్లవాడు అదే ప్రశ్నను మాటిమాటికీ అడగడంతో, తండ్రి చికాకుతో నిన్ను ఆయముడికి దానం చేస్తున్నాను అన్నాడు. తండ్రి నోటినుంచి ఆ మాట వినిపించగానే, నచికేతుడు ఆయమునికి తనను తాను అర్పించు కునేందుకు బయలు దేరాడు. యమలోకంలో నచికేతునికి యముని దర్శనం అంత త్వరగా లభించలేదు. ఎప్పుడో మూడు రోజుల తరువాత నచికేతుని గమనించాడు యముడు. అతని నుంచి విషయం తెలుసుకున్నాడు. బాలుడైన నచికేతుని సత్యనిష'కు ముచ్చటపడి, నువ్వు నా ద్వారం ముందు మూడు రోజుల



పాటు నిద్రాహారాలు లేకుండా గడిపావు కాబట్టి, నేను నీకు మూడు వరాలను ఇస్తాను తీసుకో అన్నాడు. మీరు నన్ను దానంగా స్వీకరించలేదు కాబట్టి, నాతండ్రి నామీద కోపగించుకో కుండా, నన్ను సంతోషంగా తిరిగి స్వీకరించాలి. అదే నాతొలి కోరిక అన్నాడు నచికేతుడు.దానికి యముడు 'తథాస్తు' అన్నాడు. ఇక రెండవ కోరికగా, ఎవరైనా సరే.స్వర్గాన్ని చేరుకునేలా ఒక యజ్ఞాన్ని అనుగ్రహించండి అన్నాడు నచికేతుడు. యముడు, నచికేత యజ్ఞం పేరుతో ఒక యజ్ఞాన్ని ఉపదేశించాడు. ఇక మూడవ కోరికగా, చనిపోయిన తరువాత మనిషి ఏమవుతాడు? అని అడిగాడు నచికేతుడు. నచికేతుని త ృష?ను చూసిన యముడు ముచ్చటపడి అతడికి ఆత్మతత్వం గురించి సుదీరంగా వివరించాడు.

ఆత్మజ్ఞానం గురించి యముడికీ నచికేతునికీ మధ్య జరిగిన సంభాషణే, కఠోపనిషత్తులో ముఖ్యభాగం వహిస్తుంది. నిజానికి ఈఉపనిషత్తు, మరో భగవద్గీతను తలపిస్తుంది. అందుకే వివేకానందుల వంటి జ్ఞానులకి, కఠోపనిషత్తు అంటే ఎంతో ఇష్టం. నచికేతుడి వంటి ద ృఢమైన విశ్వాసం ఉన్న ఓపది పన్నెండు మంది పిల్లలు ఉంటే, ఈ దేశానికే ఒక కొత్త దిశను చూపించగలను అంటారు వివేకానందులవారు.

# తండ్రిని చంపిన హంతకుడ్ని 15 ఏళ్ల తర్వాత అదే రీతిలో చంపేసిన కొడుకులు!

ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. 15 సంవత్సరాల క్రితం తమ తండ్రిని హత్య చేసిన వ్యక్తిని ఇద్దరు కుమారులు అదే ప్రదేశంలో కర్రలతో కొట్టి చంపారు. మ ృతుడిని మహావత్ అలియాస్ సర్పంచ్ గా గుర్తించారు. 2009లో రాంపాల్ అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో మహావత్ 15 ఏళ్ల జైలు శిక్ష అనుభవించి గత సంవత్సరం విడుదలయ్యాడు. రాంపాల్ కుమారులు రాహుల్, భీరూ తమ తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని నిర?యించుకున్నారు.

వారు మహావత్‌ను వారి తండ్రి హత్య జరిగిన ప్రదేశానికి సమీపంలో గుర్తించి, అతనిపై దాడి చేశారు. రాహుల్, భీరు సహా 30 మంది ఈ దాడిలో పాల్గొన్నారు. కర్రలతో తీవ్రంగా కొట్టడంతో మహావత్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, అతను మరణించాడు.

# చండ్రా. రాజేశ్వరరావు ఆశయాలను సాధిస్తాం. సిపిఐ




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 09 .పల్లె వెలుగు ):** సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి. అమరజీవి. ప్రజా ఉద్యమాల నిర్మాత. భూ పోరాట యోధులు.కామ్రేడ్. చండ్రా. రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడము జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పక ృద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి. కె. ప్రసాద్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము జిల్లా కార్యదర్శి. జి. సోమన్న. ఏఐటీయూసీ. పట్టణ కార్యదర్శి. డి. శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి. ప్రతాప్. ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు. జి. లక్ష్మీదేవి. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు. భూమని శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య. పట్టణ కన్వీనర్. సుశీలమ్మ.సిపిఐ జిల్లా సమితి సభ్యులు. జి. హరినాథ్నాయకులు. తదితరులు పాల్గొన్నారు.ఈసందర్బంగా. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పక ృద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్. మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 25 సంవత్సరాలుగా భారత రైతాంగ విముక్తి కోసం దేశమే కుటుంబంగా ప్రజలే సర్వసరంగా జీవితాన్ని అంకితం చేసిన విప్లవ మూర్తి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు ని సంపన్న కుటుంబంలో పుట్టి పార్టీ కోసం ప్రజల కోసం అరమరికల లేకుండా ముక్కు సూటిగా మాట్లాడే స్వభావం గలవారని ఆంధ్రాలోని క ృషా?జిల్లా మంగళాపురం పుట్టిన కామ్రేడ్స్ సి ఆర్ ప్రపంచ స్థాయి నేతగా ఎదిగి 80 సంవత్సరాలు వయసులో 60 సంవత్సరాలు దేశ స్వాతంత్రం పురోభివ ృద్ధి కొరకు వివిధ దేశాలలో సాగిన విప్లవ ఉద్యమాలకు ఆయన సూర్తి గా నిలిచారని కొనియాడారు.భారతదేశ లోకిక వ్యవస్థకు ప్రజాస్వామ్యానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఆచరణలో నరేంద్ర మోడీ అమీత్ షా ద్వయం రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేయడం లేదా వారు చెప్పులు పెట్టుకుని నడిపిస్తున్నారని ఆర్ఎస్ఎస్ బాబాజాల ప్రమాదాన్ని కామ్రేడ్ జెండా రాజశేఖర్ 1943లోనే గుర్తించి మనువాద మత మౌఢ్య భావజాలానికి లోనైతే విద్య భరితమైన భారత సమాజం విధ్వంసం జరుగుతుందని హెచ్చరించడం జరిగిందని ఆయన మాటల్లోనే నేడు పేద ప్రజలు అభద్ర భావంతో జీవిస్తున్నారని దేశానికి సమాజానికి దిక్కుచిగా వ్యవ వ్యవహరించవలసినరాజకీయ వ్యవస్థ భ్రష్ట పట్టిందని మతవాద మితవాద మనువాద పాపిష్టి ధోరణులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు లౌకిక ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉద్యమించవలసిన తరుణం ఇదేనని కామ్రేడ్. చండ్రా రాజేశ్వరరావు ఆశయాలను నేటితరం నాయకులు కొనసాగించాలని పై నాయకులు తెలిపారు.

# వణికిపోతున్న 3 లక్షల మంది ఇండియన్ స్టూడెంట్స్.



## అమెరికాలో కొత్త బిల్లు...

**పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** అమెరికాలో ఉన్న ఇండియన్ స్టూడెంట్స్‌ను మరో కొత్త టెన్షన్ వెంటాడుతోంది. నిన్నమొన్నటి వరకు అక్రమవలసదారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఇప్పుడు సక్రమ పద్ధతిలో అమెరికా వెళ్లిన వారికి కూడా ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ చదువు పూర్తి చేసుకున్న వారికి ఇచ్చే ఓపిటి ఆథరైజేషన్ (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) విధానానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ట్రంప్ సర్కార్ ప్లాన్ చేస్తోంది. అందులో భాగంగానే అమెరికా పార్లమెంట్‌లో ఒక కొత్త బిల్లు కూడా ప్రవేశపెట్టారు. ఆ కొత్త బిల్లు అమలులోకి వస్తే అమెరికాలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (%ూజువీ%) సబ్జెక్టుల్లో ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విదేశీ విద్యార్థులు చదువు పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాల్సి ఉంటుంది. అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర?యం %ఫీ1, వీ%1 స్టూడెంట్ వీసా హోల్డర్స్‌పై ప్రభావం చూపిస్తుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం సుమారు 3 లక్షల మంది భారతీయ విద్యార్థుల మెడపై ఈ బిల్లు కత్తిలా వేళ్లాడుతోంది. ఈ కొత్త బిల్లు అమలులోకి వస్తే చదువు పూర్తయిన తక్షణమే వారు అమెరికా విడిచి రావాల్సి ఉంటుంది. అంటే, వారికివారే సెల్ఫ్ డిపోర్ట్ అవ్వాలన్నమాట. లేదంటే వీసా గడువు ముగిసినప్పటికీ ఇంకా అమెరికాలో ఉంటున్నారనే నేరం కింద వారిని అక్రమ వలసదారులుగా గుర్తిస్తూ ప్రభుత్వమే వారిని డిపోర్టేషన్ చేస్తుంది. ఇప్పటికే చదువులు పూర్తి చేసుకుని, ఓపిటి ఆథరైజేషన్ తీసుకుని %ఎ1దీ% వీసా కోసం ప్రయత్నాలు చేస్తున్న వారిపై కూడా ఈ కొత్త బిల్లు ప్రభావం చూపనుంది. అందుకే వారంతా తమ పరిస్థితి ఏంటా అని బిక్కుబిక్కుమంటున్నారు.

### ఓపిటితో లాభం ఏంటి?

అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారికి అక్కడే ఉద్యోగం సంపాదించుకునేందుకు ఈ ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఆథరైజేషన్ అవసరం ఉంటుంది. విదేశీ విద్యార్థులలో ఓపిటి ఉన్న వారికి మాత్రమే వారు చదువుకున్న డిగ్రీ ఆధారంగా అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. ఈ ఓపిటి ఉన్న వారికి కనీసం మూడేళ్లపాటు అమెరికాలో ఉండేందుకు అనుమతి ఉంటుంది. ఆ సమయంలోనే వారు ఒకవైపు తాత్కాలిక అవసరాల కోసం ఏదో ఒక ఉద్యోగం చేస్తూనే %ఎ-1దీ% వీసా పొందేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే, ఓపిటి విధానం రద్దు చేయడం వల్ల ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న వారికి ఆ తరువాత %ఎ-1దీ% వీసా లేకుండా అమెరికాలో ఉండేందుకు అవకాశం ఉండదు. డోనల్డ్ ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడే ఓపిటి విధానాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నం జరిగినప్పటికీ అప్పట్లో అది విఫలమైంది. కానీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ట్రంప్ చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే అమెరికా చరిత్రలో ఇంతకు ముందెప్పుడూ లేనివిధంగా మాస్ డిపోర్టేషన్‌కు తెరతీసిన విషయం తెలిసిందే. దీంతో ఈ బిల్లు విషయంలో కూడా ట్రంప్ వైఖరి అలానే ఉంటుందనే వార్తలొస్తున్నాయి.

# పోటాపోటీగా బండ లాగుడు పోటీలు



**కొత్తపల్లి-పల్లె వెలుగు** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినం సందరరేగా మంగళవారం గ్రామ పెద్దలు 6 పళ్ళ విభాగం వ ృషబాల బండ పోటీలను నిర్వహించారు. ఇందులో వివిధ ప్రాంతాలకు చెందిన 11 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. వ ృషభ జతల మధ్య బండలాగుడు పోటీలు పోటా పోటీగా జరిగాయి. ఈ పోటీలలో మిడుతూరుకు చెందిన సాయి వర్ధన్ వ ృషభలు 5100 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి రూ. 40వేలు కైవసం చేసుకున్నాయి. తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా ఈడిగోనిపల్లికి చెందిన వంశీక ృష?, గూడెం దొడ్డి గ్రామానికి చెందిన సహదేవుడుల వ ృషబాల జత 4749 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.30 వేలు గెలుపొందాయి. అదేవిధంగా వైయస్సార్ జిల్లా దాసరి పల్లె గ్రామానికి చెందిన అశోక్ వ ృషబాలు4397 అడుగులు లాగి మూడవ బహుమతి రూ.20 వేలు సొంతం చేసుకున్నాయి. నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామానికి చెందిన దండు రైడర్స్ వ ృషభలు4108.5 అడుగులు లాగి నాలుగవ బహుమతి రూ.15 వేలు గెలుచుకున్నాయి. జూపాడు బంగ్లా కు చెందిన మహబూబ్ బాషా వ ృషభాలు 3997 అడుగుల దూరం బండను లాగి ఐదవ బహుమతి రూ.10 వేలు గెలుపొందగా, గద్వాల రాముడు వెలుగోడు, లోకేశ్వర రెడ్డి బండిఆత్మకూర్ వ ృషబాల జత3069 అడుగులు లాగి ఆరవ బహుమతి రూ.5వేలు సొంతం చేసుకున్నాయి. కొత్తపల్లి మండలం కొక్కెరంచకు చెందిన సీ,ఎం నాగ శేషన్న వ ృషభాలు ఏడవ బహుమతి రూ.3వేలు, కొత్తపల్లి మండలం గోకవరం గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి వ ృషబాలు ఎనిమిదవ బహుమతి రూ.3వేలు గెలుపొందాయి. పోటాపోటీగా జరిగిన ఈ ఎద్దుల బండలాగుడు పోటీలను వీక్షించేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుండి, నియోజకవర్గం లోని మండలాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.

# పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలి.

## కమిషనర్ ఎన్.మౌర్య






**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్9 పల్లె వెలుగు** నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 25 వార్డులో గల కరా?ల వీధి, అరవల్లి వీధి, వేశాలమ్మ గుడి వీధి, బలిజ వీధి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వస్తున్న పారిశుద్ధ్య పనులు బాగా చేపట్టాలని అన్నారు. ప్రతి వీధిలో చెత్త వాహనం వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వఛ్ఛ భారత్ లో తిరుపతి ముందుస్థానంలో ఉండేలా ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ జరుగుతోందని అనరు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ నరసింహచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# రంగాపురంలో శ్రీ సీతా రాముల తిరుణాల కళ్యాణ మహోత్సవములు.



**బేతంచెర్ల ఏప్రిల్ 9 ( పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్. రంగాపురం గ్రామంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ, అర్చక బ ృందం వారి ఆధ్వర్యంలో వివిధ సాంస్క ృతిక, కార్యక్రమాలతో పాటుముగ్గుల పోటీలు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగును.స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి ఆదివారం ఉదయం మూలా మూర్తికి పంచామ ృత అభిషేకం, ఆకుపూజ, అలంకరణ, నివేదన, మహామంగళ హారతి,పానక పందారంనిర్వహించడం జరిగింది. యామసాని రామేశ్వర రెడ్డి, ఈయన సతీమణి రాజేశ్వరమ్మ పానక పందారం దాతలుగా ఈ కార్యక్రమంను నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు దేవాలయ ప్రాంగణం చుట్టూ పల్లకి సేవా మరియు భవిత విద్యానికేతన్ విద్యార్థులచే కోలాట కార్యక్రమం నిర్వహించడమైనది. గుడికి సున్నపు పూత మరియు భజన కార్యక్రమ ఖర్చులుకీ.శే. వై. తిమ్మయ్య కుమార్తె డాక్టర్ పి.చంద్రశేఖర్ భార్య వై. రాధిక నిర్వహించారు.తేది 10 గురువారంఉదయం మహా గణపతిపూజ,భగవత్ పుణ్యాహం, పంచామ ృత అభిషేకం,అర్చన మహామంగళ హారతి అనంతరం ఉదయం 11-45 ని.లకుఅభిజిత్ లగ్న పుష్కరాంశము నందు శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం జరుగును.మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానం వారిచే అన్న దాన కార్యక్రమం జరుగును.సాయంత్రం 5 గంటలకు ప్రదోషకాల పూజ నిర్వహింతురు. 11 వతేది శుక్రవారం ఉదయం పంచామ ృత అభిశేఖము,ఆకుపూజ, నివేద్య, సాయంత్రం పల్లకి సేవా కార్యక్రమం జరుగును.12 వతేదిచైత్ర శుద్ధ పౌర?మి శనివారం ఉదయం శ్రీ స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, అర్చన, నివేద్య మంగళహారతి సాయంత్రం 5 గంటలకు ప్రదోష పూజలు రాత్రి 8 గంటలకు హనుమాన్ వాహనంతో గ్రామోత్సవం జరుగును.పుష్ప రథోత్సవ అలంకరణ ఖర్చును, దాసరి రామయ్య కుమారుడు దాసరి శ్రీనివాసులు నిర్వహింతురు.13 వతేది ఆదివారం ఉదయం 10 గంటలకు వసంతోత్సవము సాయంత్రం 5 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి పారువేట కార్యక్రమంను నిర్వహింతురు.ఈ తిరుణాల మరియు కళ్యాణ మహోత్సవములందు భక్తాదులు ప్రజలు పాల్గొని స్వామి వార్ల కటాక్షములను పొందుదురని నిర్వాహకులు తెలిపారు.



# కేంద్రం వడ్డించిన గ్యాస్ ధరను డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

## -పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 09 . పల్లె వెలుగు ):** ఆంధ్రప్రదేశ్ పై కేంద్రం వడ్డించిన గ్యాస్ భారం 720 కోట్లు. ఈరోజు నుంచి కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన వచ్చిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆంధ్రప్రదేశ్ ప్రజలపై మరింత భారాలను పెంచే విధంగా ఉందని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ.ఈ సందరరేగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ ఒక పక్క నిత్యావసర వస్తువుల అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న గ్రామీణ పేదలతో పాటు మధ్యతరగతి ప్రజలు తరపున కూటమి ప్రభుత్వం కేంద్ర కేంద్రంపై ఒత్తిడి తెచ్చి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ లీటర్కు రెండు రూపాయలు చొప్పునపెంచిన కేంద్రం తాత్కాలికంగా ఆయిల్ కంపెనీలు భరించాలని చెప్పిన భవిష్యత్తులో పెట్రోల్ డీజిల్ ధరలు పెరగనున్నాయని విమర్శించారు. అమెరికా భారత్ ప్రభుత్వంపై విధించిన సుంఖాలు 26% టారిఫ్ అనుగుణంగా ప్రజలపై తక్షణం ధరలు పెంచాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 1.5 కోట్ల ఎల్పీజీ వినియోగదారులు ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా నెలకు 60 కోట్లు చొప్పున సంవత్సరానికి 720 కోట్లు వరకు భారాలు పడతాయని ఈ సందరరేగా వివరించారు. కేంద్రం ధరలు పెంచుతుంటే రాష్ట్ర%శీ% మౌనంగా ఉండటం శ్రేయస్కరం కాదని తక్షణం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలని ,సూపర్ సిక్స్ పథకం లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సులు ఏర్పాటుచెయ్యాలని, కోరారు.

# ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు కడప చెన్నై జాతీయ రహదారిలో13 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు

## సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు ద ృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ 11 న సీతారాముల కళ్యాణ మహోత్సవం సందరరేగా కడప నుండి వచ్చే భక్తుల వాహనాలు పెట్టడానికి పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు అన్నారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి సాయి నగర్, ఉప్పరపల్లి, మాచవరం, సాయిబాబా టెంపుల్, తదితర ప్రాంతాలలో13 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు కారు పార్కింగ్(4) ద్విచక్ర వాహనాల పార్కింగ్ (2) బస్సు పార్కింగ్(2) ఇతర వాహనాలు పార్కింగ్ ప్రదేశాలు (5) ఏర్పాటు చేశారు ఈ సందరరేగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రికి సీతారాముల కళ్యాణం సందరరేగా కడప నుండి వచ్చే భక్తులకు వాహనాలు నిలుపుదలకు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశామని పార్కింగ్ ప్రదేశాల నుండి ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ కళ్యాణం చూసే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు

# త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయండి

## పొలాల్లోకి వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్న మహిళలు

**సిద్ధవటం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** దట్టమైన వేసవి కాలంలో త్రాగునీరు లభించక గ్రామ రైతుల పొలాల్లోకి వెళ్లి మహిళలు త్రాగునీరు తెచ్చుకునే దుస్థితి ఏర్పడింది రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా పరిష్కారం చేయాలని ఆదేశించిన అది ఏమాత్రం అధికారులు అమలు చేయక గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఏర్పడి ఇబ్బందులు తలెత్తాయి అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్లుగా గ్రామానికి కూత వేటు దూరంలో పెన్నా నదిలో పుష్కలంగా త్రాగునీరు ఉన్న మండలంలోనిసంటి గారి పల్లె గ్రామంలో త్రాగునీరు లభించక ఆ ప్రాంత మహిళలు రైతుల పొలాల్లోకి వెళ్లి త్రాగునీరు తెచ్చుకునే దుస్థితి ఏర్పడి మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు గత 15 రోజులుగా గ్రామంలోకి త్రాగునీరు రావడంలేదని సంబంధిత అధికారులకు తెలియజేసిన సమస్య పరిష్కారం కాలేదని దట్టమైన వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తి అవస్థలు పడుతున్నామని సమస్య పరిష్కారం చేయాలని అన్నారు మంచినీటి సమస్య పై మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ వివరణ కోరగా ఈ సమస్య మా ద ృష్టికి రాలేదని గ్రామంలోకి వెళ్లి తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు

# ఆటో అన్న జర భద్రం అన్నా

## మితిమీరి ప్రయాణికులను తరలిస్తున్న ఆటో వాహనదారులు

## ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం



**సిద్ధవటం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** ప్రయాణికులను మితిమీరి ఆటోలో తరలిస్తూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆటో వాహనదారులు వివిధ పల్లె ప్రాంతాల నుండి ప్రతిరోజుజిల్లా కేంద్రానికి ఆటోలో తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు మండలంలోని, మాచుపల్లి, తురక పల్లె, దేగన వారి పల్లి, లింగంపల్లి, క డ పాయపల్లె తదితర గ్రామాల నుండి కడపకు వెళ్లే ప్రయాణికులను ఆటో వాహనదారులుమితిమీరి ప్రయాణికుల ను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు బండి కనుమ మలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్న విషయం తెలిసి కూడా ఆటో వాహనదారులు మితిమీరి ప్రయాణికులను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రమాదాల నివారణకై అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు

# ఫోన్పే, గూగుల్పే వాడే వారికి శుభవార్త

**పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** పేమెంట్ల పరిమితిని పెంచేందుకు %చీూజ×%కి %=దీ×% అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం %ూ2వీ%(వ్యక్తి నుంచి వ్యాపారికి) పంపే లావాదేవీ పరిమితి ?2లక్షల వరకే ఉంది. తాజాగా %=దీ×% అనుమతితో ?5 లక్షల వరకు పెంచే అవకాశం ఉంది. %ూ2ూ% లావాదేవీలను మార్చకుండా, %ూ2వీ% లిమిట్ మాత్రమే పెంచే ఛాన్సుంది. బ్యాంకులతో చర్చల తర్వాత %చీూజ×% దీనిపై ప్రకటన చేయనుంది. కాగా ఎడ్యుకేషన్, బీమా, హెల్త్ కేర్ రంగాలకు చేసే %ఖూ×% పేమెంట్ లిమిట్ ?5లక్షల వరకూ ఉంది.



# తిమ్మ గురుడు స్వామి జాతర సందర్భంగా టెంకాయలు వేలం దక్కించుకున్న జె కుమార్



గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 9 ఈనెల 22 నుండి 27 వరకు జరిగే శ్రీ తిమ్మ గురుడు స్వామి జాతర సందరరేగా టెంకాయల వేలం తొంబై ఆరు వేల రూపాయలుకు జింకల కుమారు దక్కించుకున్నాడు. బుధవారం నాడు దేవస్థానం ఈవో గురు రెడ్డి ఆధ్వర్యంలో టెంకాయల వేలం నిర్వహించారు. ఈ వేలం పాడడానికి దగ్గర 12 మంది పాటదారులు పాల్గొని 50 వేల రూపాయలు ఒక్కొక్కరు డిపాజిట్ చేశారు అనంతరం వేలం నిర్వహించగా పాతదారుల్లో ఒకరైన జింకల కుమారు 96 వేల రూపాయలకు టెంకాయలు అమ్ముకోవడానికి వేలంపాట దక్కించుకున్నాడు. అనంతరం ఈవో గురు రెడ్డి మాట్లాడుతూ తిమ్మ గురుడు స్వామి జాతర సందరరేగా టెంకాయలు వేలం దక్కించుకున్న వారు ఒక టెంకాయ 40 రూపాయలకు మాత్రమే అమ్మాలని అలాగే స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు ఈ జాతర సందరరేగా ఈనెల 22 నుండి వచ్చే నెల మే 1వ తేదీ వరకు గూడూరు పట్టణంలో ఏ కిరాణం షాపులో టెంకాయలు అమ్మకూడదని అలా అమ్మిన యెడల వారికి జరిమానా విధించబడునని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గూడూరు నగర్ పంచాయతీ కో ఆప్షన్ నెంబర్ పుట్టపాశం రామాంజనేయులు, లెవెల్ కాలువ ప్రెసిడెంట్ పొన్నగంటి నాయుడు, మాజీ తిమ్మ గురుస్వామి దేవాలయం చైర్మన్ ఎస్సీ భాస్కర్, బాలుర హై స్కూల్ చైర్మన్ కన్నా, దేవస్థానం పర్యవేక్షణ అధికారి టి రమేష్, అటెండర్ జింకల కుమార్, చిన్న శ్రీనివాసులు, భూమాత నాగరాజు, బి. గిడ్డయ్య, సంగాల మధు, బి. శీను, కొండిగేరి సోమన్న, కోసిగి వీరన్న, ఉత్తకాల మద్దిలేటి, రేవుల గోవిందు, ఉత్తకాల రామాంజనేయులు, కంపాడు నాగరాజు, వీరితోపాటు సింగనగేరి బాబు, కె.విజయ్,గోపాలు, సింగాని రాముడు, కురుకుంద బాబు,వాసు,నాగరాజు, అగ్గి రాముడు,గిడ్డయ్య, ఉగ్ర, దస్తగిరి, పెద్ద గిడ్డయ్య,అయ్యన్న, మూల గిడ్డయ్య, వీరితోపాటు 30 మంది పైగా పాల్గొన్నారు

# వెట్ ల్యాండ్ లను గుర్తించి నివేదిక అందచేయాలి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు ....సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో గుర్తించిన వెట్ ల్యాండ్ లపై నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్ ల్యాండ్ రూల్స్,2017 ప్రకారం జిల్లాలో వెట్ ల్యాండ్ సంరక్షణ, నిర్వహణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. నీరు నిలువ ఉండే ప్రాంతాలు సహజ మైన లేదా కృత్రిమ,శాశ్వత మైన లేదా తాత్కాలిక, స్థిరమైన లేదా ప్రవహించే, తాజా, సముద్ర నీటి ప్రాంతాలతో సహా, తక్కువ అలల తో లోతు ఆరు మీటర్లు గల నీటి సముదాయాలను వెట్ ల్యాండ్ కింద పరిగణించబడుతుందని తెలిపారు.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న వెట్ ల్యాండ్ వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.. జిల్లాలో 333 వెట్ ల్యాండ్స్ ఉన్నట్లు స్పేస్ అప్లికేషన్ సెంటర్ అట్లాస్ గుర్తించిందని, ఆ మేరకు భూముల సరిహద్దులతో పాటు గ్రౌండ్ ట్రూతింగ్ తదితర వివరాలతో వారం లోపు నివేదిక సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.. సమావేశంలో జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సభ్యులు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డి.ఎఫ్.ఓ శ్యామల, ఇరిగేషన్ ఎస్ ఈ



ద్వారకనాథ్ రెడ్డి,ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి ,జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, కర్నూలు అడిషనల్ మున్సిపల్ కమిషనర్ కృష?,పొల్యూషన్ కంట్రోల్ ఈఈ కిషోర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి విజయ తదితరులు పాల్గొన్నారు.. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ వీడియో కానారేన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన... ఏపీఓ




జూపాడుబంగ్లా మార్చి 9( పల్లె వెలుగు మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీఓ రేష్మ బుధవారం పరిశీలించారు. ఈ సందరరేగా కూలీలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పనిచేయాలన్నారు. కొలతలు ప్రకారమే పని చేస్తే పనికి తగ్గ వేతనం అందజేయడం జరుగుతుంది అన్నారు. ఉపాధి పనులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ కూలీలను పనుల ఎండ వేడిమికి గురికాకుండా ఉదయం పూట పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనులేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టి ఏ, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# గోపవరంలో అక్రమ మట్టి తవ్వకాలపై, విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల నిర్వహణపై ఫిర్యాదు




మహానంది ఏప్రిల్ 09 పల్లె వెలుగు :- మహానంది మండలం గోపవరం గ్రామములో కొద్ది రోజుల క్రితం జరిగిన అక్రమ మట్టి తవ్వకాలు,గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల నిర్వహణ పై కర్నూల్ లో మానవహక్కుల కమీషన్, లోకాయుక్త యందు బుధవారం గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేసినట్లు వైసీపీ నాయకుడు పుల్లయ్య యాదవ్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ మట్టి మాఫియాకు అడ్డు వస్తే టిప్పర్ తో తొక్కిస్తాం అని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు చేశారని,అలాగే గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల నిర్వహణ చేస్తున్నారని,అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి 90 శాతం లక్ష్యాన్ని సాధించాలి

**జూన్ లోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలి**

**తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలి**

**రీ సర్వే లో తప్పులు చేస్తే చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు పల్లె వెలుగు ..ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి, 90 శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి ఉపాధి హామీ, త్రాగు నీరు, రీ సర్వే, గ్రామ,వార్డు సచివాలయాల కార్యకలాపాలు, పీజీఆర్ఎస్ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, పనుల కల్పన, మెటీరియల్ కాంపొనెంట్ ఖర్చు లో 99 శాతం లక్ష్యాలను సాధించామని, అలాగే కూలీలకు సగటు వేతనం 286 రూపాయలు ఇచ్చి రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నామని, ఎంపిడిఓ లు, ఏపివో లు, డ్వామా సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను అభినందించారు..

ఏప్రిల్, మే, జూన్ లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఉపాధి హామీ కింద ఈ సమయంలో ఎక్కువగా పనులు కల్పిస్తే కూలీలకు ప్రయోజనం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..కాబట్టి ఈ నెలల్లో ముమ్మరంగా పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో 90 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ వేసవి లో ఫార్మ్ ఫాండ్ లు, పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు, చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఈ పనులు రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమైన పనులని, అదే విధంగా పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు ఎండా కాలంలో పశు, పక్ష్యాదుల దాహార్తి తీర్చేందుకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని కలెక్టర్ పేర్కొన్నారు.. జిల్లాలో 8 వేల 500 ఫార్మ్ ఫాండ్ ల నిర్మాణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 5661 నిర్మాణాలకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఇందులో 1268 ప్రోగ్రెస్ లో ఉన్నాయని, 437 పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని, పెద్దకడుబూరు, సి.బెలగల్ , కౌతాళం, మంత్రాలయం, హొళగుంద మండలాలలో ఇంకా శాంక్షన్ లు ఎందుకు పెండింగ్ ఉన్నాయని, కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. జూన్ నాటికి ఫామ్ పాండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్తుంటే, ఇంకా శాంక్షన్ లు కూడా తీసుకోకపోతే ఎలా అని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలయ్యేలోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలు కచ్చితంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పశువుల నీటి తొట్టె నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న గోకులంలు పూర్తి చేయడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను కూడా సాధించాలన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ..ప్రతి మండలంలో తాగునీటికి సంబంధించి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కు తెలిపేలా, అందుకు సంబంధించిన ఫోన్ నెంబర్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పంచాయతీ నిధులతో చేయాలని, అంతకుమించి అయితే మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో రిపేర్లు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, ఆయా మండలాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించారా అని ఎంపిడిఓ లను , ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో ఆరా తీశారు.. తాగునీటి సమస్యలు రాకుండా డిపిఓ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈవోపీఆర్డీలు పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..స్పెషల్ ఆఫీసర్లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. వాటర్ సోర్స్ ఎక్కడ ఉంది? తగినంత నీరు ఉందా? ఉన్న నీటిని జూన్ చివరి వరకు ఎలా వినియోగించాలి? తదితర అంశాలపై సమీక్ష నిర్వహించుకుని ఒక ప్లాన్ తయారు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎక్కడైనా నీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కినట్లు వార్తలు వస్తే సీరియస్ గా తీసుకుంటామన్నారు.. గోనెగండ్ల మండలం ఏఈ ఆర్డబ్ల్యూఎస్ వీడియో కానారేన్స్ కు హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు... రీసర్వే జాగ్రత్తగా చేయాలని, ఎక్కడా తప్పులు జరగకూడదని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు.. గతంలో వచ్చిన తప్పులు పునరావృతమైతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి ఆయా మండలాల్లో వచ్చిన సమస్యలను సక్రమంగా పరిష్కరించకుండా కలెక్టరేట్ కు పంపిస్తున్నారని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు..భూ సంబంధిత సమస్యలపై సమీక్ష నిర్వహిస్తామని, అందుకు సంబంధించి రిమార్కులతో నివేదికను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. రెవిన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్ డి వో లు ప్రతిరోజు తహసీల్దార్లతో సమీక్షలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు.. క్యాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ రిపోర్ట్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన రిపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు.గ్రామ వార్డు సచివాలయాల కార్యకలాపాలకు సంబంధించి మిస్సింగ్ సిటిజన్ హౌస్ హోల్డ్ , ఈ కేవైసీ లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అదే విధంగా 0 నుండి 6 ఏళ్ళ వయసు పిల్లలకు ఆధార్ నమోదు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అన్ని మండలాల్లో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసి, ఆధార్ నమోదు చేయించాలని, అలాగే బర్త్ సర్టిఫికెట్ లేని వారికి సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవోలను ఆదేశించారు.. ఈ ప్రక్రియను డ్రైవ్ మోడ్ లో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేసిన వెంటనే సర్టిఫికేట్ పంపాలని తహసీల్దార్లను ఆదేశించారు... అదే విధంగా మద్దికెర, సి.బెలగల్ మండలాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా పత్తికొండ, కృష?గిరి మండలాలలో వెక్టరైజేషన్ ఇంకా పెండింగ్ లో ఉందని, పూర్తి చేసి ఉంటే గూగుల్ షీట్ లో అప్లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ లను ఆదేశించారు..వీడియో కానారేన్స్ లో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డ్వామా పిడి వెంకట రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, జడ్పి సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నాయకులు-ఎమ్మెల్యే



పాములపాడు ఏప్రిల్ 9 పల్లె వెలుగు -మండల కేంద్రమైన పాములపాడులో ఏర్పాటు చేసిన మండల నాయకుల సమావేశంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మండల,గ్రామ నాయకుల సమస్యలు, కార్యకర్తల సమస్యలు అడిగే తెలుసుకోవడం జరిగింది. మీకు ఎల్లవేళలా అండగా ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం, అధికారులతో కలిసి పనిచేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి నాయకులు, కార్యకర్తలే పట్టుకొమ్మలని వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి %ఠ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మండల నాయకులు హరినాథ రెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి హరి ప్రసాద్ యాదవ్ జి.హరి ప్రసాద్ యాదవ్, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, సి. గోవిందు, లక్ష్మీకాంతరెడ్డి, లింగస్వామి, నాయిని.ఉపేంద్ర, పూసల కృష?, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎ. మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



గూడూరు పల్లె వెలుగు గూడూరు మండలం, గుడిపాడు గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందరరేగా, గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఎద్దుల బండి లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, అభిమానులు కార్యకర్తలు, జనసేన అభిమానులు పాల్గొన్నారు.

# బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త కు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 09 పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేబట్టపోతున్న బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అలాగే టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ శుభాకాంక్షలు తెలిపారు. .. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త మరింత ఉన్నత పదవులు పొంది ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలిగారు.




## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాంబీఎమ్మెల్యే డా.మురళీ నాయక్.

**వర్షానికి దెబ్బతిన్న ఇళ్లు, పంటలను అధికారులు, నాయకులతో పరిశీలించిన ఎంఎల్ఏ.**

కేసముద్రం, ఏప్రిల్ 09 పల్లె వెలుగు : కేసముద్రం మండలం లోని పలు గ్రామాల్లో సోమవారం కురిసిన వడగండ్ల వానలకు దెబ్బతిన్న ఇళ్లు, పంటలను మహబూబాబాద్ ఎంఎల్ఏ డా.భూక్య మురళీ నాయక్ అధికారులు, నాయకులతో బాధిత కుటుంబాలను పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు నష్టపరి హారాన్ని అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నలపై ప్రకృతి కన్నెర్ర చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అన్ని రకాలుగా అవస్థలు పడుతున్న ప్రజలపై



వడగండ్ల వాన కడగండ్లను మిగిల్చిందన్నారు. వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, మిరప పంటలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని అండగా ఉంటానని ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ భరోసానిచ్చారు. ఎంఎల్ఏ వెంట మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దస్రు నాయక్, బండారి వెంకన్న, బండారి దయాకర్, మార్కెట్ డైరెక్టర్ గుగులోత్ వీరన్న నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా యూత్ నాయకులు గుగులోత్ నరేష్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడుతున్న రాయలసీమ అనుబంధ బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి.

**ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న**
**గాలికొదిలేసిన యూనివర్సిటీ అధికారులు.**
**రాయలసీమ యూనివర్సిటీ అధికారులకు**
**పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.**
**రాయలసీమ యూనివర్సిటీ అధికారుల మౌనం**
**వెనక అంతర్యం ఏమిటి.?**
**బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోకపోతే**
**ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. శరత్ కుమార్, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి ఎస్.నాగార్జున**

కర్నూలు పల్లె వెలుగు.రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ బీఈడీ కళాశాలల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. శరత్ కుమార్, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి ఎస్.నాగార్జున లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వర్సిటీలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అనుబంధ బీఈడీ కళాశాలల్లో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో రాయలసీమ యూనివర్సిటీ అధికారులు పూర్తి వైఫల్యం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం నామమాత్రంగా భవనాలు ఉన్నాయని, వాటిని చూపిస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో ఏమాత్రం కూడా బోధన బోధ నేతర సిబ్బంది లేకుండా మరియు తరగతులు నిర్వహించకుండా నడుపుతూ, యూనివర్సిటీ నుంచి వెరిఫికేషన్ కు వచ్చినప్పుడు వర్సిటీ అధికారులకు కాసులు ఇచ్చి, పంపిస్తున్నారని అన్నారు. అదేవిధంగా రికార్డులు కూడా విద్యార్థుల చేత కాకుండా బీఈడీ కళాశాల యాజమాన్యమే ఫీజులల్లో రికార్డులను రాసేందుకు వసూలు చేసి, ఇతరుల చేత రాపించడం జరుగుతుందని అన్నారు. కళాశాలకు 16 మంది బోధన సిబ్బంది, 8 మంది బోధ నేతర సిబ్బంది ఉండాలని నిబంధనలను ఉల్లంఘించడం జరుగుతుందని, అదేవిధంగా ఎక్కడ కూడా బ్లాక్ టీచింగ్ జరగడం లేదని అన్నారు. వీటన్నిటినీ అరికట్టాల్సిన యూనివర్సిటీ అధికారులు కాసులకు అమ్ముడుపోయారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ కి పలుమార్లు విన్నపించినప్పటికీ, ఏమాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వర్సిటీ అధికారులు స్పందించి, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ వర్సిటీ నాయకులు ఈశ్వర్, యశ్వంత్, పవన్, ఏఐఎస్ఏ నాయకులు సునిల్, కుమార్ పాల్గొన్నారు.



# గ్రీవెన్సెస్ లో వచ్చిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి- ఎమ్మెల్యే



పాములపాడు ఏప్రిల్ 9 పల్లె వెలుగు-పాములపాడు తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన గ్రీవెన్సెస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి సమస్యల వి ఈ నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్ ప్రభుత్వ హైస్కూల్లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీని మార్చాలని కోరుతూ, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ ఇరుకైన వీధులను వెడల్పు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వాములు మార్క్ ఫెడ్ ద్వారా ఒక రైతు దగ్గర నుండి కేవలం ఐదు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, 10 క్వింటాళ్లు కొనాలని కోరుతూ, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబంది.అంకన్న పాములపాడు గ్రామంలోని, ఎస్సీ కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు వేయాలని కోరుచూ, మరియు ఇతర సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ ఒక్క మీటింగ్ కు కూడా రాని, ప్రజా సమస్యలను పరిష్కారం చేయని పాములపాడు మండల విద్యుత్ ఏఈ ని తక్షణమే మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చర్చించి, త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాములపాడు మండల తహసీల్దార్- జి.సుభద్రమ్మ, డిటి- పఠాన్ బాబు, ఎస్సై-కే.సురేష్ బాబు, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఈ ఓ ఆర్ డి-ఎస్.వెంకటరంగ నాయక్, అగ్రికల్చర్ ఏవో- ఫణీశ్వర్ రెడ్డి, వెలుగు ఏపిఎం-ఎ.ఉమా మహేశ్వరి, ఎంఆర్ఐజిఎస్ ఏపీవో- అలివేలు మంగమ్మ, టిపి- ఫయాజ్, పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు, వీఆర్వోలు- కలిముల్లా, రాముడు, మక్బూల్ భాష, ఎంపీఈవో- చాంద్ బాషా, అధికారులు, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ కడియం.వెంకటేశ్వర్లు యాదవ్, మండల నాయకులు హరినాథ రెడ్డి, బండిమూరి వెంకటేశ్వరరావు, సి.గోవిందు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మండల వారీగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు నుండి వినతిపత్రాలు స్వీకరించారు. నీటి సరఫరా, రహదారులు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి కీలక సమస్యలను ప్రజలు ఈ సందర్భంగా వివరించారు. ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ప్రతి సమస్యను శ్రద్ధగా విని, తగిన శాఖల అధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే తన పాలనలో ప్రధాన లక్ష్యమని ,అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పేందుకు ఈ తరహా వేదికలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చని కోరుతూ, వాటి పరిష్కారానికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసం తనకు బలమని, వారి అవసరాలే తన ప్రాధాన్యతలని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మార్కెఫెడ్ %&% నాఫెడ్ ఆధ్వర్యంలో మనఊరి నేస్తాలు(ఎఫ్ పి ఓ) రైతు ఉత్పత్తిదారుల సంస్థ తరపున ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్యలి. ఈ కార్యక్రమంలో మనఊరి నేస్తాలు ఎఫ్ పి ఓ డైరెక్టర్లు వానాల కళ్యాణి, బానుముక్కల బండిమూరి.మహేష్, మిట్టకందాల వెంకటరాముడు, వేంపెంట శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది.

# రంగాపురం లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు.



బేతంచెర్ల ఏప్రిల్ 9 ( పల్లె వెలుగు ) నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి తిరుణాల మరియు మహోత్సవములను పురస్కరించుకొని, ఆర్ఎస్.రంగాపురం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, దేవస్థానం కమిటీ మరియు అర్చక బృందం వారి నిర్వహణలో భాగంగా ఈ నెల 11 వతేదీ శుక్రవారం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు జరుగును పోటీలలో గెలుపొందిన మొదటి జట్టుకు 25 వేల రూపాయలు, 2 వ జట్టుకు 15 వేలు, 3 వ బహుమతిగా10 వేలు, 4 వ బహుమతి 5 వేలు రూపాయలును శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, ఆర్ఎస్ రంగాపురం వారి సహాయ సహకారాలతో కబడ్డీ విజేతలకు అందజేయడం జరుగునని నిర్వాహకులు తెలియ జేశారు.జట్టు ఒకటికి ఎంట్రీ ఫీజు 5 వందలు రూపాయలు, శుక్రవారం ఉదయం8 గంటలకు కబడ్డీపోటీలు ప్రారంభంగునని పూర్తి వివరములకు 93810 17492 మరియు 96669 82986 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

# విద్యుత్ షాక్ గురై రెండు పాడి గేదెలు మృతి

రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 09పల్లె వెలుగు : మండలంలోని మందలూరు గ్రామంలో విద్యుత్ షాక్ గురై రెండు పాడి గేదెలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల మేరకు బుధవారం గ్రామానికి చెందిన వీరభద్రుడు అనే రైతు మేత కోసం గేదెలను పెద్ద వంక వాగు సమీపానికి తీసుకొని వెళ్లారున్నారు. ఆ సమయంలో గేదెలు నీరు త్రాగేందుకు వాగులోకి దిగాయన్నారు. ఈ సమయములో చేపల కోసం వాగులో కరెంటు తీగలను కొందరు వ్యక్తులు పడవేయడంతో ఆ తీగలను తగులుకొని రెండు గేదెలు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడేమృతి చెందాయి అన్నారు. దీంతో రైతుకు దాదాపు రూ 2 లక్షల విలువచేసే రెండు పాడి గేదెలను నష్టపోయానన్నారు. గతంలో కూడా చేపల కోసం కొందరు వ్యక్తులు పెద్ద వంక వాగులో కరెంటు తీగలు వేస్తున్నారని దీంతో పెద్ద సంఖ్యలో చేపలు కూడా మృతి చెందాయన్నారు. చేపల కోసం కరెంటు తీగలను ఎక్కువపడితే అక్కడ వాగులో వేయడం వల్ల పశువులకు మనుషులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఇలా వేసే వారిని గుర్తించి వారిపై అధికారులుకఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పౌష్టికా ఆహారంతో ఆరోగ్యం పదిలం.



రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 09 పల్లె వెలుగు పౌష్టిక ఆహారంతో ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. బుధవారంరుద్రవరం సెక్టార్ ముత్తలూరు గ్రామము లోని 2వ అంగన్వాడీ కేంద్రం లో పౌష్టికాహార పక్షోత్సవం ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా శిశువు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పక్షోత్సవంలో నాలుగు థీమ్స్ మీద అవగాహన కల్పించడం జరుగుతుంది. మొదటి వెయ్యి రోజుల సంరక్షణ పై వృద్ధి పథకాలు లబ్ధిదారుల స్వయంగా నమోదు చేసుకొనే విధానం ప్రచారం చేయుట సీఎం, ఏ ఎం కార్యక్రమం ద్వారా పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని నివారించటం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించటానికి ఆరోగ్యకరమైన జీవన శైలి ఈరోజు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత (గర్భధారణ మొదలు రెండు సంవత్సరాల వరకు వయసుమొదటి వెయ్యి రోజులు పిల్లల జీవితం లో అత్యంత ముఖ్యమైన సమయం. పిల్లల భవిష్యత్తుకు, ఆరోగ్యానికి బలమైన పునాది వేస్తుంది గర్భవతులు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి, ఆరోగ్య పరీక్షలు, విశ్రాంతి బిడ్డ పుట్టిన తరువాత ఆరు నెలల లోపు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరు నెలల నుండి 2 సంవత్సరాలవరకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన తల్లులకు అవగాహన కల్పించడం జరిగినది .ఈ కార్యక్రమంలో %&% మహిళా పోలీస్ లలితమ్మ మెల్లప్ప సుస్మితారాణి అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ శ్రీ, రాజకుమారి, , రాజేశ్వరిహెల్పర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ధ్వజ శికర కలిశ ప్రతిష్ట



రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 09 పల్లె వెలుగు నంద్యాల జిల్లా రుద్రవరం మండలం రుద్రవరం పడమటి వీధిలో గల శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం నందు బుధవారం నాడు ప్రజా శిఖర కలిశ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం వృషభ లగ్న మందు ఇంటర్ ప్రతిష్ట, శివాలయ మరియు ఆంజనేయస్వామి దేవస్థానం శిఖరాల కలశ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ధ్వజ ప్రతిష్ట మరియు అంతరం పూరా?హుతి కార్యక్రమం నిర్వహించారు. భక్తుల అన్నదానం నిర్వహించారు. అలాగే శ్రీ రామ కోటి రచయిత రుద్రవరం గ్రామస్తుల శ్రీ బోయ చెన్నయ్య (79) మాజీ సైనికుడు ( రిటైర్డ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్) గారు 3-11-2017 న రామకోటి రాయడం ప్రారంభించి 3-3-2025 వ తేదీకి శ్రీ రామకోటి రాయడం పూర్తి చేశారు. ఈ పవిత్ర గ్రంథంను వారు శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానంకు సమర్పించారు. ఆలయ కమిటీ వారు వీరిని హై స్కూల్ నుండి మేళ తాళాలతో హై స్కూల్ నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు తీసుకొని వెళ్లడం జరిగినది.



# వైసీపీ నాయకునికి పరామర్శ



బనగానపల్లె ఏప్రిల్ 9 పల్లె వెలుగు బనగానపల్లె పట్టణం కొండపేట కాలనీకి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు సునార్ ఇక్బాల్ ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో నంద్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఈ మధ్యనే డిశ్చార్జి అయ్యారు. విషయాన్ని తెలుసుకున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం వారి స్వగృహానికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ఆస్తి పన్నుపై 5% రాయితీ ఏప్రిల్ 30, 2025 వరకు మాత్రమే

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**మూడు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు**

కర్నూలు పల్లె వెలుగు..... నగరంలో పన్నుదారుల సౌలభ్యం కోసం ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను చెల్లించేందుకు, వివిధ ప్రాంతాల్లో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఏకమొత్తం చెల్లింపులపై 5% రాయితీ వర్తిస్తున్నందున, నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నుదారుల రద్దీ పెరిగిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నగరపాలక కార్యాలయంతో పాటు ఈ క్రింద తెలిపిన ప్రాంతాల్లో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 30, 2025 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. అదేవిధంగా స్థానిక సచివాలయాలలో, ఆన్‌లైన్, మీ సేవ కేంద్రాలు, పురమిత్ర యాప్, వాట్సాప్ నెంబర్ 9552300009 ల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని పేర్కొన్నారు. కావున పన్నుదారులు త్వరపడి తమ ఆస్తిపన్నుపై వచ్చే 5% రాయితీని పొందవలసిందిగా, నగరాభివృద్ధికి తోడ్పడవలసిందిగా కమిషనర్ తెలిపారు.

**ప్రత్యేక కౌంటర్ల వివరాలు:-**

1. కల్లూరు వార్డు కార్యాలయం %--% 85వ సచివాలయం
2. జె.యన్.ఆర్. నగర్ (రైతు బజార్ సమీపంలో) %--% 62వ సచివాలయం
3. బాలాజీ నగర్ %--% 104వ సచివాలయం

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి.. ఎం సిపిఐ(యు)



జూపాడుబంగ్లా మార్చి 9 పల్లె వెలుగు కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని ఎం సిపిఐ(యు ) జిల్లా కార్యదర్శి లాజరస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన రూ 50 పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకుని పేదలపై భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపే ప్రయత్నం ప్రజా వ్యతిరేక విధానాలపై ఎం సి పి ఐ (యు) పార్టీ నిర్వహించే పోరాటాలలో ప్రజలంతా కలిసి రావాలని, సంఘటితమై పోరాటాలకు పిలుపునిచ్చారు.

# ఓటర్ల సమస్యలను పరిష్కారిస్తాం

**కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



కర్నూలు పల్లె వెలుగు.... రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపే ఓటర్ల సమస్యలను పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గత నెల సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పురోగతిని సమావేశంలో ఆర్వో వివరించారు. వెంకటరమణ కాలనీ ఓటర్లు కిడ్స్ వరల్డ్ సమీపంలోని పోలింగ్ బూత్‌లో ఉన్నట్లు, ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం లేదంటూ గత నెల సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించారని ఆర్వో చెప్పారు. దీనిపై తగు చర్యలు చేపట్టామని, జోహరాపురం ఇందిరమ్మ కాలనీలో 969 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో వారి కోసం అక్కడ ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. వెంకటరమణ కాలనీ ఓటర్లకు పోలింగ్ కేంద్రం మార్పునకు దరఖాస్తులు ఇవ్వాలని, తద్వారా వారికి సమీప పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని ఆర్వో వెల్లడించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్వో వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎమ్మార్వో ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, సీనియర్ అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాను ఆకస్మిక తనిఖీ

**జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు**



కల్లూరు పల్లె వెలుగు.....ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుచున్న ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు సందర్శించినారు, ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పలువురు గర్భవతులను పరీక్షించి వారితో మాట్లాడి ఆరోగ్యంపై ఆరా తీశారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి తక్కువ ఎత్తు ,అధిక రక్తపోటు,ఐరన్ లోపాలు,అలస్యంగా గర్భ దాల్చడం తదితర వివరాలు తెలుసుకొని ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. రక్తం తక్కువగా ఉన్నా,పెరుగుదల లేకపోయినా నిపుణులైన వైద్యులను సంప్రదించవలెను,స్థానికంగా లభించే కూరగాయలు,ఆకుకూరలు,పప్పు దినుసులు,పండ్లు ఎక్కువగా ఆహారంలో తీసుకొనేలా చూడాలన్నారు.ఆరోగ్య పర్యవేక్షకులు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు వారానికి ఒక్కసారైనా వారితో మాట్లాడాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు నవీన్ కుమార్, ఆనందరావు క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు మద్దమ్మ, నాగరాజు, విజయకుమార్, ఆరోగ్య భోదకురాలు గౌరీ, ఆశా కార్యకర్తలు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ఆర్థిక తీవ్రవాది వై.ఎస్.జగన్ ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపండి

## సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు** ..తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని దాదాపు 44వేల కోట్ల ప్రజాధనాన్ని దోచేసి ప్రజలకు ద్రోహం చేసి 16 నెలలు జైలు జీవితం గడిపి బెయిల్ పై బయట తిరుగుతున్న వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతూ చివరికి పోలీసుల బట్టలు ఊడదీస్తానని, నేను అధికారంలోకి వస్తానని ప్రజలను అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఆర్థిక నేరగాడైన వై.ఎస్. జగన్ కు మంజూరు చేసిన బెయిల్ ను తక్షణమే రద్దు చేసి తిరిగి కటకటాల వెనక్కు పంపాలని కుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురం జిల్లాలో వై.ఎస్. జగన్ రెడ్డి పోలీసులపై చేసిన వ్యాఖ్యల విషయంపై స్పందిస్తూ గతంలో ముఖ్యమంత్రిగా ఉండి ఇదే పోలీసు అధికారులను అడ్డుపెట్టుకొని ఏ నేరం చేయకపోయిన చంద్రబాబునాయుడు ని అరెస్టు చేయించి 52 రోజులు జైలులో ఉంచి శునకానందం పొందిన నీవు ఈ రోజు అధికారం చేజారిపోయి ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకు పరిమితం చేస్తే ప్రతిపక్ష హోదా కావాలని సిగ్గు ఎగ్గూ లేకుండా ప్రాధేయపడుతున్నావు. గతంలో 23 సీట్లు ఉన్న తెలుగుదేశంపార్టీని ప్రతిపక్ష స్థానం లేకుండా చేస్తానని అన్నావు. మరి ఏ అర్హతతో ప్రతిపక్ష హోదా అడుగుతున్నావు. పోలీసులు అధికారులు ప్రోటోకాల్ ను పాటిస్తే వారిపైకి వైసిపి కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా, గుడ్డలు ఊడదిస్తానని ఉత్తరప్రగలాలేు, నీకు గుడ్డలు ఊడదీసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గుర్తుపెట్టుకో. నీవు, గతంలో చేసిన ఆర్థిక నేరాలు, ముఖ్యమంత్రిగా ఉండి చేసిన మాఫియాలు అన్ని కూడా పాపం పండే రోజులు సమీపించాయి. నీవు అధికారంలోకి వస్తానని అనుకోవడం కల్లా, నీ కోసం జైలులో చిప్పకూడు ఎదురుచూస్తుంది. సొంత చిన్నానను హత్య చేస్తే ముఖ్యమంత్రిగా 5 సంవత్సరాలుగా ఉన్న నీవు దోషులను కాపాడావంటే అందులో నీ ప్రమేయం ఉందని తేటతెల్లమవుతుంది. పరిటాల రవీని చంపిన కేసులో కూడా నీ



ప్రమేయం ఉంది. నీవు అనుంతపురం జిల్లాలో చనిపోయిన వారిని పరమార్శించడానికి వెళ్ళావా లేక ప్రజలను రెచ్చగొట్టేందుకు వెళ్ళావా ? 2 కుటుంబాల మధ్య జరిగిన సంఘటనను నీవు నీ శవ రాజకీయం కోసం వాడుకోవడం సిగ్గు చేటు, నీ జీవితాంతము నీవు శవ రాజకీయాలే వేయాలి తప్ప ప్రజలు నిన్ను ఆదరించరు. ఈ సంధర్భంగా ప్రజలకు కూడా ఒకటే విజ్ఞప్తి, ప్రజల మధ్య తగవులు పెట్టేందుకే జగన్ బయటకు వస్తున్నారు. వారి ఉచ్చులో పడక ఇలాంటి వారిని ప్రజల మద్యలోకి రాకుండా చూడాలని సూచిస్తున్నాను.

# ఆచరణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 09 . పల్లె వెలుగు ):**ఆచరణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం ఉంటుందని ఆర్జీయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాలలో ఐఐసి, ఆర్ అండ్ డి, సంయుక్తంగా విజనరీ వెంచర్స్ బిజినెస్ ప్లాన్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొత్త వ్యాపార ఆలోచనలతో పాల్గొని తమ ఆవిష్కరణలను ప్రదర్శించారు. ప్రాక్టికల్ అవగాహన మార్కెట్ అవసరాలు ఇన్నోవేషన్ సామర్థ్యం వంటి అంశాలపై నిపుణులు విద్యార్థులకు సూచనలు అందించారు. యువతలో ఆవిష్కరణ సామర్థ్యాన్ని వెలికి తీయడమే కాకుండా స్టార్టప్ సంస్కృతిని పరిచయం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ రామిరెడ్డి, ఆర్ అండ్ డి డైరెక్టర్ క ృషా?రెడ్డి ఇకాక్ కోఆర్డినేటర్ డాక్టర్ పివి గోపిక ృష?రావు, కన్వీనర్ టి శాంతల పాల్గొన్నారు

# పట్టణం నుండి పల్లెకు పాకినా వసూల్ దందా?

**ఇసుక ట్రాక్టర్ రూ 10000 ఇవ్వాలంటా?**
**ఏ ఒక్కరు లంచం అడిగిన నా దగ్గరికి రండి**
**అన్న ఏమ్మెల్యే మాటలు ఏమి అయినాయి**
**మరి అయన అనుచరులే**
**వసూల్ దందాలు చేస్తే ఎలా**
**ఏమ్మెల్యే తీరు పై ప్రజలు ఆగ్రహం**
**తీరు మారదు వసూల్ లు ఆగవు ఆదోనిలో?**

**ఆదోని ప్రతినిధి, ఏప్రిల్ 09,పల్లె వెలుగు**ఆదోనిలో రోజురోజుకు బిజెపి ఎమ్మెల్యే అనుచరులు దందా పెట్రేగిపోతుంది. ఆదోని నియోజకవర్గం లో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత ఏ ఒక్కరు కూడా అధికారులు గానీ ఇతరులు గాని రాజకీయ పార్టీల నాయకులు గాని డబ్బులు అడిగితే తనను కలవాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి బహిరంగ సభల్లో తెలిపినప్పటికీ అందుకు విరుద్ధంగా ఆదోనిలో రోజురోజుకు వసూళ్ల దందా పెరిగిపోతుందని చెప్పవచ్చు. మంగళవారం అర్ధరాత్రి ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు కరా?టక చెందిన ఓ లారీని ఆపి మీరు వ్యాపారం చేసుకోవాలంటే మా దగ్గరకు వచ్చి మాట్లాడాలి లేదంటే మీ బండ్లు రోడ్లపై కాదు కదా పోలీస్ స్టేషన్లో ఉంటాయని వారిని బెదిరించినట్లు కూడా సమాచారం.

ఈ ఘటన మరువక ముందే ఆదోని మండలం చిన్న పెండేకల్ గ్రామానికి వెళ్లి ట్రాక్టర్ల యాజమాన్యాలతో తమకు ఒక్కొక్కరు పదివేలు ఇవ్వాలని బహిరంగంగా అడిగి వారితో వాదోపాదనలు కూడా జరిగినట్లు సమాచారం. అదే విషయం ఆదోని మండల పరిధిలోని చిన్న పెండెకల్ గ్రామంలో ఓ వీడియో లో చేసినా ఆరోపనే ఇందుకు నిదర్శనం. కానీ ఇక్కడ తెలియాల్సిన అంశం ఏమిటంటే ఇవన్నీ ఎమ్మెల్యేకి తెలిసి చేస్తున్నారా లేకపోతే అర్థం కావడం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి వ్యవహారాలపై జోక్యం చేసుకొని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం మాటలు చెప్తే కాదు చేతల్లో కూడా చూపించి సత్తా చాటాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా తన అనుచరులు చేస్తున్న అవినీతి దందాలపై ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఆయన సమాధానం చెబుతారు లేక మౌనంగా ఉంటారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదు.

# జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి వచ్చే డస్ట్ వలన పండించిన పంట ధాన్యాలు దెబ్బతిన్నాయని రైతుల ఆవేదన..

### ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి రైతులు ఆదుకుంటాం. చరిత రెడ్డి..



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పరిధిలో ఉన్న బిలకల గూడూరు,బూజనురు గ్రామాలకు చెందిన రైతుల మా గ్రామ సమీపంలో ఉన్న జిందాల్ పరిశ్రమ వల్ల వచ్చే వ్యర్థము పంట పొలాల పై పడి ధాన్యం కొనుగోలు చేయడానికి వ్యాపారస్తులు ఎవరు ముందుకు రావడం లేదని బిలకల గూడూరు, బూజనురు గ్రామాలకు చెందిన రైతులు ఈరోజు ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకటరెడ్డి వారికి కర్నూల్ మాధవి నగర్ లో ఉన్న తన నివాసంలో వినతిపత్రం సమర్పించారు, జిందాల్ ఫ్యాక్టరీ చుట్టూ ఉన్న రైతుల పంట పొలాల పండించిన పంటలను చేతికొచ్చిన సమయంలో అమ్ముకునేందుకు, పండించిన పంటలను తినడానికి కూడా పనికి రాకుండా పోవడం వలన,వ్యాపారస్తులు దగ్గరకి వెళ్తే మీ ధాన్యం కలరు మారిందని ఫ్యాక్టరీ నుంచి వచ్చే నల్ల పొగ దుమ్ము ధూళి వలన రంగు మారింది అని వ్యాపారస్తులు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదు అని రైతులు తెలియజేశారు. దెబ్బతిన్న పంట పొలాల రైతులను ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి నష్టపరిహారం ఇప్పించి రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు, అందుకు ఆమె స్పందిస్తూ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి రైతులకు కచ్చితంగా న్యాయం చేస్తానని ఆమె హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిలకల గూడూరు బుజనూరు గ్రామానికి చెందిన రైతులు శివ నాగిరెడ్డి, భాస్కర్,చిన్న పుల్లయ్య, శివశంకర్,వెంకటరమణ, సుధాకర్,గోపాల్ రెడ్డి ,చాలామంది పాల్గొనడం జరిగింది.

# అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సాయం

**మంత్రి సతీమణి బిసి ఇందిరా రెడ్డి చేతుల**
**మీదుగా 11 మందికి చెక్కుల పంపిణీ**
**పేద ప్రజలకు సేవ చేయడం కోసం బీసీ**
**దంపతుల కుటుంబం ముందుంటుంది**
**టంగుటూరి సీనయ్య**

**బనగానపల్లె ఏప్రిల్ 9 పల్లె వెలుగు**అనారోగ్యానికి గురైన పేద ప్రజలు వివిధ రకాల రోగాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంటిదగ్గర ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వసుధ ఫౌండేషన్ ద్వారా టంగుటూరి సీనయ్య ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించడం హర్షించదగ్గ విషయమని ఏపీ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఏపీ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాల నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి చేతుల మీదుగా 11 మందికి లక్ష రూపాయలు విలువచేసే చెక్కులను అందజేశారు. మంతెన వెంకటరామరాజు చేస్తున్నటువంటి సేవలు చాలా గొప్పవి అని బీసీ ఇంద్రారెడ్డి పేర్కొన్నారు రాబోయే కాలంలో కూడా వారు ఎన్నో సేవలు అందించాలని గతంలో కూడా పేద విద్యార్థులకు ఉపకార వేతనములు మరియు కరోనా కష్ట కాలంలో ఆర్థిక సహకారం నియోజకవర్గంలోని స్కూల్ లకు పుస్తకాలు అందించడం జరిగిందని బీసీ ఇంద్రారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నటువంటి టంగుటూరి సీనయ్యకు పెండేకంటి రమన్ కుమార్ బిసి ఇందిరా రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పేదలకు సేవ చేసేందుకు బీసీ కుటుంబంముందుంటుంది- టంగుటూరిశీనయ్య:- పేద ప్రజలకు సేవ చేసేందుకు బీసీ కుటుంబం ముందుంటుందని ప్రపంచార్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య చెప్పారు. నిత్యం ప్రజల సంక్షేమం అభివ ృద్ధి పై రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరితపిస్తూ ఉంటారని శీనయ్య గుర్తు చేశారు. అలాగే పార్టీలకు అతీతంగా వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు



**-నిస్వార్థ సేవకుడు శీనయ్య:-** నిస్వార్థ సేవకుడు శీనయ్య అని శీనయ్య సేవలను భరతుడు కొనియాడారు. పార్టీలకు అతీతంగా కుల మతాల భేదం లేకుండా ప్రాంతం చూడకుండా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండి అనారోగ్యానికి గురైన వారిని గుర్తించి వసుధ ఫౌండేషన్ ద్వారా కొంత నగదును అందించి వారి మానసిక ద ృఢత్వానికి వసుధ ఫౌండేషన్ శీనయ్య స్వామి ఎంతగానో ఉపయోగపడుతున్నారని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి,టీచర్ నాగరాజు, బత్తుల భాస్కర్ రెడ్డి,ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర్ రెడ్డి, కటికవానికుంట బాలరాజు నాగయ్య, పర్లపాటి చంద్ర, బండి వెంకటేశ్వర్లు, కలుగొట్ల అర్జున్ రెడ్డి,జనసేన భాస్కర్,టీచర్ ప్రతాప్,హరి పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ పై డ్రగ్స్ అధికారుల మెరుపు దాడి.




**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 09 పల్లె వెలుగు** స్థానిక నంద్యాల పట్టణంలో మతుమంధుల నివారణలో భగంగా వైష?వి మెడికల్ షాప్ నూనెపల్లె పై స్టింగ్ ఆపరేషన్ చేయగా రెడ్హ్యాండెడ్ గా దొరికిన ప్రొప్రైటర్ జె. శ్రీనివాసరావు.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలు అమ్ముతూ అడ్డంగా బుక్కయ్యారు.సుమారు 50వేల రూపాయల ఎన్ ఆర్ ఎక్స్ మందులు సీజ్.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు యాంటీబయాటిక్స్ అమ్మితే చర్యలు కఠినంగా ఉంటాయని మెడికల్ షాపుల వారిని హెచ్చరించిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ దాదా ఖలందర్. ఈ దాడి లో డ్రగ్స్ కానిస్టేబుల్ రషీద్, ఆఫీస్ డీఈవో రమాకాంత్, వీఆర్వో సల్మాన్ జి జి హెచ్. ఫార్మసిస్ట్ లక్ష్మీ నారాయణ ఈగల్ టీం.. పాల్గొన్నారు.

# బిజెపి దమ్మున్న పథకాలతో అభివ ృద్ధి.



**సిరివెళ్ల పల్లె వెలుగు**ఆళ్లగడ్డ తాలూకా బిజెపి కన్వీనర్ ఎం రామ క ృష? సిరివెళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రవేశపెడుతున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్రాలు అభివ ృద్ధి చెందు తున్నయని ఆళ్లగడ్డ తాలూకా బిజెపి కన్వీనర్ ఎం రామక ృష? పేర్కొన్నారు. మండల కేంద్రంలో సిరివెళ్ల మండల బిజెపి కన్వీనర్ తపస్వి విజయక ృష? అధ్యక్షతన బుధవారం నాడు బిజెపి పార్టీ అలగడ్డ నియోజకవర్గ క్రియాశీలక సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రామక ృష? మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు క ృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివ ృద్ధి, సంక్షేమాల పట్ల విస్త ృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి పార్టీ క్రియాశీలక సభ్యులు లింగన్న, మైనారిటీ మోక్ష అధ్యక్షులు షేక్ వలి చాగలమర్రి దొర్నిపాడు ఉయ్యాలవాడ రుద్రవరం అల్లగడ్డ తదితర మండలాల క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

# నిషేధిత కాలుష్య కార్బైడ్ ద్వారా పండ్లను మాగించొద్దు...



**- ప్రత్యామ్మాయం ద్వారా పండ్లను మాగించాలి.**
**- ఉద్యానశాఖ, ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్ శాఖాధికారులు.**

**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 09 పల్లె వెలుగు** ప్రభుత్వం నుండి అనుమతులున్న పౌడర్లు మాత్రమే వాడి మామిడి పండ్లను మాగించాలని, తగిన టెంపరేచర్ లో పెట్టి మామిడి కాయలను పండ్లుగా మార్చాలని, అందుకు ఏసి గోడౌన్లను ఉపయోగించుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు, మార్కెటింగ్ ఏడి ఎస్ అబ్దుల్ రహమాన్, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఓ. వెంకట రాముడు, కాసింలు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్,ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో నిషేధిత కాల్షియం కార్బైడ్ వినియోగంపై బుధవారం పండ్ల వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారులు వెంకటరాముడు, కాశీమ్ వలి, ఉద్యానశాఖ జిల్లా అధికారి నాగరాజు, మార్కెటింగ్ జిల్లా అధికారి ఎస్ఏ రహిమాన్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకటదాస్, ఫ్రూట్స్ అసోసియేషన్ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, పండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యానశాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ ఏసీ గోడౌన్ లలో కాయలను మాగపెట్టడం మంచిదని,తగిన మోతాదులో ఉషో?గ్రతల నుంచి మామిడి, అరటి వంటి పళ్ళను మాగ పెట్టాలన్నారు. అంతకుమించిన ఉషో?గ్రతలలో పండ్లను మాగ పెడితే తరువాత పురుగులు వస్తున్నాయని వ్యాపారాలు పేర్కొనడంపై వారి సందేహాలను నివ ృత్తి చేశారు.

ఎత్తిలిన్ లిక్విడ్ ను చెట్లపై వాడటం వల్ల ఇబ్బందులు ఉంటాయని పరిపక్వానికి రాని కాయలను కొనొద్దని, పండ్లు పరిపక్వానికి వచ్చాక చెట్ల నుండి కాయలు తెంచాలన్నారు. టార్చు పౌడర్ ను కానీ, ఎన్ రైఫ్ ను వాడుకోవచ్చన్నారు. రైతులకు కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా నంద్యాల జిల్లాలో రైపనింగ్ చాపర్ పెట్టామని,రైపనింగ్ చాపర్లోనే పండ్లు పెడుతున్నామని, అవి పెట్టుకోవడానికి ముందుకు వస్తే అలాంటి వ్యాపారస్థులకు, రైతులకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా 30 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. మార్కెటింగ్ ఏడి ఎస్. అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి ఏరియాల్లో ఎక్కువ మామిడి పండ్ల మార్కెటింగ్ జరుగుతుందని,అక్కడ పండ్లు మాగపెట్టేందుకు కాలుష్య కార్బైడ్ వినియోగాన్ని తగ్గించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలాగా పండ్లను మాగపెట్టి ప్రజలకు ఇవ్వాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి వెంకట్ రాముడు మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ ఆదేశాల మేరకు పండ్ల వ్యాపారస్థులకు అవగాహన కల్పిస్తున్నామని, నిషేధిత కాల్షియం కార్బైడ్ ను వాడకూడదన్నారు. చట్ట ప్రకారం మార్కెట్ లలో మాగించిన పండ్లను ల్యాబ్ లకు పంపిస్తామని, కెమికల్ పౌడర్ వేసి పండ్లను మాగబెట్టినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకట దాస్ మాట్లాడుతూ మార్కెట్ లో పండ్ల వ్యాపారులు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రక ృతి సహజసిద్ధంగా మాగిన పండ్లను ప్రజలకు అమ్మాలన్నారు. అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

# తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

## ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని



**మహానంది ఏప్రిల్ 09 పల్లె వెలుగు-** వేసవికాలం సందరరేగా తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.బుధవారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఎక్కడ త్రాగునీటికి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు క ృషి చేస్తామన్నారు.ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం కోరం సభ్యులు ఎవరూ రాకపోవడంతో మధ్యాహ్నంకు ఎంపీడీవో వాయిదా వేశారు.మధ్యాహ్నం రెండు గంటలకు కోరం సభ్యులు హాజరు కావడంతో సర్వసభ్య సమావేశం ప్రారంభమయింది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొని తమ శాఖల తాజా ప్రగతి వేదికలు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల,ఎంఈఓ రామసుబ్బయ్య,ఆర్ డబ్లూఎస్ ఏఈ పవన్ కుమార్,విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి,ఏవో నాగేశ్వర్ రెడ్డి,ఈవోఆర్డి నాగేంద్రుడు,ఏ ఎస్ ఐ మౌలాలి,వివిధ శాఖల అధికారులు,పంచాయతీ సెక్రటరీలు,పాల్గొన్నారు.




# ఎన్నాళ్ళకు కాటేపల్లి పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహణ

**ఉదయగిరి ఏప్రిల్ 09 పల్లె వెలుగు :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ సాధారణ సమావేశం ఎట్టకేలకు పంచాయతీ కార్యదర్శి పట్టుదలతో నిర్వహించారు.. సదరు సమావేశంలో పంచాయతీ సంబంధించిన పలు అంశాలను వార్డు సభ్యులు సభ ద ృష్టికి తీసుకువచ్చారు.. ముఖ్యంగా వీధిలైట్లు ,రోడ్ల మర్మత్తులు, పారిశుధ్య కార్మికుల జీతభత్యములు, మోటార్ రిపేర్లు సర్పంచ్ గౌరవ వేతనం, పంచాయతీలో పగటిపూట విద్యుత్ దీపాలు వెలగకుండా మూడవ లైన్ ఏర్పాటు చేయడం, నల్లారెడ్డి గ్రామంలో మంచినీటి సౌకర్యం కోసం బోరు ఏర్పాటు, అలాగే బీసీ కాలనీ నందు జడ్పీ నిధులనుంచి వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు తీర్మానం కోరి ఉన్నారు సదరు విషయమై వీఆర్వో ,సర్వేర్ స్థలము కేటాయించగా, సదరు ప్రభుత్వ భూమిని కాలనీవాసులు దారిగా ఉపయోగించు కోనుచున్నాము కావున మాకు వాటర్ ప్లాంట్ ఈ స్థలము నందు ఆమోద యోగ్యం కాదని తహసిల్దార్ కు అర్జీ ఇచ్చున్నారనీ ప్రభుత్వ స్థలము తాసిల్దార్ వారు చూపించినచో అక్కడ మంజూరు చేయగలవారమని తెలియజేశారు.. గత పంచాయతీ కార్యదర్శి పలు మార్లు గ్రామ సభలు, సమావేశాలు నిర్వ హించాలి అన్న , సదరు వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు స్థలం ఇచ్చుటకు దాతలు ముందుకు వస్తున్న సహకరించకపోవడం ఈ పంచాయతీ పాలకమండలి పరిపాటిగా మారిందని పంచాయతీ ప్రజలు గుసగుసలాడు కోవడం కొసమెరుపు.



# గ్రామాధిపత్యం కోసమే ఇందూరు ప్రతాపరెడ్డి పై హత్యాయత్నం..

## జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 9 పల్లె వెలుగు** శిరువెళ్ల మండలం గోవిందపల్లె గ్రామంలో ఈనెల 5న వైసీపీ నాయకుడు ఇందూరి ప్రతాపరెడ్డిపై జరిగిన హత్యాయత్నం.. గ్రామాధిపత్యం కోసమే జరిగి ఉండవచ్చునని నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ లోని డిఎస్పీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మీడియా ఆయన సమావేశంలో మాట్లాడుతూ గోవింద పల్లె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 5 న ఇందూరు ప్రతాపరెడ్డిపై .. అదే గ్రామానికి చెందిన గంగ దాసరి రవిచంద్రారెడ్డి అనే వ్యక్తి కత్తులు వేట కొడవళ్లతో దాడి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో రవిచంద్ర రెడ్డి, ఫకీరయ్య అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. 2017 వ సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన ప్రతాపరెడ్డి అన్న ఇందూరు ప్రభాకర్ రెడ్డి హత్య కేసులో రవిచంద్రారెడ్డి కూడా ముద్దాయిగా ఉన్నారన్నారు. 2020 వ సంవత్సరంలో ముద్దాయి రవిచంద్ర రెడ్డి పై పోలీసులు పీడీ యాక్ట్ కింద కడప సెంట్రల్ జైలుకు పంపడం జరిగిందని దీనికి కారణం ఇందూరి ప్రతాపరెడ్డి అన్న కక్షతో ఈనెల 5న ఇందూరి ప్రతాపరెడ్డిని హత్య చేసేందుకు పథకం రచించినట్లు తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఇందూరి ప్రతాపరెడ్డి ముందుగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం, ఉదయానంద హాస్పిటల్, అనంతరం హైదరాబాదులో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా తెలిపారు. గోవింద పల్లె గ్రామంలో హత్యయత్నం అనంతరం పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఏ వన్ ముద్దాయి రవి చంద్రారెడ్డి, %ూ%2 సంధ్య పోగుల పకీరయ్య అనే వ్యక్తులను ఈరోజు ఉదయం కానాల పల్లె మెట్ట వద్ద అరెస్టు చేసి హత్య చేసేందుకు వినియోగించిన రెండువేట కొడవళ్ళు, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో సహకరించిన మరో ఇద్దరు ముద్దాయిల కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా తెలిపారు. మీడియా సమావేశంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, సిరివెళ్ల సిఐ వంశీధర్, ఎస్సై చిన్న పీరయ్య పాల్గొన్నారు.



# కడప జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పర్యవేక్షణ లోపం

**ఎన్నోసార్లు విద్యార్థులకు జరగరాని సంఘటనలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు..**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...**

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** కడప జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పర్యవేక్షణ లోపం వల్ల అమ్మాయిల విషయంలో జరగరాని సంఘటనలు జరుగుతున్నాయని అటువంటి విషయాలలో గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ పర్యవేక్షణ లోపం వల్లనే జరుగుతున్నాయని ఎన్నోసార్లు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సంఘటనలను పరిగణ లోకి తీసుకొని విద్యార్థులను పర్యవేక్షించడంలో పూర్తిస్థాయిలో సంబంధిత ప్రిన్సిపల్స్ నిర్లక్ష్యం వహిస్తూ హెల్త్ సూపర్వైజర్ లు కూడా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు కనుక్కోకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, వారు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ



సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, కడప జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల విషయంలో కొన్ని జీరి?ంచుకోలేని సంఘటనలు ఈరోజు వెలుగుచూస్తున్నాయని రాజుపాలెం మండలం వెల్లాలా గురుకుల పాఠశాలలో జరగరాని సంఘటన జరిగిందని దీనికి సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఆ సంఘటనకు కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో గురుకుల పాఠశాలలో అమ్మాయిల విషయంపై కొన్ని జరగరాని సంఘటనలు జరిగినప్పటికీ ఆయా పాఠశాల ప్రిన్సిపల్స్ వాటిని పరిగణలోకి తీసుకొని విద్యార్థుల ప్రవర్తన విధానంపై వారికి అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు సంబంధిత ప్రిన్సిపల్స్ పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేస్తున్నారని అందుకే జరగరాని సంఘటనలు జరుగుతున్నాయని ఇప్పటికైనా జిల్లా డి సి ఓ గారు స్పందించి విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి ప్రవర్తన విధానం పట్ల గమనిస్తూ మంచి ఆలోచనలతో విద్యార్థులకు అవగాహన కల్పించాలని వారు తెలియజేశారు, అమ్మాయిల విషయంపై నిర్లక్ష్యం వహిస్తున్న అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్ లను విధుల నుండి తొలగించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం...

# చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి
## మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్



**సి.బెళగల్ పల్లె వెలుగు**సి.బెళగల్ మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో డి.సి.ఓ శ్రీదేవి మరియు ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ సెక్రటరీ సి.రామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం నుండి జిల్లా స్థాయి రగ్బీ క్యాంపు నిర్వహించనున్నట్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రాఘవేంద్ర తెలిపారు. బుధవారం మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ రగ్బీ క్యాంపును ప్రారంభించి,రగ్బీ క్రీడాకారులతో కరచాలనం చేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం పి.ఈ.డి రాఘవేంద్ర మాట్లాడుతూ బుధవారం నుంచి ఈనెల 13వ తేదీ వరకు సి.బెళగల్ స్థానిక గురుకుల పాఠశాలలో రబ్బీ క్రీడాకారులకు ప్రాక్టీసులు నిర్వహిస్తున్నామని, ఈ రగ్బీ క్యాంపుకు జిల్లా నుంచి 14 మంది విద్యార్థులను ఎంపిక చేశారని,ఈనెల 14, 15వ తేదీల్లో అనంతపురం లో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు.

# రాష్ట ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట మంత్రి కొలుసు పార్థసారధి..



**ఏలూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్,9: పల్లె వెలుగు** ఈనెల 11వ తేదీన ఆగిరిపల్లిలో పలు కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని ఈ సందర్భంగా నిర్వహించే ప్రజా వేదక సభకు ప్రజలు స్వఛ్ఛందంగా హజరై విజయవంతం చేయాలని రాష్ట్ర గ ృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పిలుపునిచ్చారు. బుధవారం ఆగిరిపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ తదితర అధికారులతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన ప్రముఖ సంఘ సంస్కర్త సామాజిక న్యాయంకోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు, సాంఘీక అరాచకాలు ఎక్కువగా ప్రభలిన రోజుల్లో కూడా ధైర్యంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకోసం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ని అగిరిపల్లిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పూలేగారు ఆశించిన ఆశయాలు కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, బలహీన వర్గాల కుటుంబాల కోసం మంచి భవిష్యత్ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఆహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో పర్యటించనున్నట్లు మంత్రి పార్ధసారధి చెప్పారు. ఆరోజు ప్రత్యేకంగా చేతివ ృత్తుల వారు, నాయి బ్రాహ్మణులు కానీ, గొర్రెల కాపరులు గానీ, రజకులు గానీ, తదితర కుల వ ృత్తులమీద ఆధారపడి జీవిస్తున్న వారి పని స్థలాలకు వెళ్లి కుటుంబాలను పరామర్శించి వారి వ ృత్తుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొని ఏ విధమైన ఆలోచన చేస్తే మేలుజరుగుతుందో తెలుసుకుని వారితో చర్చించేందుకు కొంత సమయాన్ని ముఖ్యమంత్రి కేటాయించనున్నారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమం వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను తెలియపరచడం జరుగుతుందన్నారు. ఆ సభకు ప్రజలంతా స్వఛ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధ సారధి విజ్ఞప్తి చేశారు. ఆదే విధంగా నూజివీడు నియోజకవర్గంలో పలు సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. రిజర్వాయర్లను తలపించే పెద్ద చెరువులు ఈ ప్రాంతంలో ఉన్నాయని వాటికి లిఫ్ట సౌకర్యం కల్పిస్తే సుమారు 25 ఎకరాలకు సాగునీటి సమస్య లేకుండా సాగుచేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. గత 5 సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఎన్ఎస్ పి కాల్వను నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రాంత రైతులకున్న హక్కులను కూడా పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ విషయంపై తెలంగాణ నీటిపారుదల శాఖా మంత్రితో మాట్లాడి నీరురావడానికి క ృషి చేశామన్నారు. అయితే ఎన్ ఎస్ పి కాలువ ను అభివ ృద్ధి పరిచేందుకు, మైనర్ ఇరిగేషన్ రిహాబిలిటేషన్ ప్లాన్ ను గౌ. ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా రహదారి వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, దీనిని ద ృష్టిలో ఉంచుకుని నూజివీడు చుట్టుప్రక్కల రింగురోడ్డు ఏర్పాటుకు ముఖ్యమంత్రిని కోరనున్నట్లు ఆయన చెప్పారు. ఆగిరిపల్లిలోని వ్యాగ్రేశ్వర నరసింహస్వామి ఆలయ అభివ ృద్ధి విషయాన్ని ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళ్లతామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ రాహిత్యం మూలంగా రాష్ట్రం అప్పులపాలైయిందని, దీనిని గాడిన పెట్టేందుకు గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు క ృషి చేస్తున్నారన్నారు. ప్రజా వేదిక సభ అనంతరం 5వేల మంది కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై తగు మార్గనిర్దేశం చేస్తారని మంత్రి కొలుసు పార్ధ సారధి తెలిపారు.

# నిరుపేదకు తోపుడు బండి వితరణ




**ప్రొద్దుటూరుపల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై, ఆర్థిక స్తోమత బాగా లేక ఇబ్బంది పడుతున్న ఎర్రగుంట్లకు చెందిన భాస్కర్ అనే వ్యక్తికి ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కొడతాల సునీల్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14000 రూపాయల విలువ చేసే తోపుడు బండిని బుధవారం వికసిత ఫౌండేషన్ కార్యాలయం నందు సునీల్ కుమార్ రెడ్డి తల్లి గారైన పద్మజా చేతుల మీదుగా భాస్కర్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ భాస్కర్ కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, సహ ృదయంతో తోపుడు బండిని అందించిన సునీల్ కుమార్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శూలం శేఖర్, శూలం శివప్రసాద్, సుబ్బయ్య, ధనుంజయ పాల్గొన్నారు.


# ఆంధ్రప్రదేశ్ రాష్ట సచివాలయంలో ఈ రోజు రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసిన డా. జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి..



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9**

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇవ్వబోయే నామినేటెడ్ పదవులలో ఆఖరులో పార్టీ మారినవారికి కాకుండా కష్టకాలంలో 4 సంవత్సరాల పాటు పార్టీ కోసం పనిచేసిన వారికే స్థానం కల్పించాలని కోరడం జరిగింది
2. వైసిపి పాలనలో ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులు, రౌడీ షీట్లను తొలగించాలని కోరడం జరిగింది
3. ప్రొద్దుటూరు మార్కెట్ నిర్మాణం కోసం మున్సిపాలిటీలో నిధుల కొరత కారణంగా ప్రభుత్వమే నిధులు ఇచ్చి పూర్తి చేయాలని కోరడం జరిగింది
4. ప్రొద్దుటూరు అభివ ృద్ధి కోసం ?500 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది
5. ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల పైన సిట్ వేసి విచారణ జరిపించాల్సిందిగా కోరడం జరిగింది ప్రవీణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన చంద్రబాబు గారు

# బండలాగుడు పోటీలను ఏర్పాటు చేస్తున్న పల్లె రైతులు




**దొర్నిపాడుఏప్రిల్ 9 పల్లె వెలుగు** ప్రతి రైతుకు పాడి పశువులన్న ఎంతో మక్కువ అలాంటిపశువుల గురించి రైతు పడే ఆరాటము అంత ఇంత కాదు అందుకు నిదర్శనం నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పల్లె రైతులు శ్రీరామనవమి పండుగనుపురస్కరించుకొని గ్రామంలో రామాలయాన్ని నిర్మించి 50 సంవత్సరాలు ఐ న సందర్భంగా రైతులందరూ ఏకమై బండలాగుడు పోటీలను ఏర్పాటు చేశారు, ఈ పోటీలలో గెలుపొందిన వ ృషభరాజముల యజమానులకు బహుమతులను అందజేస్తున్నారు బుధవారం జరిగిన బండలాగుడు పోటీలలో ప్రథమ బహుమతిని పల్నాడు జిల్లా యజమానికి మాజీ సింగల్ ఉన్న అధ్యక్షుడు టిడిపి నాయకుడు ప్రస్తుత నీటి సంఘం డిసి చైర్మన్ బబ్బురి చిన్న వెంకటస్వామి 60000 బహుమతిని అందజేశారు రెండవ క ృషా?జిల్లాకు మూడో బహుమతి బాపట్ల నాలుగవది నంద్యాల జిల్లా ఐదో బహుమతి కడప జిల్లా ఈ విధంగా 8 బహుమతులను గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు అందజేశారు రెండు రోజులుగా జరుగుతున్న పోటీలకు వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి బబ్బురి క ృష? ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో వ్యాఖ్యాతగా సురేష్ అనంతపురం జిల్లా ఈ యొక్క కార్యక్రమాలను గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు సహకారం అదేవిధంగా ఎస్సై సత్యనారాయణ తన సిబ్బంది ఏర్పాటుచేసి కార్యక్రమం సజావుగా సాగేలా సహకరించినందుకు గ్రామం తరపున క ృతజ్ఞతలు తెలిపారు అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నీటి సంఘం డిస్ట్రిబ్యూటీ చైర్మన్ బబ్బురి చిన్న వెంకటస్వామి తెలిపారు

# సల్లంగా చూడు తల్లి



**సి.బెళగల్ పల్లె వెలుగు** సి బెలగల్ మండలంలోని తిమ్మం దొడ్డి గ్రామంలో మారమ్మ తల్లి జాతర బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించారు భాజా బజంత్రీలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వర్షాలు సమ ృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 9 :** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కంగుంది పంచాయతీ రామగుట్ట చేను గ్రామానికి చెందిన కదిరి వేలు కు బుధవారం రూ. 1.53 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధిని రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసి వైస్ చైర్మన్ మునిరత్నం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కంగుంది టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యస్ ,ఐ ని కలిసిన పెద్దమ్మ ఆలయ కమిటీసభ్యులు




**దొర్నిపాడు ఏప్రిల్ 9 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా దొర్నిపాడు మండల పరిధి లో ని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో గలపెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యలు తలారి శ్రీని వాసులు, మిద్దె శంకరయ్య,కంపమళ్ళ పెద్దన్న,లు దొర్నిపాడు పోలీస్ స్టేషన్ కు వచ్చిన బుధవారం యస్, ఐ సత్యనారాయణ ను గౌరవపూర్వకంగా కలిసి పెద్దమ్మ దేవర గురించి వివరించారు. 5సం కు ఒకసారి జరిగే పెద్దమ్మ తల్లి దేవర చాలా విశిష్ట మైనది వారు తెలియజేశారు, దేవర సందర్భలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమము విజయవంతం అయ్యేలా చూడాలని ఆయనను కోరారు

# పేద ముస్లిం మహిళల వివహానికి ఆర్థిక సహాయం



**నంద్యాల ప్రతినిధి ఏప్రిల్ 09 పల్లె వెలుగు** నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి.ఫరూక్,నంద్యాల జిల్లా ప్రాధన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి.ఫయాజ్ ఆదేశాలతో పేద ముస్లిం మహిళా వివాహానికి వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో దాదాపు రెండు వివాహాలకు ఒక్కో వివాహానికి 5000 చొప్పున రెండు వివాహాలకు దాదాపు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అంతే కాక వార్డు నందు ఎవ్వరి వివాహం జరిగిన కుల మతాలకు అతీతంగా 5000 ఆర్థిక సహాయం ఎవరు మరణించిన 3000 ఆర్థిక సహాయం దాదాపు రెండు సంవత్సరాల నుంచి అందజేస్తున్న అని వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు తెలియజేసారు.

# పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి




**మహానంది, ఏప్రిల్ 09 పల్లె వెలుగు–** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని గ ృహ విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ మురళీక ృష?,ఎంపీడీవో మహబూబ్ దౌలా,విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో పిఎం సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గ ృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని,ఈ పథకం వలన గ ృహ విద్యుత్ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లులు వస్తాయన్నారు.సౌర విద్యుత్ వాడడం వల్ల 300 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు మినహాయింపు ఉంటుందన్నారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఇల్లు దరఖాస్తుదారుని పేరు మీద ఉండాలని,విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు దారుని పేరు మీదనే ఉండాలన్నారు.సౌర విద్యుత్ వాడడం వల్ల 300 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు మినహాయింపు ఉంటుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒక కిలో వాట్ కు రూ.30,000 వేలు,రెండు కిలోవాట్లు పెట్టుకుంటే రూ.60,000 వేలు,3 కిలో వాట్ లు పెట్టుకుంటే రూ.78 వేల వరకు సబ్సిడీ గరిష్టంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇవ్వబడుతుందని తెలిపారు.పిఎం సూర్యా ఘర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల, వారి యొక్క విద్యుత్ను వారి ఇంటి పైకప్పు పైనే ఉత్పత్తి చేసుకొని, తద్వారా వారి యొక్క విద్యుత్ బిల్లులను పూర్తిగా తగ్గించుకోవడం, ఒకవేళ ఎక్కువ సామర్థ్యం ఏర్పాటు చేసుకుంటే ఆ యొక్క ఉత్పత్తి అయిన అదనపు విద్యుత్తు విద్యుత్ శాఖ కొనుగోలు చేసి,ఒక్క యూనిట్ కి రెండు రూపాయల తొమ్మిది పైసలు లెక్కన తిరిగి వాళ్లకు వినియోగదారులకు చెల్లించబడుతుందన్నారు.ఎస్సీ,ఎస్టీ వారికి 2 కిలో వాట్ల వరకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని ఇప్పటివరకు 10 మంది లబ్ధిదారులు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా మారెమ్మ జాతర



**సి.బెళగల్ పల్లె వెలుగు** సి బెలగల్ మండలంలోని తిమ్మం దొడ్డి గ్రామంలో మారమ్మ తల్లి జాతర బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించారు భాజా బజంత్రీలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వర్షాలు సమ ృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు

# నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో గ్రామసభలు ఏర్పాటు

**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐ.పీ.స్ గారి ఆదేశాలమేరకు పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో ,జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో గల మండలం గ్రామంలో,మిడుతూరు గ్రామం నందు గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలో మంచాలకట్ట కొర్రపోలూరు మొదలగు గ్రామాలలో ఆయా సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందఠరేగా గ్రామ ప్రజలతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఐకమత్యంతో జీవించాలని,ఎలాంటి అల్లర్లు గొడవలకు వెళ్లకుండా సోదరభావంతో ప్రశాంతంగా జీవించాలని ,ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీస్ అధికారులకు తెలియజేయాలని శాంతిభద్రతలకు భంగం వాటిల్లే విధంగా ఎలాంటి తొందరపాటు నిర?యాలు తీసుకోవద్దని ప్రజలకు తెలియజేశారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించిన పోలీసులు తక్షణమే రక్షణ కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించి పోలీస్ వారి సూచనలు పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు. సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఎట్టి పరిస్థితులలోనూ వ్యక్తిగత సమాచారం ఎవరితోనో పంచుకోరాదని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు.




# ప్రభుత్వ సర్వేజనా ఆస్పత్రిలో ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 9 పల్లె వెలుగు** అనంతపురంలోని ప్రభుత్వ సర్వేజనా ఆస్పత్రిలో ధన్వంతరి సమావేశ మందిరం లోని ఆర్ ఓ ప్లాంట్, తల్లిపాలనది. కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ, వైద్యశాఖ మంత్రి తో కలిసి పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ లో ఖాకీలు



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 9 పల్లె వెలుగు** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా తరచుగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. జాతీయ, రాష్ట్రీయ, రహదారి నియమ నిబంధనలను ఉల్లాఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా తదితరు అక్రమ రమానాజరకుండా వాహనాలను క్షుణ?ంగా తనఖీ చేశారు.

# ప్రొద్దుటూర్ పట్టణం లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 23 మంది అరెస్ట్



**3,10,000-00 నగదు, 23 సెల్ ఫోన్ లు స్వాధీనం**
**క్రికెట్ బెట్టింగ్ ద్వారా వ్యవస్థీకృత**
**ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ముఠా**
**అందరి పైనా నాన్ బెయిలబుల్ కేసులు**
**బెట్టింగ్ నిర్వాహకులు ఎంతటి వారైనా మా నిఘా నుండి తప్పించుకోలేరు డి.ఎస్.పి - పి భావన,**

**కడప (ప్రొద్దుటూరు) చీఫ్ బ్యూరో ఏప్రిల్ 9 పల్లె వెలుగు**

వైస్సార్ కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ అరికట్టు విషయమై గట్టి నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో 8- తేదీ రాబడిన కచ్చితమైన సమాచారము పై ప్రొద్దుటూర్ 1 టౌన్ సీఐ, ఎస్సైలు మరియు వారి సిబ్బంది ప్రొద్దుటూర్ టౌన్ రామేశ్వరం నీళ్ళ ట్యాంకిల వద్ద క్రికెట్ బెట్టింగ్ నిర్వహించి అందుకు సంబంధించిన లావా దేవీలు జరుపుతుండిన 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 2,05,000-00 డబ్బు, 18 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొనడమైనది. పై కేసులో పుత్తా గిరీష్ అను వ్యక్తి గతం లో %శీఅశ్రీఱఅవ ఎవ్ఱఅస్త్ర ఖజూజూం% ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించి నష్ట పోయి వుండగా, అతని గురించి తెలుసుకొన్న అతని ని సంప్రదించి బెట్టింగ్ నిర్వహించమని కోరగా అతను సదరు %షవఎంఛ్‌వ% ద్వారా కమిషన్ పొందుతూ తనకు తెలిసిన వారి ద్వారా క్రికెట్ బెట్టింగ్ ఆడే వారిని పై %షవఎంఛ్‌వ% లో చేర్చి వారి ద్వారా మరికొంతమందిని బెట్టింగ్ సభ్యులుగా చేర్చి ఒక వ్యవస్థీక ృతముగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. అయితే ప్రతి %శీఅశ్రీఱఅవ స్త్రుఎఱఅస్త్ర ఖజూజూ, షవఎంఛ్‌వ% ల పైన మా నిఘా వున్నందున, సదరు వ్యక్తి గురించి కనిపెట్టి అతనిని మరియు అతని అనుచరులైన మరో 40 మందిని గుర్తించడమైనది. వారిలో నిన్నటి దినం పై గిరీష్ తో కలిపి మొత్తం 18 మంది అరెస్టు కాగా, మిగిలిన వారిని అరెస్టు చేయవలసి వున్నది. 2) అదే విధముగా, ప్రొద్దుటూర్ టౌన్ కోనేటి కాల్వ వీధికి చెందిన షేక్. మాబు షరీఫ్ ఏ చుంచు, పించాల జనార్ధన్ రెడ్డి, భూమిరెడ్డి నాగార్జున రెడ్డి, వేంపల్లి సుదర్శన్ రెడ్డి, శ్రీరామ్ సుబ్బరాయుడు అను వారు, ప్రొద్దుటూర్ టౌన్ ఇస్లాం పురం దర్గా వద్ద ప్రస్తుత ఐపీల్ సీజన్ లో వారు బెట్టింగ్ నిర్వహించి, అందుకు సంబంధించి ఇంతవరకు తమ మధ్య వున్న డబ్బు లావాదేవీలు, పంపకాలు చేసుకొనుచుండగా, రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు ప్రొద్దుటూర్ 1 టౌన్ సీఐ బి రామక ృషా? రెడ్డి, వారి సిబ్బంది సదరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 సెల్ ఫోన్ లు రూ. 1,05,000-00 ల నగదు స్వాధీనం చేసుకొనడమైనది. ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన ఏలే నరసింహ, ఆరవ మునివర, షేక్ ఫారూక్, షేక్ గౌస్ బాషాఏ బెంగుళూరు బాషా, షేక్. ఖాదర్ బాషా అను బెట్టింగ్ నిర్వాహకుల కనుసన్నలలో పై వ్యక్తులు ప్రొద్దుటూరు ప్రాంతం లో ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు గుర్తించి అందరి పైనా కేసులు నమోదు చేయడమైనది. అరెస్టు కాబడిన మొత్తం 23 మంది ముద్దాయిలను ఈ దినమే కోర్టు ముందు హాజరు పరుచు చున్నాము. పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన ప్రొద్దుటూర్ 1 టౌన్ సిఐ బి రామ క ృషా? రెడ్డి, , ఎస్సై టీ సంజీవ రెడ్డి, ఎస్సై ఎస్. శ్రీనివాసులు మరియు సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుంది. ముఖ్యముగా చాలా మంది బాగా చదువుకొన్న యువకులు కూడా %శీఅశ్రీఱఅవ షవఎంఛ్‌వ% ల ద్వారా క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడుతున్నారు, బెట్టింగ్ ద్వారా సులభముగా డబ్బులు సంపాదించవచ్చుననే ఆలోచనలో వున్నారు, అలా ఎన్నటికీ జరగదు. ఏ %షవఎంఛ్‌వ% వాడైనా, %స్త్రుఎఱఅస్త్ర ఖుజూ% వాడైనా మీకు ఉట్టి పుణ్యానికి డబ్బులు ఇవ్వడు మీకు, బెట్టింగ్ లో లాభా పేక్ష చూపించి సదరు %షవఎంఛ్‌వ% లు, %స్త్రుఎఱఅస్త్ర ఖజూజూ% లు మిమ్ములను ఇబ్బడి, ముబ్బడిగా దోచుకొంటాయి, బెట్టింగ్ జోలికి వెళ్ళకండి. ప్రతి యాప్ పైనా, %షవఎంఛ్‌వ% పైనా మా యొక్క నిఘా కలదు, బెట్టింగ్ జోలికి పోయి మీ కుటుంబాలకు, మీ మరియు మీ పిల్ల బంగారుభవిష్యత్తును నాశనం చేసుకో వద్దని పత్రికా ముఃకముగా హెచ్చరించడమైనది.

# సీఎం ఆర్ ఎఫ్ సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన టిడిపి పోలీస్ బ్యూరో రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి



**కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** కడప నియోజకవర్గంలో లబ్ధిదారులకు రూ .8,35,192/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేసిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి గారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందఠరేగా తెలియజేశారు.

# కడప జిల్లా బ్రహ్మం గారి మఠం బ్రహ్మం సాగర్ లో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**బి. మట్టం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే బ్రహ్మంగారిమఠం పోలీసువారికి సమాచారం అందించగలరు బ్రహ్మంగారిమఠం ఏఎస్ఐ గుర్రప్ప యాదవ్ ఫోన్ నెంబర్ 9440094128 సబ్ ఇన్స్పెక్టర్ జై చంద్రశేఖర్ 9121100624 సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ 9121100621

# పదవులు ముఖ్యం కాదు...ప్రజా సేవలోనే ఆనందం.

**-పదవులు ఉంటేనే కొందరికి ప్రజలు గుర్తుకొస్తారు.**
**-పదవులు లేకపోతే మొఖం చాటేస్తున్న నాయకులు.**
**-20 ఏళ్లుగా ప్రజలకు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ.**
**-పదవి...ధన దాహం కంటే ..ప్రజల దాహం తీర్చడం లోనే ఆనందం**

**నంద్యాల వ్యవసాయం. ఏప్రిల్ 09 .పల్లె వెలుగు** ):దేశవ్యాప్తంగా కొందరు రాజకీయ నాయకులకు పదవులు ఉంటేనే ప్రజలు గుర్తుకు వస్తారు.ప్రజలు పలుసార్లు నేతలకు ఉన్నత పదవులు అందించినా ఒక్కసారి పదవి దక్కకపోతే ఆ నాయకులు ముఖం చాటేస్తున్నారు.నాయకుల కోసం కొందరు సర్వం కోల్పోయి వీధిన పడుతున్నా వారి బాగోగులు పట్టించుకోకుండా నగరాలకు పరిమితమవుతూ ఉనికిని కాపాడుకోవడానికి అడపా దడపా వస్తుంటారు.ప్రజలు ఓటుకు,నోటుకు అలవాటుపడడంతో ఎన్నికలు వచ్చే సమయంలో వస్తె సరిపోతుందని భావించడం పరిపాటిగా మారిపోయింది.వ్యవసాయ కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా వివిధ వ్యాపారాల్లో రాణిస్తూ కోట్లాది రూపాయలు నష్టపోయినా పదవులు వచ్చినా రాకపోయినా ప్రజా సేవే ముఖ్యమని గత 20 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్న ఒకే ఒక్క మహారాజు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.వేసవి కాలంలో గత 20 ఏళ్లుగా కూల్ మినరల్ వాటర్ ను ఉచితంగా పంపిణీచేస్తూ పేద ప్రజల హ ృదయాల్లో మనసున్న మహారాజుగా నిలిచిపోయారు.దివంగత పార్లమెంట్ సభ్యులు పేదల పెన్నిధి,దాన కరు?డు,పేద ల కడుపు నింపిన ఎస్. పి.రెడ్డి మేనల్లుడు మల్లికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సేవకు ఆయనకు వారసుడుగా పేరు తెచ్చుకున్నారు. పేదల కడుపు నింపడానికి ఒక్క రూపాయికే రొట్టె,పప్పు అందించి ఆయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారికి ఉచితంగా భోజనం పెట్టీ మనసున్న మహారాజుగా పేరు సంపాదించారు.మేనమామ ఆశయాలు వట్టపట్టడంతో సేవతో పాటు రాజకీయంలో అడుగుపెట్టాడు.గతంలో మేనమామ కు తోడుగా ఉండేవారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మ ృతి చెందడంతో ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి పార్టీని ఏర్పాటుచేశారు.వైఎస్సార్ హయంలో ఉన్నత పదవులు పొందిన నేతలు వైఎస్ జగన్మోహన్ పార్టీలో చేరకపోవడంతో నంద్యాలలో వైసిపి పార్టీని భుజానికి వేసుకున్నారు.నటి నుంచి నేటి వరకు రాజకీయంలో ఆటు ఓట్లు ఎదుర్కొని ఎన్నో కోట్ల డబ్బులు ఖర్చు చేశారు.కోట్లు ఖర్చుచేసిన మల్లికి రెడ్డి కుటుంబానికి పదవులు రాకుండా కొందరు అడ్డుపడుతునే ఉన్నారు.దేవుడు చూస్తూ ఊరుకోరు కదా అడ్డుపడినవారికి పశువులు లేకుండాపోయాయి.పదవులు రాలేదని ఏ నాడు కాసింత బాధ పడకుండా ప్రజల మధ్యనే ఉంటూ పదవి ధన దాహం కంటే ప్రజల దాహం తీర్చడంలో ఉన్న ఆనందం మరొకటి లేదని ప్రజల దాహార్తి తీరుస్తున్నారు.ఈ నేపథ్యంలోనే వేసవి నీ ద ృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రి,నూనె పల్లె,బొమ్మల సత్రం,పొగాకు కంపెనీ,ఆర్టీసీ బస్ స్టాండ్,ఎన్టీఆర్ కాంప్లెక్ వద్ద బాటసారులు,గ్రామీణ ప్రాంత ప్రజలను ద ృష్టిలో పెట్టుకొని చల్లని మినరల్ వాటర్ చలి వేంద్రాలు ప్రారంభించారు.మండుటెండలో చల్లని మంచినీళ్ళు త్రాగిన ప్రజల దీవెనలు కొన్ని కోట్లు పెట్టినా రావు అన్నది నగ్నసత్యం.నంద్యాల ప్రజలు మాత్రం సేవచేస్తున్న నేతలను మరిచి,ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారికి పదవులు ఇస్తుండడం విశేషం.ప్రజా సేవా,ప్రజల దాహార్తి తీరుస్తున్న మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఆ దేవుడు కరుణిస్తారని ఆశిద్దాం.




# కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు



**విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 9 పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణులతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సత్యానందరావు కార్యకర్తలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందఠరేగా కుటుంబ సాధికారత సర్వేను పూర్తి చేయాలని సూచించారు.కార్యకర్తలకు పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలని తెలిపారు.పార్టీ శ్రేణుల సమస్యలను పరిష్కరించేందుకు క ృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 11న సీఎం అగిరిపల్లె పర్యటన విజయవంతం చేద్దాం



## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**నూజివీడు/ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 9 : పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో ఈ నెల 11 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె.పి .ఎస్. కిషోర్, జేసీ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందఠరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులకు కేటాయించిన విధులను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. హెలీప్యాడ్ ఏర్పాట్లను రహదారులు, భవనాల శాఖ అధికారులు గురువారం ఉదయం నాటికి పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రివర్యులు శుక్రవారం ఉదయం హెలికాప్టర్ లో అగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామం విచ్చేస్తారని, అనంతరం వివిధ కులవ ృత్తులు సంబందించిన కుటుంబాలను వారి పని ప్రదేశంలో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. అనంతరం ప్రజావేదిక కు చేరుకొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని, అనంతరం హెలికాప్టర్ లో వడ్లమాను నుండి విజయవాడ బయలుదేరి వెళ్తారన్నారు. వేసవి ఎండ తీవ్రత ద ృష్ట్యా ముఖ్యమంత్రివర్యులు కార్యక్రమానికి విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీటి ఎక్కడ సమస్య రాకుండా చూడాలని, ఓ.ఆర్. ఎస్., ప్యాకెట్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజావేదిక వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ కొరకు ప్రత్యేక ప్రదేశం గుర్తించి, అగిరిపల్లి గ్రామంలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంటలిజెన్స్ అదనపు ఎస్పీ క ృషా?రావు, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖలకు చెంది జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం డాన్ నరేంద్ర కి చెక్



**పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పేదలందరికీ బియ్యం పక్కదారి పట్టిస్తున్న రేషన్ మాఫియా డాన్ నరేంద్రుడికి ఎట్టకేలకు చెక్ పెట్టిన విజిలెన్స్ పోలీస్లు విజయవాడ ఘంటసాల సంగీత కళాశాల దగ్గర్లో సుమారు 50 కింటాల రేషన్ బియ్యం తరలిస్తున్న నరేంద్రుడు వాహనాన్ని పట్టుకొని రేషన్ డాన్ కు సింహ స్వప్నంగా మారిన విజిలెన్స్ సిఐ ఉమర్ పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని మరోసారి నిరూపించిన విజిలెన్స్ సిఐ ఉమర్ విజయవాడలోని పలు ప్రాంతాలను తన అక్రమ రేషన్ కేంద్రాలుగా చేసుకొని లక్షల సంపా దిస్తున్న నరేంద్రుడు తిరువూరు, ఎన్టీఆర్ జిల్లాలో బడా రేషన్ డాన్లకు అనుమానం రాకుండా కొరియర్ వాహనంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న నరేంద్ర ప్రతినెలా 1తే నుండి 15వ తే వరకు ఇతనికి ఇదే పని ఎవరైనా రేషన్ బియ్యం ఇవ్వకపోతే సివిల్ సప్లై అధికారులతో దాడులు చేపించి ఎవరైనా నాకు ఇవ్వాల్సిందే అన్ని రేషన్ డీలర్లను, ఏం డి యు వాహనదారులను బెదిరించి సొమ్ము చేసుకుంటున్న నరేంద్రుడు ఇతనితో పాటు మరో పేరు కూడా మారుమోగుతుంది కోటి ఎవరాకోటి ప్రతినెల జిల్లా సివిల్ సప్లై ప్రధాన అధికారితో సహా మ

# పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర?యాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని దుఠరేం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు.

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు.

పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.

## భయ విమోచన దినాన్ని విజయవంతం చేద్దాం...



ఈ నెల 13న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి చౌరస్తాలో జరిగే భీమ్ దీక్ష ముగింపు సభకు వేలాదిగా తరలి రావాలని సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ జంగిలి నిరంజన్ దుబ్బ నాగేష్ ఆర్ఎస్పీ ఫౌండేషన్ అశ్విని కుమార్ దోబ్బల భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో జరిగిన మండల స్థాయి స్వేరోస్ విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ స్వేరోస్ పౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జ్ఞాన సమాజ నిర్మాణం కోసం నిరంతరం విచ్చేస్తున్నారని వారు పేర్కొన్నారు. భీమ్ దీక్ష ముగింపు సభలో భాగంగా భయ విమోచన దినం కార్యక్రమం ఉంటుందని వారన్నారు. భయ నిర్మూలన జరిగితేనే అనగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని వారి సందర్భంగా అన్నారు. తలకొండపల్లి చౌరస్తాలో జరిగే భీమ్ దీక్ష ముగింపు సమావేశానికి భారీ బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి స్వేరో నాయకులు హాజరవుతున్నారని మండల కేంద్రం నుంచి భారీగా తరలిరావాలని వారి పిలుపునిచ్చారు. అనంతరం భీమ్ దీక్ష ముగింపు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారుకార్యక్రమంలో జీరో నాయకులు రాజు ప్రభాకర్ రవి రామా అర్జున్ కొండల్ శంకర్ ప్రభాకర్ మహేష్ పలు గ్రామాల స్వేరోస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిరావ దినోత్సవం వేడుకలు



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 పల్లె వెలుగు ములుగు జిల్లా కేంద్రం లో తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు ,సంక్షేమశాఖ-మంత్రివర్యులు . డాక్టర్,, దనసరి..అనసూయ(సీతక్క)గారి ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల అశోక్ గారి సూచనలమేరకు,, ఈరోజు ములుగు నియోజకవర్గంలోని,ములుగు జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 55వ ఎన్ ఎస్ యు ఐ. ఆవిరావ దినోత్సవ వేడుకలలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరై,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి.కోటి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ అంటేనే విద్యార్థులకు అండగా నిలుస్తుంది విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి ముందు వరుసలో ఉంటుంది పోరాటాలకు నిలువెత్తు ప్రతిరూపం అని పేర్కొన్నారు వారితో పలువురు ఎన్ ఎస్ యు ఐ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ డిమాండ్ తో తుడుం దెబ్బ బహిరంగ సభ

### ఈ నెల 17న చలో ఇల్లందు




ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 పల్లె వెలుగు ఆదివాసి తుడుం దెబ్బ బహిరంగ సభను విజయవంతం చేయండి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష?ఆదివాసీ, నేడు ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోనీ నాయకపోడ్ గూడెం లో నాయకపోడ్ దెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గాలి సమ్మయ్య నాయక పోడ్ ఆధ్వర్యంలో చలో ఇల్లందు ఆదివాసి బహిరంగ సభ కరపత్ర%శీ% ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నాయక పోడ్ దెబ్బ పోలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య నాయక పోడ్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదరి చింత కృష?ఆదివాసీ, హాజరై మాట్లాడుతూ పద్మ శ్రీ మంద కృష?మాదిగ గారి పోరాటంతో గత సం.,రం ఆగస్టు ఒకటో తారీకు రోజున గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ ఉపకులాల్లో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్టీ వర్గీకరణ పై కమిషన్ నియమించాలని షెడ్యూల్ తెగలలో విద్య ఉద్యోగ సంక్షేమ ఉపాధి, రాజకీయాల్లో ఒకే వర్గానికి సంబంధించిన వారు రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఉద్యోగ అవకాశాల్ని పొందుతున్నారని 33 తెగల్లో ఉన్న అత్యంత వెనుక బడిన ఉన్న ఆదివాసి కోయ, గోండు కోలాం లకు ఉప కులాలైన, ఆదివాసి నాయకపోడ్ లు నష్టపోతున్నారని ప్రధానంగా వేరే రాష్ట్రాలలో బీసీలుగా,ఎస్సీలుగా ఓసీలుగా, ఉన్నటువంటి ఈ రాష్ట్ర ఎస్టీలుగా ఆమోదించక గుర్తించబడ్డ వలసవాదులు లక్షలాదిమంది చుట్టుపక్క రాష్ట్రాల నుంచి వచ్చి అట్టడుగునా అణగారిన వర్గం గా ఉన్నటువంటి ఆదివాసీల విద్యా, ఉద్యోగ, సంక్షేమ ఉపాధి,రాజకీయ రంగాల రిజర్వేషన్లను దోచుకుంటున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లో షెడ్యూల్ కులాలలోని 59 కులాలను ఉపకులాలతో ఆ కులాలలో అసమానతలు ఉన్నట్టుగానే షెడ్యూలు తెగలలో ఒకటి రెండు తెగలు మాత్రమే అన్ని రంగాలలో ముందు ఉన్నాయని మిగతా 31 తెగలకు అన్ని రంగాలలో నష్టం జరుగుతుందని నేటికీ ఆదివాసి లలో పదవ తరగతి కూడా చదవని తెగలు ఉన్నాయంటే భారతదేశాని కే అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు దాని కనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూలు తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి షెడ్యూలు తెగలను ఏ బీసీ డి లుగా వర్గీకరించి వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 5 వ షెడ్యూల్ ను అనుసరించి ఆదిమ మూలవాసులైన ఆదివాసి తెగలకు పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్ టి వర్గీకరణ కమీషన్ నియమించి ఆదివాసి తెగలకు సంపూర? న్యాయం చేకూర్చాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, ఆదివాసీ నాయక పోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పోలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం

సారయ్యనాయక పోడ్,

మహాజన సోషలిస్ట్ పార్టీ

జిల్లా ఉపాధ్యక్షులు కడపాక శ్యాంమాదిగ నాయక పోడ్ దెబ్బ సీనియర్ నాయకులు మేకల మల్లయ్య,నాయకపోడ్ దెబ్బ మహిళ విభాగం కన్వీనర్ పోలెం కౌసల్య నాయకపోడ్ దెబ్బ యువసేన కన్వీనర్ గుర్రం రామ పోలేం శ్రీను, మేకల విజయ్ మాకుల సాయి ఖమ్మం సంపత్ ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ ఆదివాసీ, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న, దొమ్మరి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు బియ్యం, నగదు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు.



కేసముద్రం, ఏప్రిల్ 09 పల్లె వెలుగు :మండలం లోని పీక్లా తండా శివారు బోడగుట్ట తండా ఆవాసంలో ఇల్లు కూలి నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు అక్కడి పాఠశాల ఉపాధ్యాయులు బియ్యం, నగదు పంపిణీ చేశారు. గాలి దుమారంతో రేకుల ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన గుగులోతు కల్పన, బానోతు సురేష్ కుటుంబాలకు చేరో 25 కిలోల చొప్పున 50 కిలోల బియ్యం ప్రధాన ఉపాధ్యాయులు డి.వి. రమణ వారి తల్లి ధర్మపురి ప్రమీల జ్ఞాపకార్థం అందించారు. అలాగే నగదు రూ.516 లను ఉపాధ్యాయుడు గనె యాదగిరి తాత్కాలిక అవసరాల కోసం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గుగులోతు నీల, గ్రామ కారోబార్ గుగులోతు నరేష్, రావుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వో వీఆర్ఏలు నియామకానికి దరఖాస్తులు చేసుకోండి

**గ్రామ పాలనాధికార్ల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం.**

**నేడు కలెక్టరేట్లో జరిగే అవగాహన సదస్సుకు హాజరు కావాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 9 పల్లె వెలుగు ) ములుగు జిల్లాలోని గ్రామ పాలనాధి కారులుగా పని చేయడానికి ఆసక్తి కలిగిన మాజీ గ్రామ రెవిన్యూ అధికారులు/ గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ లు (వీఆర్ఓ లు/ వీఆర్ఎలు) దరఖాస్తులు చేసుకోవాలని, నేడు (గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే అవగాహన సదస్సుకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 16వ తేదీ లోపు గూగుల్ ఫామ్ (//ఫార్మ్స్. జి ఎల్ ఈ/ఏ ఎల్ 3 ఎస్ 8 ఆర్ నైన్ ఈ2డోజ్ 9 ఆర్ సి 7) నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. స్వయంగా సంతకం చేసిన కాపీని కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి సమర్పించాలని అన్నారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు ఇతర వివరాల కోసం .( సి సి ఎల్ ఏ .తెలంగాణ.గవర్నమెంట్.ఇన్) వెబ్సైట్ ను సందర్శించవచ్చని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల మాజీ వీఆర్ఓ లు/ వీఆర్ఎలు నిరీ?త గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## వడగళ్ల వాన బీభత్సంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి**

**సన్నగుండ్ల వెంకటేశ్వర్లు**



ములుగు జిల్లా బ్యూరో : పల్లె వెలుగు ) ఏప్రిల్ 9: ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని గాలి దుమారం, వడగళ్ల వాన వల్ల మరో కొన్నిరోజుల్లో పంట చేతికి వస్తుందని ఆశించిన అన్నదాతలకు తీరని నష్టాన్ని కలిగించిన వడగళ్ల వాన బీభత్సం బాధాకర విషయమని, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంట నష్టాన్ని అంచనావేసి వెంటనే సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్లకు నివేదికలను పంపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. పలు జిల్లాల్లో రైతులు అనేక పంటలు నష్టపోగా, ఇళ్లపైకప్పులు ఎగిరిపోయి, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, లైన్ లు తెగిపోయి పలు గ్రామాలు అంధకారంతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి నష్ట నివారణకై అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు

## ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు.

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 9 ( పల్లె వెలుగు ) ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 71 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 521 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి %+%. పాణిని, డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోయ గ్రామాలను సందర్శించిన చీఫ్ ఇంజనీర్ హైదరాబాద్



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 09(పల్లె వెలుగు )ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన ఎటునాగారం మంగపేట మండలంలోని గుత్తి కోయల గ్రామాన్ని సందర్శించిన షిఫ్ ఇంజనీర్ ఆఫ్ హైదరాబాద్ వారు గ్రామాలకు కావాల్సిన అభివృద్ధిపై వారిని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఆదేశాల అనుసారము బుధవారం రోజున శ్రీ కే సురేష్ చీఫ్ ఇంజనీర్ హైధారాబాద్ మరియు శ్రీ కె మల్లేశం పర్యవేక్షక ఇంజనీరు హనుమకొండ మరియు శ్రీ ఎమ్ వెంకటసతీష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏటూరునాగరము గారు మరియు సంబంధిత ఏఈలు ఏటూరునాగరము మండలం లో గల గుత్తి కోయ గ్రామలు అయినటువంటి గంటలకుంట మరియు గుండెంగవాయి గ్రామాలను సందర్శించడం జరిగినది. వారి యొక్క త్రాగునీటి వనరులను పరిశీలించినారు మరియు ప్రజల యొక్క వినతులను ఆలకించి గౌరవ మంత్రివర్యులు విన్నవించగలమని హామీ ఇచ్చినారు.

## మట్టి పరీక్షతో పంటలకు రక్ష..

**భూసార పరీక్షలు చేయించుకోండి.. ఏఓ..**




పల్లె వెలుగు వెలుగోడు: గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని, భూసార పరీక్షల ద్వారా వ్యవసాయ క్షేత్రాల్లోని ఉదజని లవణా సూచిక లక్షణాలు, నత్తజని భాస్వరం పొటాష్ల లభ్యత తెలుసుకొని అవసరమైన మోతాదులో ఎరువులు వినియోగానికి రైతులకు భూసార పరీక్షలు ఉపయోగపడతాయని ఏఓ తెలిపారు. ప్రస్తుతం మండలంలో రబి పంటలు వరి మినహా ఇతర పంటలు కోతలు ముగిసాయి కావున వేసవిలో భూములు ఖాళీగా ఉన్నందున భూసార పరీక్షలకు ఇది సరైన సమయమని ఏఓ తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి రైతులకు మట్టి నమూనాలను ఎలా సేకరించాలన్న విషయం వివరించారు. ప్రతి ఎకరాకు 8 చోట్ల మట్టి నమూనాలను సేకరించాలన్నారు. వరిలాంటి పంటలకు 15 సెంటీమీటర్ల లోతు వరకు, మిరప లాంటి వాణిజ్యపంటలకు అయితే 30 సెంటీమీటర్ల లోతు వరకు మట్టి సేకరించాలన్నారు. పండ్ల తోటలు వంటి వాటికి అయితే రెండు మీటర్ల లోతు వరకు మట్టి నమూనా సేకరించి పరీక్షకు పంపాలన్నారు. నీటి పరీక్షకు బోరు నుంచి నీటిని సేకరించి అదేరోజు ప్రయోగశాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి రామకృష? నాగమణి వీఆర్వో తిరుపాలయ్య రైతులు నల్లప్ప సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడప నేషనల్ హైవే చెన్నై, హైదరాబాద్ రహదారి లో లారీ స్కూటర్ ఢీ.



కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 9 ద్విచక్ర వాహనం నడుపుతున్న 11వ బెటాలియన్ లో పని చేస్తున్న పోలీస్ సిబ్బంది గా గుర్తింపు బైక్ నడిపే వ్యక్తికి తీవ్ర గాయాలు. పోలీసులకు సమాచారం తెలిపిన స్థానిక ప్రజలు. హుటాహుటిన అంబులెన్స్ లో రిమ్స్ కు తరలించిన పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి.



నారాయణఖేడ్ ఏప్రిల్/9/ పల్లె వెలుగు కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలిలి సిపిఐ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ చౌరస్తా వద్ద నిరసన

నారాయణఖేడ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేపట్టడానికి సిద్ధపడతామని అన్నారు ఇప్పటికే ప్రజలకు అనేక భారాలు మోపుతున్న మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా పెంచిన ధరలను వీటన్నిటిని వెంటనే తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు తగ్గించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకులు చిరంజీవి అశోక్ దత్తు రెడ్డి పుప్పాల అశోక్ సతీష్ సంజు నారాయణ తదితరులు పాల్గొన్నారు

## శిఖర్ ఖానాలో.సన్న బియ్యం పంపిణీ..



నాగల్ గిద్ద మండలం ఏప్రిల్ /9/పల్లె వెలుగు

✓ నాగల్ గిద్ద మండలం శిఖర్ ఖానా లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం మండల పరిధిలోని శిఖర్ ఖానా గ్రామంలో బుధవారం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా డీలర్ సంఘం మండల అధ్యక్షులు గడ్డే సంగ్ శెట్టి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు సన్న బియ్యం అన్నం తినాలనిది ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సచిన్ పటేల్ నాయకులు అనిల్ పటేల్ డీలర్లు అమ్రేష్ శివకుమార్ పాల్గొన్నారు

## ఇరక్ పల్లి లో మహాదేవుని దర్శించుకున్న ప్రముఖులు



నగల్ గిద్ద ఏప్రిల్ /9 / పల్లె వెలుగు సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం ఇరక్ పల్లి గ్రామంలోని మహాదేవుని ఆలయానికి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌతమ్ సిద్దు అనిత దంపతులు. ఇరక పల్లి గుంపా దేవిదాస్ మహారాజ్ మాట్లాడుతూ పండరీపూర్ వార్కారి భక్తులు ఏకాదశి ప్రతిష్టంగా నిర్వహిస్తారు.అని మహాదేవుని ఆలయంలో భారశి ద్వాదశిన ఆ పరమశివుని రోజుగా భావిస్తారు. తెలిపారు అందుకుగాను ద్వాదశి ప్రత్యేక పూజలు నిర్వహించి ఏకాదశిన ఒకపొద్దు ఉన్న భక్తులకు అన్నదానం నిర్వహించిన గౌతమ్ సిద్దు దంపతులు, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి యువ నేత సాగర్ సెట్కార్, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్రావు పాటిల్ , మండల ఎంపీడీవో గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ రావు పాటిల్, పంచాయతీ కార్యదర్శి సురేందర్, సతీష్ పటేల్ సోపన్ రావు పాటిల్, బీ అర్ ఎస్ మండల అధ్యక్షుడు పందరి, నాగిరెడ్డి ,ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖులకు సన్మానించారు, తదితరులు ఉన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com